18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
మంగళవారం | 19 నవంబర్ 2024 | పేజీలు 18

## గత వారం రోజుల్లో
# జిల్లా పోలీసుల ఎన్‌ఫోర్స్‌మెంట్ వర్క్ వివరాలు

### జిల్లా ఎస్పీ పి.జగదీష్



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు పోలీసు అధికారులు, సిబ్బంది గత వారం రోజులలో మట్కా, పేకాట, తదితర అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి చర్యలు తీసుకున్నారు. రోడ్డు భద్రతా నిబంధనల ఉల్లంఘనలపై చర్యలు చేపట్టి కేసులు కూడా నమోదు చేశారు. హెల్మెట్/ సీటు బెల్టు ధరించని వారిపై, త్రిబుల్ డ్రైవింగ్, ఓవర్ లోడింగ్, డ్రంకన్ డ్రైవింగ్, తదితర రోడ్డు భద్రతా ఉల్లంఘనదారులపై మోటారు వాహనాల చట్ట ప్రకారంగా 3,931 కేసులు నమోదు చేశారు. రూ. 9,29,855/- లు ఫైన్స్ వేశారు. పేద, సామాన్య, మధ్యతరగతి ప్రజల బతుకులను ఛిద్రం చేస్తున్న మట్కా, పేకాటలపై విస్తృత దాడులు నిర్వహించారు. పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించి 09 కేసులు నమోదు చేశారు. ఈ కేసుల్లో 38 మందిని అరెస్టు చేసి రూ.5,39,130/-

మిగతా 2లో



## రాష్ట్రంలో
# స్వర్ణయుగం మొదలైంది

### బీసీలు విద్యావంతులు కావాలి.. అన్ని రంగాల్లో ముందుండాలి

రాష్ట్ర బీసీ సంక్షేమ,చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత

అనంతపురంలో వైభవంగా శ్రీ భక్త కనకదాస రాష్ట్రస్థాయి జయంతోత్సవాలు

**అనంతపురం మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక ప్రజలకు స్వర్ణయగం మొదలైందని రాష్ట్ర బీసీ సంక్షే మ,చేనేత జౌలి శాఖ మంత్రి ఎస్.సవిత పేర్కొన్నారు. నగరంలోని గుత్తి రోడ్ లో ఉన్న కె.టి.ఆర్ కన్వెన్షన్ హాల్లో సోమవారం భక్త కనకదాస రాష్ట్రస్థాయి జయం తోత్సవాల ను బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వైభవం గా నిర్వహించారు. ముఖ్య అతిథిగా మంత్రి ఎస్.సవిత, అనంతపు రం, హిందూపురం ఎంపీలు అంబిక లక్ష్మీనారాయణ, బీకే.పార్థసారథి, అనంత పురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలి నేని సురేంద్రబాబు, కురుబ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, రాష్ట్ర బి.సి.వెల్ఫేర్ ప్రిన్సిపాల్ సెక్రటరీ పోలా భాస్కర్, రాష్ట్ర బీసీ వెల్ఫేర్ సంచాలకులు, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్.ఏ.మల్లికార్జున, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూ త్నలు హాజరైత తొలుత కనకదాస చిత్రపటానిక పూలమా లలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మంత్రి ఎస్.సవిత మాట్లాడు తూ శ్రీ భక్త కనకదాస రాష్ట్రస్థాయి జయంతోత్సవాలను విజయవం తం చేసిన కురుబకుల బాంధవులకు కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు కురుబలను రాజకీయంగా,

మిగతా 4లో



## భక్త కనకదాసు జీవితం
# నేటి తరానికి ఆదర్శం

### జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** మహాకవి, తత్వవేత్త, సంగీత కారుడు భక్త కనకదాసు జీవితం నేటి తరానికి ఆదర్శమని జిల్లా కలెక్టర్ టిఎస్.చేతన్ తెలిపారు.సోమవారం పుట్టపర్తి లోని సాయిఆరామంలో వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో కనకదాస జయంతి ఉత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో మార్పు కొరకు కృషిచేసిన మహనీయుడు శ్రీ భక్త కనకదాసు అన్నారు. కుల వివక్షతకు వ్యతిరేకంగా అప్పట్లోనే ప్రజలను చైతన్యవంతం చేసిన గొప్ప మానవతావాదని కలెక్టర్ అభివర్ణించారు. ఆధునిక కవి గా గుర్తింపబడడమే కాకుండా తత్వవేత్తగా, స్వరకర్తగా కనకదాసు కన్నడ భాష లో రచించిన కీర్తనలు ప్రజలహృదయాల్లోబాగా ప్రాచుర్యాన్ని పొందాయన్నారు. కనకదాసు సామాన్యులకు సైతం అర్థమయ్యే విధంగా కన్నడ భాషలో రచనలు చేస్తూ, కీర్తనలు రాస్తూ వేదాంతాన్ని అభ్యసించి గొప్ప కృష్ణ భక్తుడయ్యాడన్నారు. సంగీత, సాహిత్య రంగాలకు తన జీవితాన్ని అంకితం చేసిన భక్త కనకదాసు సేవలను స్మరించుకుంటూ నేడు కనకదాస జయంతిని ప్రభుత్వం రాష్ట్రస్థాయి కార్యక్రమంగా నిర్వహించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. భక్త కనకదాసు

మిగతా 3లో



08

### జేఎన్టీయూలో ఘనంగా
## భక్త కనకదాసు జయంతి వేడుకలు..

పూలమాలలు వేసి నివాళులర్పించిన ఉపకులపతి ఆచార్య హెచ్ సుదర్శన్ రావు



08

### విద్యార్థులు గ్రంథాలయాలను
## వినియోగించుకోవాలి

## కన్నుల పండువగా
# వేణుగోపాల స్వామి రథోత్సవం



### నారాయణ సేవను ప్రారంభించిన ట్రస్టు సభ్యులు

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతున్న పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో శ్రీ సత్య సాయి బాబా 99 వ జయంతి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యా యి. సోమవారం ప్రశాంతి నిలయంలోని సాయి కుల్వంత్ సభ మందిరంలో ట్రస్ట్ సభ్యులు భక్తులతో శ్రీ సాయి సత్యనారాయణ వ్రతాలను చేయించారు. ఈ వ్రతాలలో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. సాయి కుల్వంత్ సభ మందిరంలో సత్యసాయిబాబా మహాసమాధిని వివిధ రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించారు. మహా సమాధి చెంతన శ్రీ సాయి సత్యనారాయణ వ్రతం నిర్వహించి జయంతి వేడుకల కు అంకురార్పణ చేశారు. అనంత రం శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ ఉత్సవమూర్తులకు పూజలు నిర్వహిం చారు. సీతారామ లక్ష్మణ ఉత్సవ మూర్తులను సాయి కుల్వంత్ సభ మందిరం నుంచి సత్యసాయి ట్రస్టు సభ్యులు రత్నాకర్, నాగానందతో పాటు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తదితరులు గోపురం గేటు వద్దకు తీసుకువచ్చారు. అనంతరం శ్రీ వేణుగోపాల స్వామి ఉత్సవ మూర్తిని గోపురం గేటు వద్ద ఉన్న రథంలోకి చేర్చారు. అంతకు మునుపు పెద్ద వెంకమ రాజు కళ్యాణ మండపంలో

మిగతా 4లో

# పాఠశాల సమయాల్లో మార్పు..

## 25 నుండి ఐదు రోజులపాటు మండలానికి ఒక పాఠశాల పైలెట్ ప్రాజెక్టుగా నిర్వహణ

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఉన్నత పాఠశాలల పనివేళల్లో మార్పులు తీసుకురావాలని విద్యాశాఖ యోచిస్తోంది. ప్రస్తుతం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పాఠశాలల సమయాలు ఉన్నాయి. అయితే గత ఆరు సంవత్సరాల క్రితం ఉన్న విధంగా తిరిగి పాఠశాలల సమయాన్ని కొనసాగించేందుకు విద్యాశాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు. అందులో భాగంగా ప్రతి మండలానికి ఒక ఉన్నత పాఠశాలను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహించాలని ఇప్పటికే జిల్లా విద్యాశాఖ అధికారులకు రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ నుంచి ఆదేశాలు అందినట్లు సమాచారం. ఈనెల 25వ తేదీ నుండి 30వ తేదీ వరకు పైలట్ ప్రాజెక్ట్ నిర్వహణ తర్వాత మండల విద్యాశాఖ అధికారుల ఫీడ్ బ్యాక్ తీసుకొని ఉన్నారు. అలాగే విద్యా కమిటీలు తల్లిదండ్రుల అభిప్రాయాల మేరకు సవరించిన సమయాన్ని అమలు చేసే యోచనలో విద్యాశాఖ అధికారులు ఉన్నారు. నేడు రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్‌తో జరగనున్న సమావేశంలో దీనిపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉందని జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు తెలిపారు.

# రామదుర్గం గుట్టలో కోడి పందాలు

### కోడి పందాలు నిర్వహిస్తున్న వారిని అదుపులో తీసుకున్న సిఐ శివరాముడు



**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండల కేంద్రంలోని రామదుర్గం గుట్ట ఆంజనేయ స్వామి గుడి దగ్గర పేకాట నిర్వహిస్తున్న వారిని సమాచారం అందుకున్న సిఐ శివరాముడు తమ సిబ్బందితో కలిసి అటవీ ప్రాంతంలో కోడిపందాలు ఆడుతున్న సమాచార స్థలం పక్కా రావడంతో పోలీసులు చాకచక్యంగా వారిని వెంటబడి తమ ఆధీనంలోకి తీసుకున్నట్లు సమాచారం. ఈ సందర్భంగా సిఐ శివరాముడు మాట్లాడుతూ రామదుర్గం ఆంజనేయ స్వామి ఆలయం సమీపంలో మాకు సమాచారం అందడంతో వారిని అటాక్ చేసి అందులో ఏడుగురు కోడిపందాలు ఆడుతున్న వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం జరిగిందని, కోడిపందాలు ఆడుతున్న గ్రామాల వారు సింగంపల్లి కూడేరు అనంతపురం అరవకూరు కరట్లపల్లి పలు గ్రామాలకు సంబంధించిన వ్యక్తులు ఉన్నట్లు సీఐ తెలిపారు. వారి ద్వారా 14 ద్విచక్ర వాహనాలు, ఆరు సెల్ఫోన్లు, రూ.10,500ల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఆయన విలేకరులకు తెలియజేశారు, కట్టుబడిన ఏడు మందిపై కేసు నమోదు చేసి మిగతా వారికోసం గాలింపు చర్యలు చేపట్టామని త్వరలో వారిని అదుపులోకి తీసుకొని వారిపై కూడా కేసులు నమోదు చేస్తామని ఆయన తెలిపారు.

### తిమ్మాపురం గ్రామంలో వరి పంటల పంటకోత ప్రయోగాలు

**కూడేరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామ పంచాయతీ పరదిలో, కరుట్ల పల్లి గ్రామం యందు మంజునాథ రైతు వరి పంట పొలం, నందురకం, బిపిటి 5204 రకం వరి పంటను వ్యవసాయ, రెవెన్యూ శాఖఅధికారుల ఆధ్వర్యంలో పంట కోత ప్రయోగం సోమవారం చేపట్టారు. ఈ ప్రయోగంలో 5×5 విస్తీర్ణంలో 12 కేజీల 5 గ్రాములు దిగుబడి వచ్చింది. అనగా ఎకరానికి 19 క్వింటాళ్ల దిగుబడి వచ్చినట్లు అధికారులు గుర్తించారు. ఈ ఖరీఫ్ లో ఎక్కువగా తుఫాన్ల వల్లా వర్షాలు, చీడపీడల వల్లా 40 క్వింటాళ్ల పైదిగుబడి రావాల్సివుండగా 21 క్వింటాళ్ల తక్కువ దిగుబడి వచ్చినట్లు అధికారులు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ ఆధికారి విజయకుమార్, ఏఎస్ఓ ఆశ, విఏఏ రాజకుమార్, ఇన్సూరెన్స్ అధికారులు భాషా, వ్యవసాయ సిబ్బంది గ్రామరైతులు పాల్గొన్నారు.

### శ్రీ రామేశ్వరుని ఆలయంలో కార్తీక సోమవారం పూజలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని స్థానిక శ్రీ రామేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం మూడవ సోమవారం స్వామివారికి ఘనంగా పూజలు నిర్వహించారు. హిందూమ తంలో కార్తీక మాసం ప్రత్యేకమైనది సాక్షాత్తు భగవంతుడు శివునికి పరమ పవిత్రమైన మాసం ఇది. ఈ నెలలో సోమవారం నాడు ఉపవాసం ఉండి భగవంతుని పూజించి దానధర్మలు చేసిన వారికి పాపాల నుంచి విముక్తి లభించడమే కాకుండా మోక్షం లభిస్తుందని అంటారు. కార్తీక సోమవారం శివాలయలను దర్శించడం చాలా మంచిది. శ్రీ రామేశ్వర ఆలయంలో సోమవారం ఉదయం నుంచి పురోహితులు స్వామివారి మూల విరాట్ కు అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం స్వామి వారికి పూలతో ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. కార్తీక మాస మూడవ సోమవారం కావడంతో దేవాలయం భక్తులతో కిటకిటలాడింది వచ్చిన భక్తులకు తీర్థప్రసాద అందించడం జరిగింది.

## పక్కదారి పడుతున్న

# డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లు

### - పట్టించుకోని అధికారులు



**పామిడి, మేజర్ న్యూస్ :** ఎక్కడైనా హొటళ్లల్లో వంట చేసేందుకు కమర్షియల్ గ్యాస్ సిలిండర్లను వినియోగించాలి. ఇంటిలో గృహోపయోగాలకు డొమెస్టిక్ గ్యాస్ సిలింద ర్లను వినియోగించాలి. అయితే పామిడిలో హొటళ్లు, టీ స్టాళు ,, దాబాల నిర్వహకులు గ్యాస్ సిలిండర్ల విషయంలో నిబంధనలకు నీళ్లు వదిలారు. రోడ్డు పక్కనే య థేచ్ఛగా హొటళ్లల్లో డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లనే ఉపయోగిస్తున్నారు. ఏ ఒక్క హొటళ్లలోనూ కమర్షియల్ గ్యాస్ సిలిండర్లు కనిపించడం లేదు. హొటళ్ల యజమానులు ఇంటికి ఉపయోగించే గ్యాస్ సిలిండర్లను పబ్లిక్గానే ఉంచుతున్న సంబంధితాధికా రులు కన్నెత్తి కూడా చూడడం లేదు. గ్యాస్ ఏజెన్సీలు సైతం గృహాలకు గ్యాస్ సిలిం డర్లను సకాలంలో డెలివరీ చేయకపోగా హొటళ్లకు మాత్రం ఆఘమేఘాల మీద డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను డెలివరీ చేయడం విశేషం. దీంతో గృహ వినయోగదారులకు గ్యాస్ కొరత ఏర్పడుతోంది. స్టాక్ రాలేదంటూ పొంతన లేని సమాధానాలు చెబుతూ దాటవేస్తున్నారు. ఒక్కొక్కసారి కృత్రియ కొరత సృష్టించి అధిక ధరలకు సైతం డోర్ డెలివరీ చేస్తున్నారు. పలువురు గ్యాస్ వినియోగదారులకు సైతం తెలి యకుండానే వారే గ్యాస్ బుకింగ్ చేసి ఆ సిలిండర్లను హొటళ్లకు అందజేస్తున్నారు. ఇలా గ్యాస్ సిలిండర్ల సరఫరాలో అవకతవకలకు అంతే లేకుండా పోయింది. ప్రభుత్వం విధించిన నిబంధనలు, వివరాలు గ్యాస్ ఏజెన్సీల వద్ద ఎక్కడా వినయో గదారులకు అందుబాటులో ఉండడం లేదు. ప్రతి నాల్గు కిలోమీటర్లకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు డెలివరీ చేయాల్సి ఉన్నా ఆ నిబంధనలను పాటించిచినపోలేదు. ఒక్కొక్క వినియోగదా రుని నుంచి డెలివరీకి రూ.50లు అధనంగా వసూళ్లు చేస్తున్నారు. ఫ్రీ డెలివరీ కదా అని ప్రశ్నిస్తే ఏజెన్సీలో పనిచేసే కొందరు మా సార్ కు ఫోన్ చేసి మాట్లాడండంటూ సమాధానమిస్తారు. చేసేదిలేక గ్రామీణ ప్రాంతాల ప్రజలు తమ స్వంత వాహనాలలోనే గ్యాస్ సిలిండర్లను తీసుకువెళ్తున్నారు. మండలంలో దాదాపు 10వేల పైగానే గ్యాస్ వినియోగదారు లున్నారు. ధనా ర్జనే ధ్యేయంగా గ్యాస్ ఏజెన్సీలు సొమ్ము చేసుకుంటున్నాయి. గ్యాసె ఏజెన్సీల తీరుపై ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. పట్టణంలో దాదాపు ఐదు, ఆరు ఆటోలలో నిబంధనలకు విరుద్ధంగా యథేచ్ఛగా డెలివరీకి ఎక్కువ డబ్బులు ఎవరు ఇస్తే వారికి ఆఘమేఘాల మీద సరఫరా చేస్తున్నారు. పల్లె వినియోగదారుల సమస్య వర్ణనాతీతం. గ్యాస్ కోసం పనులు వదులుకొని మరీ పామిడికి వచ్చి గ్యాస్ ఏజెన్సీల వద్ద పడిగాపులు కాస్తున్నారు. తమకు సిలిండర్ ఎప్పుడు ఇస్తారో కూడా సరైన సమాధానం చెప్పకుండా వారిని గంటల తరబడి ఎదురుచూసేలా ప్రవర్థిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం ప్రవేశపెట్టడంతో ఈ సమస్య మరింత తీవ్రతరమైంది. ఉచిత గ్యాస్ సిలిండర్లను బుక్ చేసుకొని వినియో గదారులు గ్యాస్ ఏజెన్సీల చుట్టూ తిరుగుతున్నారు. స్టాక్ రాలేదు.. రేపు రా అంటూ ప్రతి రోజూ తిప్పుకోవడంతో ఉచిత గ్యాస్ సిలిండర్లపై ప్రభుత్వంకు వ్యతిరేకత వచ్చేలా ఏజెన్సీలు తీరు ఉందని వినియోగదారులు మండిపడుతున్నారు. డెలివరీ బాయ్స్ బ్లాక్‌లో గ్యాస్ సిలిండర్లను సరఫరా చేస్తూ అక్రమంగా సొమ్ము చేసుకుం టున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. ఇప్పటికైనా సంబంధితాధి .కారులు స్పందించి గ్యాస్ నిర్వహకులుపై, హొటళ్ల యజమానులపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## గత వారం రోజుల్లో

# జిల్లా పోలీసుల ఎన్ఫోర్స్‌మెంట్ వర్క్ వివరాలు

▸▸ మొదటి పేజీ తరువాయి

నగదు సీజ్ చేశారు. మట్కాకు సంబంధించి 3 కేసులు నమోదు చేసి ముగ్గురిని అరెస్టు చేశారు. వీరి నుండీ రూ. 11,390/- ల నగదు స్వాధీనం చేసుకున్నారు. బహిరంగప్రదేశల్లో మద్యం సేవిం చి, ప్రజా శాంతికి భంగం కలిగించిన వారిపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి 596 కేసులు నమోదు చేశారు. వీటితో పాటు మద్యం సేవించి వాహనా లు నడిపిన వాహన చోదకులపై 96 కేసులు నమోదు చేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో రాత్రి వేళ జిల్లాలో కొనసాగుతోన్న గస్తీ....బ్యాంకులు, ఏటిఎం కేంద్రాల వద్ద పటిష్ట భద్రత చేపట్టారు. గంజాయి, తదితర మాదక ద్రవ్యాలు... అక్రమ మద్యం, నాటు సారా, తదితరాలు అక్రమ రవాణా జరుగకుండా క్షుణ్ణంగా వాహనాల తనిఖీలు... గ్రామసభల ద్వారా ప్రజల్లో అవగాహన కార్యక్ర మాన్ని నిర్వహించారు. సమస్యాత్మక/ ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాల్లోని పోలీస్ పికెట్ల సిబ్బందిని అప్రమత్తం చేస్తూ ఆకస్మిక తనిఖీలు మరియు పల్లెనిద్రలు చేపట్టారు. మాదక ద్రవ్యాల నియం త్రణ, సైబర్ నేరాల గురించి నూతనంగా అమల వుతున్న మూడు చట్టాల పట్ల ప్రజలకు అవగాహ న కల్పించేందుకు జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు అవగాహన కార్యక్రమాలు చేపట్టి, కొత్త చట్టాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు.

## 20న ఐటిఐలో ఫార్చ్యూన్ కనెక్ట్ జాబ్ మేళా

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం, శ్రీ సత్య సాయి జిల్లాల నిరుద్యోగ యువకులకు ఫార్చ్యూన్ కనెక్ట్ కంపెనీ వారు 20న 10 గంటలకు ప్రభుత్వ బాలుర ఐ.టి.ఐ అనంతపురం లో జాబ్ మేళా నిర్వహిస్తారని ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ రామ్మూర్తి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మేళా కు ప్రభుత్వ, ప్రవేట్, ఐ.టి.ఐ. పాసైన విద్యార్థులు తమ బయో డేటా పాటూ 10వ తరగతి, ఐ.టి.ఐ, మార్క్ మెమో, ఆధార్ కార్డు, ఫోటోలు, పాన్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్, క్యాస్ట్ సర్టిఫికెట్ తో కలిపి రెండు సెట్లుతో హాజరై ఈ అవకాశాన్ని ప్రతి అభ్యర్థి సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### అసంక్రమిత వ్యాధుల సర్వేకు గ్రామస్తులు సహకరించాలి



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం అసంక్రమిత వ్యాధులను గుర్తించేందుకు చేపట్టిన ప్రతిష్టాత్మక సర్వేను గ్రామస్తులు సద్వినియోగం చేసుకొని, వైద్య ఆరోగ్య సిబ్బందికి సహకరించాలని సి హెచ్ ఓ నాగ రంగయ్య, ఆరోగ్య విద్య బోధకులు ఎస్. ఎండి షఫీ తెలిపారు. మండలంలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని రాకెట్ల గ్రామంలో సోమవారం అసంక్రమిక వ్యాధుల పట్ల గ్రామస్తులకు అవగాహన కల్పించారు. 18 ఏళ్ల పైబడిన ప్రతి ఒక్కరికి ఆరోగ్య పరీక్షలు జరిపి బాధితులను గుర్తిస్తామన్నారు. బిపి, షుగర్, క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, నోటి క్యాన్సర్ లాంటి అసంక్రమిత వ్యాధులు గుర్తించేందుకు రక్త పరీక్ష తో పాటు ఎత్తు, బరువు పరిశీలిస్తామని తెలిపారు. దీంతో వ్యాధులను త్వరితగతిన గుర్తించి, బాధితులకు చికిత్స అందించే అవకాశం ఉందని చెప్పారు. అనంతరం గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శేఖర్, ఏఎన్ఎం పద్మావతి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కనేకల్ క్రాస్‌లో వేట కొడవళ్లతో

# వ్యక్తులు హల్చల్

### హడలెత్తిపోయిన స్థానికులు




**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల పరిధిలోని కనేకల్ క్రాస్ నందు గుర్తు తెలియని వ్యక్తులు ద్విచక్ర వాహనంపై తిరుగుతూ సోమవారం వేటకుడవలతో హల్చల్ చేసి ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారు. స్థానికులు తెలిపిన సమాచారం మేరకు కనేకల్ క్రాస్ అవని గార్డెన్ ప్రాంగణమునందు ద్విచక్ర వాహనాన్ని విడిచి వేట కొడవలతో తారాసపడుతున్న వారిని ప్రజలు గమనించి పట్టుకొను పోగా ద్విచక్ర వాహనాన్ని వదిలి పరారైనట్లు తెలిపారు. ఈ అగాంతకులు దీనికోసం వచ్చారు అని ప్రజల రకరకాలుగా చెప్పుకుంటున్నారు. కనేకల్ క్రాస్ లోని ఇంటిని కొల్లగొట్టడానికి వచ్చారా లేక ఎవరినైనా హతమార్చేకొచ్చారా లేకుంటే ఆ పరిసర ప్రాంతాల్లో ఉన్న గంధపు చెట్లను నరికి ఎత్తుకు వెళ్లడానికి వచ్చారు పోలీసుల విచారణ లో తెలియాల్సి ఉంది. అగాంతకులు వదిలి వెళ్ళిన ద్విచక్ర వాహనం నెంబర్ ఏపీ21. ఏడబ్ల్యు.1332 ఈ బండిని వదిలి అగాంతకులు పరారయ్యారు. స్థానికుడు కొడవలి పట్టుకుని ఉన్న ఒకరిని తన సెల్ ఫోన్ ద్వారా ఫోటో తీయడం ఆ ఫోటో, వాహనం సోషల్ మీడియాలో హల్చల్ చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తుంది.

## కార్తీక సోమవారం సందర్భంగా

### వినాయక స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల కేంద్రం ఉరవకొండ రోడ్డు నందు వెలిసిన శ్రీ వినాయక నగర్ నందు శ్రీ వినాయక స్వామి దేవాలయంలో కార్తీక మాసం సోమవారం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఉమేష్ స్వామి తెలిపారు. ఈ సందర్భంగా స్వామివారికి గంగపూజ పంచామృతాభిషేకాలు మంత్రపుష్పం ప్రసాద వినియోగం గావించి సాయంత్రం ఆ కాలనీ వాసులంతా కలిసి దీపోత్సవ కార్యక్రమం నిర్వహించారు.

# చట్టాన్ని ఉల్లంఘిస్తే ఎటువంటి వారికైనా చర్యలు తప్పవు..

**: సీఐ కౌలుట్లయ్య ● రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపడతాం..బహిరంగ ప్రదేశాలలో జాగ్రత్తలు పాటించండి**



శింగనమల,మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు శింగనమల,గార్లదిన్నె,నార్పల పోలీసు అధికారులు, సిబ్బంది మట్కా, పేకాట, తదితర అసాంఘిక కార్యకలాపాలపై గట్టి నిఘా వుంచినట్లు శింగనమల సీఐ కౌలుట్లయ్య తెలియజేశారు. ఈ సందర్భంగా సీఐ కౌలుట్లయ్య మాట్లాడుతూ పేద, సామాన్య, మధ్య తరగతి ప్రజల బతుకులను ఛిద్రం చేస్తున్న మట్కా, పేకాటాలపై ఉక్కుపాదం మోపుతామని తెలిపారు. బహిరంగ ప్రదేశాలలో ధూమపానం, మద్యపానం సేవించి, ప్రజా శాంతికి భంగం కలిగించిన వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. వీటితో పాటు మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేయడంతో పాటు జరిమానాలు తప్పవని హెచ్చరించారు. గ్రామాలలో పోలీసు అధికారుల ద్వారా కొత్త చట్టాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించామని తెలిపారు. శింగనమల గ్రామంలోని పశువుల యజమానులు వారి పశువులను విచ్చలవిడిగా రోడ్ల మీదకు వదలరాదని వాటి వలన ట్రాఫిక్ కు అంతరాయం కలిగిన ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. పశువుల యజమానులు వారి పశువులను రోడ్లపైకి రాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.

## వ్యాసరచన పోటీల ద్వారా నైపుణ్యం వెలికితీత

**- గ్రంథాలయాధికారి వన్నూరుస్వామి**



కనేకల్లు, మేజర్ న్యూస్ : వ్యాస రచనల ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యతను వెలికి తీసేందుకు ఎంతగానో ఉపయోగపడతాయని గ్రంథాలయాధికారి టీ వన్నూరు స్వామి పేర్కొన్నారు. కనేకల్ శాఖా గ్రంథాలయం నందు విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు గ్రంథాల అధికారి వన్నూరు స్వామి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. కనేకల్ గ్రంథాలయం నందు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా నాలుగవ రోజు అయిన సోమవారం విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విద్యార్థుల్లో పోటీ తత్వం మొదలైన అంశాలు అభివృద్ధి చేయు నిమిత్తం ఈ పోటీలో నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు విద్యార్థులకు గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సందర్భంగా నవంబర్ 20వ తేదీ బహుమతులు అందజేస్తామని గ్రంథాల అధికారి వన్నూరు స్వామి తెలిపారు. పిల్లలకు ఈ చిన్నతనములోనే వ్యాసరచన పోటీల ద్వారా ప్రతిభను వెలికి తీసేందుకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి వన్నూరు స్వామి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## కుందుర్పిలో తాగునీటి ఎద్దడి...

## చుట్టపుచూపుగా శ్రీరామరెడ్డి నీరు

**సరఫరాకు నోచుకుని సత్యసాయి తాగునీరు**



కుందుర్పి, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన కుందుర్పి లో తీవ్ర తాగునీటి ఎద్దడి నెలకొంది. మండల కేంద్రంలోని వేలాది కుటుంబాలకు పంచాయతీ తాగునీటి పంపుతో పాటు సత్యసాయి మరియు శ్రీరామ్ రెడ్డి తాగునీటి పథకాలు ద్వారా నీరు సరఫరా చేయాల్సి ఉంది. గతకొన్ని రోజులుగా శ్రీరామరెడ్డి తాగునీరు చుట్టము చూపుగా వచ్చి పోతుండగా, సత్యసాయి నీరుసరఫరాకి నోచుకోవడం లేదు. దీంతో కుందుర్పి ప్రజలుకు తాగునీటి సమస్య రోజురోజుకి పెరిగిపోతుంది. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవలసిన అధికారులు సైతం నిర్లక్ష్యంగా వ్యవహరిం చడంతో ప్రజల తాగునీటి సమస్య జటిలంగా మారుతోంది తాగునీటి సరఫరా చేస్తున్న తాగునీటి పథకం ప్రధాన పైప్ లైన్ చిన్నంపల్లి సమీపంలో పగిలిపో వడంతో ఇంతవరకు మరమ్మతులకు నోచుకోలేదు. పైపు పగిలిపోయిన ప్రాంతానికి చెందిన పొలం యజమాని తాగునీటి పథకం కార్మికులను తన పొలంలోకి వచ్చి పైప్ లైన్ పనులు ప్రారంభించకూడదని హుకుం జారీ చేశారని గుసగుసలు కూడా వినపడుతున్నాయి. ప్రజలకు నిత్యంనీరు అందా ల్సిన తాగునీటి పైపులమరమ్మత్తు పనులు చేయకపోవడం తో తాగునీటి సమస్య ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయార యింది. ఇప్ప టికైనా సంబంధిత అధికారులు ఉన్నతస్థాయి అధికారులకు ప్రజా ప్రతినిధుల కు సమాచారాన్ని అందించి తాగునీటి పైపులకు మరమ్మతు లు చేయించి తక్షణమే ప్రజలకునీరుఅందేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

భక్త కనకదాసు జీవితం

## నేటి తరానికి ఆదర్శం

▸▸ మొదటి పేజీ తరువాయి

జీవిత చరిత్రలో విద్యకు ప్రాధాన్యత ఉందన్నారు విద్యవల్లనే అభివృద్ధి సాధ్యమవుతున్నందున సమాజంలోని ప్రతి ఒక్కరూ విద్యావంతులు కావాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి నిర్మల జ్యోతి, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు, మల్లికార్జున, చెన్నప్ప, రమేష్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి సేవలో మురళీమోహన్ రెడ్డి



తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి మండల పరిధిలోని పులి పొద్దుటూరు గ్రామ అభివృద్ధిలో సేవలో గ్రామ ప్రజలతో కలిసి టిడిపి నాయకులు పొలిమేర మురళీమోహన్ రెడ్డి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతినిత్యం కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగానే త్రాగునీరు సమస్య ఉండటంతో నూతనంగా పైప్లైన్ ఏర్పాటుచేసి త్రాగునీరు అందించే దిశగా కొళాయి ఏర్పాటు చేశారు. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా కనకదాసు జయంతి వేడుకలు



తాడిపత్రి మేజర్ న్యూస్ : 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు తాడిపత్రి శాఖ గ్రంథాలయం నందు గ్రంథాలయాధికారి రవికుమార్ నాయుడు ఆధ్వర్యంలో శ్రీ కనకదాసు 52వ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధాన ఉపాధ్యాయులు జి ఆదినారాయణ స్వామి, ప్రభుత్వ జూనియర్ కాలేజ్ వొకేషనల్ లెక్చరర్ కే నాగరాజు, హిస్టరీ లెక్చరర్ ఎస్ రామాంజనేయులు రిటైర్డ్ ఉపాధ్యాయులు ఎస్ వీరారెడ్డి పాల్గొన్నారు. కనకదాసు గారు ప్రముఖ కవిగా, సంఘసంస్కర్తగా , వారు సమాజానికి చేసిన సేవ గురించి కొనియాడారు. ఇందులో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## విడపనకల్లులో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : విద్యార్థులు తమ ప్రతిభ పాటవాలను పెంపొందించుకునేందుకు తరచూ నిర్వహించే వ్యాసరచన పోటీలు, చిత్రలేఖలనం, వకృత్వ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను మెరుగు పరుచుకోవాలని గ్రంథాలయాధికారి మీనుగ శ్రీనివాసులు తెలిపారు. నియోజక వర్గంలోని శాఖ గ్రంథాలయం విడపనకల్లులో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అక్కడ జరిగిన పోటీ పరీక్షల్లో విద్యార్థి విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఇలాంటి వేదికలను అవకాశంగా మలుచుకుని విద్యార్థిని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. ప్రతిరోజు గ్రంథాలయానికి రావడం అలవాటు చేసుకోవాలని అక్కడ అందుబాటులో ఉన్న పుస్తకాలను చదువుకొని తమ జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని గుర్తు చేశారు. పోటీ పరీక్షల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు రోజు నవంబర్ 20న శాఖ గ్రంథాలయం ఆధ్వర్యంలో బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్ బాబు, ఉపాధ్యాయులు మల్లికార్జున, షా అలీ, శ్రీకంఠం ఇతర బోధన సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై అర్జీల స్వీకరణ



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురము రూరల్ మండల తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికను తహశీల్దార్ మోహన్ కుమర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల ఆర్జీలు స్వీకరించారు. భూ సమస్యలపై నాలుగు ఆర్జీలు అందచేసినట్లు తహశీల్దార్ తెలిపారు. ముఖ్యంగా కక్కలపల్లి పంచాయితీలోని హర్మోన్ సిటి వెనుక వైపు నివాసముంటున్న పేద ప్రజలు తమ ఇళ్లకు వెళ్లేందుకు ఉన్న దారిని మూసివేశారని, ఇళ్లకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నామని, దారికి స్థలం వదలాలని, మా కాలనీలో తాగునీటి సమస్య ఉందని, పరిష్కరిం చాలని ఆ కాలనీ ప్రజలు ఆర్జీ అందచేశారు. మరో మూడు ఆర్జీలు భూ సమస్యలపై వచ్చినట్లు తహశీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ ఏవో శ్రీనివాసులు, హౌసింగ్ ఏఈ రామకృష్ణతో పాటు ఐసీడీ ఎస్, వెటర్నరీ, అగ్రికల్చర్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు హాజరు కాగా, విద్యాశాఖ,విద్యుత్, వెలుగు తదితర శాఖల నుంచి ఎవరూ హాజరు కాలేదు.

## ప్రజా సమస్య పరిష్కార వేదికను రెండు చోట్ల నిర్వహిస్తున్న అధికారులు

**తహశీల్దార్ కార్యాలయంలో అర్జీలు స్వీకరిస్తున్న ఇన్చార్జి తహసీల్దార్ మహబూబ్ బాషా**



**మండల అభివృద్ధి కార్యాలయంలో హాజరైన అధికారులు**

కూడేరు, మేజర్ న్యూస్ : కూడేరు తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం జరగాల్సిన ప్రజా సమస్య పరిష్కార వేదికను రెండు చోట్ల అధికారులు నిర్వహిస్తున్నారు. తహశీల్దార్ కార్యాలయంలో ఇన్చార్జి తహసిల్దార్ మహబూబాషా అర్జీలను స్వీకరిస్తూ ఉండగా, వాటికి విరుద్ధంగా అధికారులందరూ మండల అభివృద్ధి కార్యాలయంలో హాజరయ్యారు. పలు సమస్యలపై అర్జీలు ఇవ్వడానికి వచ్చిన అర్జీదారులు అధికారులు ఎవరూ లేక సమస్యలు అర్జీల రూపంలో ఎవరికి ఇవ్వాలో తెలియక తికమక పడుతున్నారు. డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్ల మార్పు కోసం ఆధార్ అప్లికేషన్ పై సంతకాల కోసం డిప్యూటీ తహసిల్దార్ లేకపోవడంతో అక్కడ ఉన్న అధికారులతో వాగ్వివాదానికి దిగారు. సంతకాల కోసం వచ్చిన ప్రజలు అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. ఇన్చార్జి తహశీల్దార్ మహబూబాషా కలగజేసుకొని వారి అప్లికేషన్లు తీసుకొని రేపు చేయిస్తాను అని సర్ది చెప్పి పంపించారు. మండల స్థాయి అధికారులకు వచ్చే సోమవారం తహసిల్దార్ కార్యాలయానికి హాజరు కావాలని నోటీసులు జారీ చేసినట్లు ఇన్చార్జ్ తహశీల్దార్ మహబూబ్ బాషా తెలిపారు.

## గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న 57వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలలో భాగంగా అనంతపురం జిల్లా గుంతకల్లు శాఖా గ్రంధాలయము నందు కూడా గ్రంధాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించడమైనది. నేటి సోమవారం నాటి కార్యక్రమంలో భాగంగా గుంతకల్లు పట్టణం నందు గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలల యందు విద్యార్థిని, విద్యార్థులకు గ్రంధాలయాధికారి పి కమ్మన్న వారి ఆధ్వర్యంలో వ్యాస రచన, వక్రుత్వ, చిత్రాలేఖన పోటీలను ఆయా పాఠశాలల యందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంనకు విశిష్ట అతిథులుగా ఎం శ్రీదేవి జిల్లా విద్యా సహాయ అధికారి ముఖ్య అతిథులుగా మస్తానరావు మండల విద్యాశాఖాధికారి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు. మరియు నిర్వహించబడ్డ అంశాల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు 20-11-2024 తేది బుధవారం గ్రంధాలయం నందు జరిగే ముగింపు సభా సమావేశంలో బహుమతి ప్రధానం చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో సహా గ్రంధాలయాధికారిని ఎమ్ హేమలత, రికార్డు అసిస్టెంట్ రాము, పాఠకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.





## భక్త కనకదాసుకు నివాళులర్పించిన మంత్రి, ఎంపీలు, ఎమ్మెల్యేలు,కురుబ సంఘాల నాయకులు

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** భక్త కనకదాస రాష్ట్రస్థాయి జయంతోత్సవాలలో భాగంగా సోమవారం నగరంలోని గుత్తి రోడ్డులో ఉన్న కనకదాస విగ్రహానికి రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ, జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మంత్రితో పాటునంతపురం, హిందూపురం ఎంపీలు అంబిక లక్ష్మీనారాయణ, బీకే.పార్థసారథి, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, రాష్ట్ర బి.సి.వెల్ఫేర్ ప్రిన్సిపాల్ సెక్రటరీ పోలా భాస్కర్, ఐఏఎస్, రాష్ట్ర బీసీ వెల్ఫేర్ సంచాలకులు, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్.ఏ.మల్లికార్జున జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తదితరులు కనకదాస విగ్రహానికి పుష్పమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మంత్రి ఎస్.సవిత మీడియాతో మాట్లాడుతూ శ్రీ భక్త కనకదాస జయంతోత్సవాలను రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. రాష్ట్రస్థాయి కనకదాస జయంతోత్సవాల కార్యక్రమాన్ని ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఏర్పాటు చేశామన్నారు. శ్రీ భక్త కనకదాస అందరికీ దశ, దిశ నిర్దేశం చేశారని, అందరూ సంఘటితంగా పోరాడితే మనం ఏదైనా సాధించగలమని చెప్పి కీర్తనల ద్వారా ఊరూరా తిరిగి ప్రతి ఒక్కరినీ చైతన్యవంతం చేశారన్నారు. ప్రతి ఒక్కరూ దేవుని దర్శనం చేసుకోవాలనే ధ్యేయంగా ఆయన మార్గనిర్దేశం చేశారన్నారు. అధికారికంగా కనకదాస జయంతిని అనంతపురము జిల్లాలో జరుపుకునేందుకు అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. కురుబ కులంలో కనకదాసు జన్మించడం గొప్ప వరంగా భావిస్తున్నామన్నారు. హిందూపురం ఎంపీ బీకే.పార్థసారథి మాట్లాడుతూ భక్త కనకదాస యుగ పురుషుడని, కురుబ కులానికి వన్నెతెచ్చిన వ్యక్తి అని, ఆయన అడుగుజాడల్లో తామంతా నడిచేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, వెనుకబడిన తరగతుల సహకార సంఘాల నాయకులు, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అహుడచైర్మన్ టీసీ వరుణ్ కు చిత్రపటం బహుకరించిన జనసేన సంయుక్త కార్యదర్శి ముప్పూరి కృష్ణ



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అహుడ చైర్మన్ గా నియమితులైన జనసేన జిల్లా అధ్యక్షులు టీసీ వరుణ్‌ను జనసేన నగర సంయుక్త కార్యదర్శి ముప్పూరి కృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం స్థానిక రామ్ నగర్ కార్యాలయంలో కలిసి జనసేన అధినేత, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ తో కలిసి టీసీ వరుణ్ కలిసి ఉన్న చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా ముప్పూరి కృష్ణ మాట్లాడుతూ.. దశాబ్ద కాలానికి పైగా జనసేన పార్టీని సమర్థవంతంగా నడిపి, 2024 ఎన్నికల్లో ఉమ్మడి అనంతపురం జిల్లాలో కూటమి అభ్యర్థుల విజయానికి జన సైనికులను కార్యోన్ముకులను చేశారన్నారు. సమర్థవంతమైన నాయకుడైన తీసి వరుణ్ సేవలను గుర్తించి జనసేన అధ్యక్షులు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అహుడ చైర్మన్ పదవి ఇవ్వడం శుభ పరిణామం అన్నారు. ఇలాంటి పదవులు వరుణన్న మరిన్ని అలంకరించాలని కృష్ణ ఆకాంక్షించారు.

## సమయపాలన పాటించని సచివాలయ ఉద్యోగులు



**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండలంలో సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించడం లేదని సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు పెరుగు సంగప్ప అన్నారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉదయం 11గంటలకు కూడా అధికారులు సచివాలయం దగ్గరికి రాలేదని దీంతో కార్యాలయం కు వచ్చే అర్జీ దారులు తీవ్ర ఇబ్బందులకు గురవచున్నారన్నారు. ఉన్నతాధికారులు చర్యలు చేపట్టి సమయపాలన పాటించేలా సర్యలు చేపట్టాలని సూచించారు. లేనిచో అర్జీదారులతో కలిసి ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.





# రాష్ట్రంలో స్వర్ణయుగం మొదలైంది

▸▸ మొదటి పేజీ తరువాయి

వ్యాపార, ఆర్థికంగా ముందుకు తీసుకువచ్చారని, బడుగు బలహీన వర్గాలను ఎంతగానో ఆదుకున్నారన్నారు. ఆనాడు దివంగత నేత ఎన్టీఆర్ రామచంద్రయ్యకు మంత్రి పదవిని ఇచ్చారని గుర్తు చేశారు. జిల్లాలో రెండు ఎంపీ స్థానాలను కురు బలకు కేటాయించారని, ఎమ్మెల్యేగా నాకు అవకాశం ఇచ్చి మంత్రిగా చేశారని, బీసీ సంక్షేమ శాఖను తనకు కేటాయించారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కనకదాస జయంతోత్సవాలు ప్రతి జిల్లా కేంద్రంలో చేయాలని 12.50 లక్షల నిధులు రాష్ట్ర ముఖ్యమంత్రి కేటాయిం చారన్నారు.కురుబ కులంలో కనకదాసు ఉండడం గర్వకారణం అన్నారు. బీసీలు, బలహీన వర్గాల వారికి తెలుగుదేశం పార్టీ బ్యాక్ బోన్ అని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారని, తన కూటమి ప్రభుత్వానికి ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించినందుకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. కురుబలు షీఫామ్ పెట్టుకుని వ్యాపారాలు చేస్తున్నారని, వారికి రూ.50 లక్షల వరకు రుణాలు ప్రతి యూనిట్ కి ఇవ్వడం జరుగుతుందన్నారు. యూనిట్ కి ఐదు లక్షల నుంచి కోటి రూపాయల వరకు రుణం బిసి సంక్షేమ శాఖ తరఫున ఇచ్చే అవకాశం ఉందన్నారు. అందులో 10 శాతం లబ్ధిదారుని వాటా, 40 శాతం సబ్సిడీ, 50 శాతం బ్యాంకు రుణం వస్తుందన్నారు. గతంలో ఏర్పాటు చేసిన కార్పొరేషన్లకు నిధులు లేవని, అవి ఉత్సవ విగ్రహాలుగా మారాయని, ప్రస్తుతం కార్పొరేషన్లకు వెయ్యి కోట్ల వరకు నిధులు ఇవ్వడం జరిగిందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత డీఎస్సీని విడుదల చేయడం, అభ్యర్థులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, టిటిడిలో బోర్డ్ మెంబర్ గా కురుబలకు వచ్చే దశలో అవకాశం ఇవ్వడం జరుగుతుందని, శ్రీశైలంలో బోర్డ్ మెంబర్ గా కురుబలకు ఇస్తామన్నారని తెలిపారు. బీసీ బిడ్డలు విద్యావేత్తలుగా, వ్యాపారవేత్తలుగా ఎదగాలని, వారికి స్థానిక ఎన్నికల్లో ప్రాధాన్యత కావాలని అడిగారని, ఎన్డీఏ ప్రభుత్వం స్థానిక ఎన్నికల్లో ఖచ్చితంగా ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. ఎంపీ అంబికా లక్ష్మినారాయణ మాట్లాడుతూ సమాజంలో అందరూ సమానమని, అందరూ మంచి మిత్రులుగా మెలగాలన్నారు. సమాజానికి కనకదాస మార్గోపదేశం చేశారన్నారు. కురుబలకు తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిందని, ఇంతకుముందు ఎవరూ అలా ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. తమను ఎన్నికల్లో గెలిపించిన వాల్మీకులు, కురుబ సామాజిక వర్గాల వారికి పాదాభివందనం చేస్తున్నామ న్నారు. అనంతలో కురుబ కనకదాస కళ్యాణ మండపం కోసం ఎంపీ నిధుల నుంచి రూ.20 లక్షలు కేటాయిస్తామన్నారు. హిందూపురము ఎంపీ బీకె పార్థసారథి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు భక్త కనకదాసు జయంతిని అధికారికంగా నిర్వహించాలని చంద్రబాబుని అడిగితే ఆనాడు ఆయన హామీ ఇచ్చారని, ఆ హామీని నెరవేరుస్తూ ఈరోజు అధికారికంగా కనకదాసు జయంతి కార్యక్రమం నిర్వహించారని, ఇందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, మంత్రి నారా లోకేశ్ కి ధన్యవాదాలు తెలిపారు. కురుబలు అందరితో సమానంగా ఎదగాలంటే బాగా చదువుకోవాలని, ఆర్థికంగా ఎదగాలని, రాజకీయాల్లోకి రావాలని, ఇతర కులస్తులను గౌరవించాలన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు,రాష్ట్ర బి.సి.వెల్ఫేర్ ప్రిన్సిపాల్ సెక్రటరీ పోలా భాస్కర్, ఐఏఎస్, రాష్ట్ర బీసీ వెల్ఫేర్ సంచాలకులు మరియు మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్.ఏ.మల్లికార్జున, జిల్లా కలెక్టర్ డా.వినోద్‌కుమర్ మాట్లాడుతూ కనకదాస రాష్ట్రస్థాయి జయంతోత్సవాలను ఘనంగా నిర్వహించడం పట్ల చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ అవకాశం కల్పించిన గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయు డుకి, ఉప ముఖ్యమంత్రి పర్యంగా పవన్ కళ్యాణ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం రాష్ట్రస్థాయి కనకదాస జయంతోత్సవాల కార్యక్రమాన్ని విజయవంతం చేసిన జిల్లా కలెక్టర్‌కి శాలువా కప్పి మెమొంటో అందజేసి మంత్రి సన్మానించారు. సిపిఐ నాయకులు జగదీష్, జిల్లా కురుబ కుల సంఘా ల నాయకులు తిప్పటి ఈశ్వరయ్య, తగరకుంట కృష్ణమూర్తి, ఆంజనేయులు, ఆవుల కృష్ణయ్య, గంగులకుంట రమణ, సీనయ్య, విఠల గౌడ్, బాలాజీ, మల్లికార్జున, సోమశేఖర్ తదితరులను మంత్రి శాలువా కప్పి సన్మానించారు. తదనంతరం సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించిన విద్యార్థులకు మంత్రి అభినందించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు, గౌరవ్యల ప్రదర్శనలు అకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, ఆర్డీఓ కేశవనాయుడు, డిటీడబ్ల్యూఓ రామాంజనేయులు, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, తహసీల్దార్ హరికుమార్, కురుబ సాధికార సమితి రాష్ట్ర డైరెక్టర్ కురుబ నారాయణస్వామి, పలువురు ప్రజాప్రతినిధులు, కురుబ, వెనుకబడిన తరగతుల సహకార సంఘాల నాయకులు, ఆయా శాఖల అధికారులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, తదితరులు పాల్గొన్నారు.





# కన్నుల పండువగా వేణుగోపాల స్వామి రథోత్సవం

▸▸ మొదటి పేజీ తరువాయి

రథం కు సత్యసాయి ట్రస్టు సభ్యులు రత్నాకర్, పల్లె రఘునాథ్ రెడ్డి తదితరులు పూజలు నిర్వహించి గోపురం గేటు వద్దకు తీసుకువచ్చారు. గోపురం గేటు వద్ద నుంచి పెద్ద వెంకమ రాజు కళ్యాణమంటం వరకు రథోత్సవం కన్నుల పండుగగా ముందు కు సాగింది. రథోత్సవం ను తిలకించడానికి పుట్టపర్తి పట్టణంతోపాటు సమీప గ్రామాల ప్రజలు, పలు రాష్ట్రాలకు చెందిన సత్యసాయి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో పట్టణం కిటకిటలాడింది. రథోత్సవం సందర్భంగా వివిధ ప్రాంతాలకు చెందిన సత్యసాయి భక్తులు వివిధ రకాల వేషధారణలతో సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. వేల సంఖ్యలో వచ్చిన భక్తులతో పుట్టపర్తి పట్టణం నిండిపోయింది. రథోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ రత్న స్వయంగా రథోత్సవ కార్యక్రమంలో పాల్గొని భద్రతను సమీక్షించారు. శ్రీ వేణుగోపాల స్వామి రథోత్సవంలో పార్టీలకతీతంగా పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**ప్రశాంతి నిలయంలో నారాయణ సేవ ప్రారంభం:** శ్రీ సత్య సాయి బాబా 99వ జయంతి వేడుకల సందర్భంగా ప్రశాంతి నిలయంలో సత్యసాయి ట్రస్ట్ వర్గాలు నారాయణ సేవను ప్రారంభించాయి. నేటి నుంచి ఈ నెల 23 వరకు నిత్యాన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు శ్రీ సత్య సాయి బాబా జయంతి వేడుకలకు విచ్చేసే భక్తులకు నారాయణ సేవ ద్వారా భోజన సౌకర్యం అందించనున్నారు. మహా నారాయణ సేవను సోమవారం మధ్యాహ్నం సత్యసాయి ట్రస్టు సభ్యులు రత్నాకర్ ప్రారంభించి స్వయంగా భక్తులకు భోజనం అందజేశారు. వేణుగోపాల స్వామి రథోత్సవం సందర్భంగా పుట్టపర్తికి చెందిన పలువురు భక్తులకు మంచినీటి సౌకర్యం కల్పించారు.



# కలియుగ పురుషుడు శ్రీ భక్త కనకదాస

## - బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు భాస్కర్ బాబు

## - శ్రీ కనకదాస విగ్రహానికి ఘన నివాళులు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : శ్రీ భక్త కనకదాస రాష్ట్రస్థాయి జయంతోత్సవాలలో భాగంగా సోమవారం అనంతపురం నగరంలోని గుత్తి రోడ్డులో ఉన్న కనకదాస విగ్రహానికి బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు భాస్కర్ బాబుతోపాటు అ సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కనకదాస విగ్రహానికి పుష్పమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు భాస్కర్ బాబు మాట్లాడుతూ.. శ్రీ భక్త కనకదాస అందరికీ దశ, దిశ నిర్దేశం చేశారని, అందరూ సంఘటితంగా పోరాడితే మనం ఏదైనా సాధించగలమని చెప్పి కీర్తనల ద్వారా ఊరూరా తిరిగి ప్రతి ఒక్కరినీ చైతన్యవంతం చేశారన్నారు. ప్రతి ఒక్కరూ దేవుని దర్శనం చేసుకోవాలనే ధ్యేయంగా ఆయన మార్గనిర్దేశం చేశారన్నారు. శ్రీ భక్త కనకదాస యుగ పురుషుడని, కురుబ కులానికి వన్నెతెచ్చిన వ్యక్తి అని, ఆయన అడుగుజాడల్లో తామంతా నడిచేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర గౌడ్, రాష్ట్ర సహాయ కార్యదర్శి డీకే రామలింగయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్, యువజన అధ్యక్షుడు మనోజ్ కుమార్, విద్యార్థి సంఘ అధ్యక్షుడు కేశవ గౌడ్, విద్యార్థి టౌన్ ప్రెసిడెంట్ భరత్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పిటీషన్ల పరిష్కారంపై అలసత్వం వద్దు

## - జిల్లా ఎస్పీ పి.జగదీష్



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఈరోజు " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" ( పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రస్సల్ సిస్టం ) కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ పి.జగదీష్ నిర్వహించారు. జిల్లా నలమూలల నుండీ విచ్చేసిన ప్రజలతో ఎస్పీ గారు ముఖా ముఖి మాట్లాడి వారి సమస్యలపై అక్కడిక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. భార్యాభర్తల గొడవలు, కుటుంబ సమస్యలు, రస్తా వివాదాలు, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు అదనపు ఎస్పీ అడ్మిన్ డి.వి.రమణమూర్తి, మహిళా డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషా పాల్గొన్నారు.

# విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి...

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించిన..గ్రంథాలయ అధికారి శిరీష



గార్లదిన్నె మేజర్ న్యూస్ :.మండల కేంద్రంలోని సోమవారం గ్రంథాలయ వారోత్సవాలు భాగంగా జడ్పీ హైస్కూల్ మరియు ఎంపీపీ స్కూల్లో నందు విద్యార్థులకు వ్యాసరచన పోటీలు మరియు వక్తృత్వ పోటీలును గ్రంథాలయ అధికారి శిరీష నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి శిరీష మాట్లాడుతూ .. పుస్తక పఠనం వల్ల మేధస్సు పెరుగుతుందని, ఎంతో మంది మేధావులు ఈ గ్రంథాలయాలను సద్వినియోగ పరుచుకొని ఉన్నత స్థానాలకు ఏదిగారన్నారు . చిన్ననాటి నుంచే పుస్తక పఠనం అలవార్చుకోవాలి సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్‌గా పరిమళ నియామకం



హిందూపురం మేజర్ న్యూస్: పట్టణంలోని శ్రీకంఠపురం 8వ వార్డు చెందిన కురుబ పరిమళ ను కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ గా రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. తెలుగు దేశం పార్టీ లో సాధారణ కార్యకర్త గా రాజకీయ జీవితం ప్రారంభించి కౌన్సిలర్ గా తన వాగ్ధాటితో ప్రత్యర్థి పార్టీ ల తప్పులను, ప్రజా వ్యతిరేక విధానాలపై ఎండగడుతు, తన గంబీర స్వరంతో తనదైన శైలిలో ప్రత్యర్థులను వణుకు పుట్టించి నాయకురాలిగా అనతి కాలంలోనే పార్టీలో చెరగని ముద్ర వేసుకొని క్షేత్ర స్తాయి లో టిడిపి పార్టీ ఉన్నతికి బలోపేతనానికి నిరంతరం పాటు పడుతున్నందున ఆమెను అధిష్టానం గుర్తించి రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమించడం హర్షించదగ్గ విషయం. రాష్ట్ర స్థాయి తెలుగు మహిళా కార్యదర్శి స్థాయి కి ఎదిగిన కురుబ పరిమళ ను శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణ ఆశీస్సులుతో కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ గా రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సందర్బంగా కురుబ పరిమళ కు శ్రీకంఠపురం కురుబ సంఘం నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమములో లింగప్ప, శ్రీనివాసులు, గోపీ,రమేష్,గంగాధర్, న్యాయవాది ఉల్కలప్ప, సుబ్రమణ్యం, శేషు, శ్రీనాథ్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి కార్యకర్తను హత్య చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలి



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** బొమ్మనహాళ్ మండలం చంద్రగిరి గ్రామంలో బీజేపీ కార్యకర్తను దారుణ హత్య చేసిన నిందితులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని జిల్లా ఎస్పీ జగదీష్‌కు బీజేపీ నాయకులు సోమవారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు మాట్లాడుతూ బీజేపీ కార్యకర్త కామిశెట్టి కృష్ణమూర్తిను మారణ ఆయుధాలతో విచక్షణ రహితంగా హత్య చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కృష్ణమూర్తిపై గతంలో 2021 లో కూడా అత్యాయత్నం చేయగా ఎలాగో తప్పించుకొని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వగా రాజకీయ ఒత్తిడితో సరైన కేసు పెట్టకుండా చర్య తీసుకోకుండా, గత మూడు సంవత్సరాలుగా ఏ విషయము చాలాసార్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీకు కలిసి చాలాసార్లు స్పందన ద్వారా విన్నవించుకున్నారన్నారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా కూడా అధికారు లు ఏ విధమైన చర్యలు తీసుకోలేదన్నారు. చివరికి ప్రజాస్వామ్య బద్ధంగా న్యాయబద్ధంగా సివిల్ కోర్టులో దావా వేసి, కోర్టు ద్వారా పరిష్కరించుకోవాలని అనుకున్నా ఇంతలోనే హంతకుడు బరి తెగించి హత్య చేసిన నిందితుడు శ్రీరాములు చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నేషనల్ కౌన్సిల్ మెంబర్ ఓలేటి రత్నమయ్యా,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవిరెడ్డి లక్ష్మీదేవి , పార్లమెంట్ కన్వీనర్ లలిత్ కుమార్ , జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, లీగల్ సెల్ నాయకులు గోపాల్ రావ్ , యువమోర్చ జోనల్ ఇన్చార్జి సూర్యప్రకాశ్, జిల్లా కార్యదర్శి ఈశ్వర్ ప్రసాద్, సీనియర్ నాయకుల చక్క సుబ్రమణ్యం, మీడియా ఇన్చార్జి సోమయ్యా, చక్రధర్, మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఇలియాజ్, దిలీప్, రాజేష్, ప్రదీప్, మనోహర్ తదితరలు పాల్గొన్నారు.

# వక్ఫ్ బోర్డ్ బిల్లును టీడీపీ, వైసీపీ వ్యతిరేకించాలి

## - కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కె. ఎస్. షానవాజ్



కదిరి, మేజర్ న్యూస్: రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో వక్ఫ్ బోర్డ్ బిల్లుకు సవరణలు చేయాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోందని బిల్లు ప్రవేశపెట్టకుండా టిడిపి వైసిపి పార్టీలు వ్యతిరేకించాలని సోమవారం కాంగ్రెస్ పార్టీ కదిరి ఇంచార్జ కె.ఎస్. షానవాజ్ డిమాండ్ చేశారు. మీడియాతో ఆయన మాట్లాడుతూ గత 11 సంవత్సరాలు బిజెపి ప్రభుత్వం అభివృద్ధిని పక్కన పెట్టి కేవలం ఒక వర్గానికి మాత్రమే టార్గెట్ చేస్తూ ఓట్ల రాజకీయం చేస్తూ పబ్బం గడుపుకొంటోందని ఆయన ఆరోపించారు. ట్రిపుల్, తలాక్, సిసిఎ, ఎన్ఆర్సీ, ఎన్ ఆర్ పి, యూసీసీ లాంటి నల్ల చట్టాలను రావడం జరిగిందని, వచ్చే పార్లమెంటు సమావేశాల్లో వక్ఫ్ బోర్డ్ బిల్లును మళ్లీ సభలో ప్రవేశ పెట్టాలని చూస్తూ ఉందన్నారు. వాస్తవానికి వక్ఫ్ బోర్డ్ కి సంబంధించిన ఆస్తులన్నీ ముస్లిం సంబంధించినవే అని, వీటిని అమ్మే హక్కు గాని వేరే అవసరాల కోసం ఇతరులకు ఇచ్చే హక్కు గాని ప్రభుత్వానికి లేదని చట్టాలు చెబుతున్నాయని తెలిపారు. ముస్లింల బరియల్ గ్రౌండ్ ల కోసం పేద విద్యార్థుల కోసం, స్కూల్ ల నిర్మాణం కోసం పేద ప్రజల యొక్క ఉపాధి కోసం అదే విధంగా ఈ భూముల నుండి వచ్చేటువంటి ఆదాయంతో పేదల యొక్క అభివృద్ధి కోసం మాత్రమే వినియోగించాలని, పరిరక్షణ కోసం వక్ఫ్‌బోర్డ్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. వక్ఫ్ బోర్డ్ బిల్లునూ బిజెపి కేంద్ర ప్రభుత్వం తీసుకురావడం దురదృష్టకరమని పేర్కొన్నారు. పార్లమెంటులో ఈ బిల్లు ఆమోదం పొందకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వారి ఎంపీల చేత వ్యతిరేకించాలని, అదేవిధంగా రాజ్యసభలో వైసిపి ఎంపీలు బిల్లును వ్యతిరేకించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు లోకేష్, జబీబుల్లా, జైనుల్లా, నాగరాజు, షబ్బీర్, తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతలు స్వీకరించిన పలువురు డైరెక్టర్లు..

## శుభాకాంక్షలు తెలిపిన విసి ఆచార్య హెచ్ సుదర్శన్ రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం లో సోమవారం ఇంచార్జ్ ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య ఆదేశాల మేరకు డైరెక్టర్ ఆఫ్ అకాడమిక్ ఆడిట్ డైరెక్టర్ గా ఆచార్య బి. దుర్గా ప్రసాద్ గారు, అడ్మిషన్ డైరెక్టర్ గా ఆచార్య ఎ. సురేష్ బాబు, ఇండస్ట్రియల్ రిలేషన్స్ ప్లేస్ మెంట్ డైరెక్టర్ గా ఆచార్య ఆర్. కిరణ్మయి పదవి భాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంచార్జ్ ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య మాపై నమ్మకం ఉంచి ఈ భాధ్యతలను అప్పగించారని, వాటిని సక్రమంగా నిర్వహిస్తానని తెలిపారు. ఉపకులపతి, రిజిస్ట్రార్ నేతృత్వంలో విశ్వవిద్యాలయం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ పదవి మాకు ఇచ్చినందుకు ఉపకులపతి ఓ ఎస్ డి ఆచార్య దేవన్న, రిజిస్ట్రార్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ డైరెక్టర్లు, భోధన, భోధనేతర సిబ్బంది, ఔట్సోర్సింగ్ సిబ్బంది పలువురు పుష్ప గుచ్చాలు ఇచ్చి అభినందనలు తెలియజేశారు.

# విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



గాండ్లపెంట,మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు సోమవారం గ్రంథాలయ అధికారిని ఫరియాభాను ఆధ్వ ర్యంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, వకృత్వ,క్విజ్, క్రీడా పోటీలను నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సిద్ధారెడ్డి, ఉపాధ్యాయులు ముంతాజ్ అలీ, పలువురు పాల్గొన్నారు.

# ఫ్యాక్షన్ గ్రామాన్ని సందర్శించిన డిఎస్పి

తనకల్లు, మేజర్ న్యూస్ : మండలంలోని ఫ్యాక్షన్ గ్రామమైన కొక్కంటిని సోమవారం కదిరి డి.ఎస్.పి శివ నారాయణ స్వామి సందర్శించారు. అనంతరం గ్రామస్తులను సమావేశపరిచి గ్రామంలో ప్రశాంత వాతావరణంలో జీవించాలని, అలా కాదని అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మహిళలు, పిల్లలపై జరిగే నేరాల నివారణకు పలు సూచనలు అందించారు. ముఖ్యంగా రోడ్డు భద్రత, సైబర్ క్రైమ్, డయల్ 100 మొదలైన వాటిపై ప్రజలకు అవగాహన కల్పిం చారు. ఈ కార్యక్రమం లో ఎస్సై గోపి,పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు దినకర్ ప్రసాద్ నాయుడు, తిమ్మప్ప పాల్గొన్నారు.



# బాలలపై లైంగిక దాడుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ అధికారి సుధా వరలక్ష్మి**





**ధర్మవరం మేజర్ న్యూస్:** బాలలపై జరిగే లైంగిక దాడుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖా అధికారిని సుధా వరలక్ష్మి పేర్కొన్నారు. బాలల హక్కుల వారోత్సవాల సందర్భంగా జిల్లా బాలల పరిరక్షణ సమితి మరియు చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో కొత్తపేట బాలికల ఉన్నత పాఠశాల ధర్మవరంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సిడిపిఓ లక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో ఏదో ఒక చోట బాలలపై లైంగిక వేధింపులు జరుగుతున్నాయని వాటి పట్ల ప్రతి ఒక్క బాలిక జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. బాలల హక్కులు జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, అభివృద్ధి చెందే హక్కు మరియు భాగస్వామ్యం హక్కులకి భంగం కలిగినట్లైతే వారిపై చట్ట పరంగా చర్యలు తీసుకోవలసి వస్తుందని తెలిపారు.పిల్లల పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తు ఉన్నట్లు తెలిస్తే మీ తల్లిదండ్రులకి, పోలీసులకు, 1098కి రిపోర్టు చేయాలని పేర్కొన్నారు.. తదుపరి పిల్లలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ సమితి రక్షణ అధికారి నాగలక్ష్మ, సీఐఎఫ్ జిల్లా కోఆర్డినేటర్ కొండప్ప,సూపర్వైసర్లు అరుణ,మనిమాల,లతకిరణ్, హెడ్మాస్టర్ మేరీ,టీచర్లు,ల రమేశ్, శారద మరియు పిల్లలు అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

# ఘనంగా భక్త కనకదాసు జయంతి వేడుకలు

**-ఐక్యమత్యంతో కురుబలసమస్యలను సాధించుకుందాం**
**-ఏపీ విత్తనాభివృద్ధి సంస్థ రాష్ట్ర డైరెక్టర్ కమతం కాటమయ్య.**





**ధర్మవరం మేజర్ న్యూస్:** కురుబల మధ్య ఐక్యతను చాటుకుని సమస్యల సాధన కోసం ఒక తాటిపైకి వచ్చినప్పుడే ఆ సమస్యలు పరిష్కారానికి మార్గం దొరుకుతుందని ఏపీ విత్తనాభివృద్ధి సంస్థ రాష్ట్ర డైరెక్టర్ కమథం కాటమయ్య పేర్కొన్నారు.పట్టణంలోని కళాజ్యోతి సర్కిల్లో శ్రీ భక్త కనకదాశు 537 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కురబ కుల యువకులు, పెద్దలు భారీ ఎత్తున హాజరయ్యారు. అంతకు మునుపు భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీ ఎర్రగుంట సర్కిల్ కురుబ కళ్యాణ మండపం నుండి ప్రారంభమై కొత్త బస్టాండు కాలేజి సర్కిల్ కళాజ్యోతి సర్కిల్ మీదుగా సాగింది. భక్త కనకదాసు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏపీ విత్తనాభివృద్ధి సంస్థ రాష్ట్ర డైరెక్టర్ కమతం కాటమయ్య, కురుబ కళ్యాణ మండపం అధ్యక్షులు మాలుగుండ్ల మల్లికార్జున, కార్యదర్శి కప్పల బలరాముడు, కోశాధికారి బండి ఉజ్జినప్ప, ఉపాధ్యక్షులు కోటి వెంకటేష్ తదితరులు మాట్లాడుతూ..కురుబ కులస్తులు ఐక్యమత్యంతో ముందుకు వెళ్లినప్పుడే సమస్యలను సాధించుకునే అవకాశం ఉందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో గిరక నారాయణస్వామి, బత్తలపల్లి ఉపసర్పంచ్ కోటి నరేష్, కోటి సురేష్, కౌన్సిలర్ కత్తే పెద్దన్న ,బీసీ సంఘం పట్టణ అధ్యక్షులు బండి వెంకటేష్, అనిల్, గవ్వల బాబు, అడ్డ మహేష్, బిల్లే శ్రీనివాసులు, పోతుకుంట రమేష్,బిల్లే యజన్న, బోలుకొండ రాజా, పూజారి నరసింహులు, ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఈశ్వరయ్య, కార్యదర్శి మల్లా కాలువ,శ్రీకాంత్, యువ నాయకులు మాలకొండ పృథ్వీరాజ్, దేవర సత్తి, నారాయణ స్వామి, నరసింహులు, కత్తే కృష్ణ ,కమతం ఈశ్వరయ్య, కోటి హర్షవర్ధన్, కప్పల అశోక్,గుంజర మహేష్ లతోపాటు వందల సంఖ్యలో పాల్గొన్నారు. అదేవిధంగా ధర్మవరం పట్టణం 31వ వార్డు సత్యసాయి నగర్ లో శ్రీ భక్త కనకదాసు జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.గిరక నాగేంద్ర ఆధ్వర్యంలో కురుబ కులస్తులందరూ కలిసి బైక్ ర్యాలీ నిర్వహించి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీలకతీతంగా కురుబ కులస్తులందరూ పాల్గొన్నారు.

# భగవంతుని సైతం మెప్పించిన భక్తుడు కనకదాసు

**-ఘనంగా జయంతి వేడుకలు**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** భగవంతుని సైతం మెప్పించిన మహా భక్తుడు, వాగ్గేయకారుడు, శ్రీ మహా భక్త కనకదాసు పాలువురు కురబా సోదరులు కొనియాడారు. 537వ జయంతి ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగ గా ప్రకటించిన సందర్భంగా రాష్ట్ర స్థాయిలో కనకదాసు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించుకొనుచున్నారు. దానిలో భాగంగానే కనకదాస జయంతి వేడుకల గోరంట్ల పట్టణం కురుబలు శ్రీ మహా భక్త కనకదాసు విగ్రహానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా కుల దైవం శ్రీ మహా భక్త కనకదాసు జయంతి సందర్భంగా యావత్ రాష్ట్ర కురువ సోదర సోదరీమణుల అదృష్టం అని వారు అన్నారు. భక్త కనకదాసు శ్రీకృష్ణ భక్తుడిని, గొప్ప వాగ్గేయకారుడుని, సమాజంలో ఉన్నత, నిమ్న, కుల, అనే సంకుచితత్వాన్ని తొలగించి భక్తిమార్గం ద్వారా సంఘ సంస్కరణను తీసుకొచ్చిన దార్శనికుడ నిఅన్నారు.తమ కుల అభివృద్ధికి అందరూ తోడ్పాటునిస్తూ కలిసిమెలిసి ఉండాలని ఆకాం క్షిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవానంద, సత్య నారాయణ, వెంకటేష్, మనం రిపోర్టర్ కిష్టప్ప, గాలి నారాయణ స్వామి, శ్రీనివాసులు, మల్లి కార్జున, శ్రీనివాసులు, రాఘవేంద్ర, సురేష్, బి కే పార్థ, రాంమోహన్, సురేష్, మోహన, బెల్లం నాగరాజు, తదితర కురుబ సోదరులు పాల్గొన్నారు.

# పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలి

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** అర్హులైన పేదలకు ఇంటి స్థలాలను మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆందోళన నిర్వహించారు. సోమవారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాలస్వామి ఆధ్వర్యంలో పేదలు తహసిల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించి ధర్నా చేపట్టారు. అనంతరం డిప్యూటీ తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. సూపర్ సిక్స్ పథకాలలో పేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేసి గృహాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు బాలస్వామి మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన పేదల సొంతింటి కల నెరవేరలేదని ఏ ప్రభుత్వం వచ్చినా ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నారని నిరుపేదలకు స్థలాలు మంజూరు చేసి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూ పోరాట ఇళ్ల స్థలాల సాధన మండల కమిటీ అధ్యక్షురాలు నూర్జహాన్, కార్యదర్శి అంజనమ్మ, ఈశ్వరప్ప, కవిత, ఆంజనేయులు, గంగయ్య, కేశవ, బ్రాహ్మణపల్లి, చాకార్లపల్లి, పందిపర్తి, సోమందేపల్లికి చెందిన ఇల్లు లేని నిరుపేదలు పాల్గొన్నారు.



## ఘనంగా కనకదాసు జయంతి వేడుకలు



**రామగిరి మేజర్ న్యూస్:** మండలంలోని శేషం పల్లి గ్రామంలో సోమవారం కనక దాసు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. జయంతి సందర్భంగా కనక దాసు విగ్రహానికి పూలమా లవేసి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అలాగే మహిళలు ప్రతి ఇంటి నుంచి బోనాలతో ఊరేగింపుగా కనకదాసు విగ్రహం వద్దకు చేరి పూజలు నిర్వహించుకున్నారు.

## కాశీ విశ్వనాథ స్వామి ఆలయంలో కార్తీకమాస పూజలు



**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని కాశీ విశ్వనాథ స్వామి దేవాలయంలో కార్తిక మాసం మూడో సోమవారం ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు కైపా ద్వారకానాథ్ శర్మ కాశీ విశ్వనాధుని విగ్రహాన్ని ప్రత్యేక అలంకరింపజేశారు. ఈ సందర్భంగా అర్చకులు కైపా ద్వారకనాథ శర్మ మాట్లాడుతూ... ఆలయంలో సోమవారం తెల్లవారుజామున 4.30 గంటలకు గణపతి పూజ, గంగపూజ, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించి 8 గంటలకు మహామంగళి హారతి, అష్టోత్రం నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం సాయంత్రం 5.30 గంటలకు ప్రాకారోత్సవం, ఉంజల సేవ, మహామంగళి హారతి కార్యక్రమం నిర్వహించి భక్తులకు అణువుగా స్వాముల వారిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. స్వామివారి దర్శనార్థం వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేయడం జరిగిందని అర్చకులు పేర్కొన్నారు.

## రమణ మహర్షి ఆశ్రమంలో ఘనంగా కార్తీక దీపోత్సవం



**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని మార్కెట్ యార్డు నందు గల రమణ మహర్షి ఆశ్రమం నందు కార్తీక మూడవ శనివారాన్ని పురస్కరించుకొని రమణ మహర్షి లకు కార్తీకదీపం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు భారీగా చేరుకొని దీపోత్సవంలో పాల్గొన్నారు. వ్యవస్థాపకులు చిప్పల వెంకప్ప ఆధ్వర్యంలో ఈ కార్తీక దీపోత్సవం వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించారు. ఆశ్రమం చుట్టూ భగవాన్ రమణుల దర్శన భాగ్యం దీప రూప కాంతుల తో ప్రకాశిస్తున్న దృశ్యాన్ని భక్తులు దర్శించుకోవడం జరిగింది. ఇది ప్రోత్సవ కార్యక్రమానికి హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్తీక మాసం దృశ్య డిసెంబర్ రెండో తారీకు వరకు ఉత్సవాలు ప్రతిరోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు నిర్వహించడం జరుగుతుందని ఆశ్రమ వ్యవస్థాపకులు చిప్పల వెంకప్ప పేర్కొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు



**రొద్దం, మేజర్ న్యూస్ :** 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గ్రంథాలయ అధికారి హెచ్ నాగరాజు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, శ్రీ టీచ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సోమవారం విద్యార్థిని, విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన, పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి గ్రంథాలయ వారోత్సవాల ముగింపు రోజున బహుమతులు అందజేస్తామని గ్రంథాలయాధికారి తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయురాలు కే పద్మజ, శ్రీ టీచ్ ప్రధానోపాధ్యాయుడు ఆర్కే తిమ్మారెడ్డి, క్లర్క్ షేక్షావలి పాల్గొన్నారు.

## అయ్యప్ప భక్తుల మహా పాదయాత్ర..

**-రామగిరికి చెందిన దివ్యాంగుడు శివశంకర్ పాదయాత్రతో శబరిమలకు....**



**రామగిరి మేజర్ న్యూస్:** కేరళ రాష్ట్రంలోని అత్యంత ప్రసిద్ధి గాంచిన శబరిమల అయ్యప్పస్వామి దివ్యక్షేత్రానికి భక్తిశ్రద్ధలతో ,ఇరు ముడు లతో దేశవ్యాప్తంగా భక్తులు ప్రతి ఏడాది అయ్యప్ప స్వామి వారిని దర్శించుకుంటారు. మరికొందరు భక్తులు అయ్యప్ప స్వామి వారి మాల ధారణతో పాదయాత్రతో దర్శనానికి వెళుతుంటారు. వందల కిలోమీటర్లు కాలినడకతో వెళ్లి దివ్య దర్శనం చేసుకుంటూ ఉంటారు. పాద యాత్రరలో భగవంతుడు తమకు తోడుగా ఉంటాడని భక్తుల నమ్మకం. సత్యసాయి జిల్లా రామగిరి చెన్నె కొత్తపల్లి గ్రామాల నుండి పాదయాత్రతో కొందరు అయ్యప్ప భక్తులు శబరిమలకు బయలుదేరారు. ఈ మహా పాదయాత్రలో రామగిరి కి చెందిన శివ శంకర స్వామి దివ్యాంగుడు కావడం విశేషం. పాదయాత్రలో గురుస్వామి ఓబులేష్, నాగభూషణం ,చందు తదితర అయ్యప్ప స్వాములు పాదయాత్రతో శబరిమలకు వెళ్లారు.

# భక్త కనకదాసు జయంతి వేడుకలు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : భక్త కనకదాసు జయంతి వేడుకలను పురస్కరం చుకుని మండలంలోని నాగలాపురం పంచాయతీలో టిడిపి నాయకుడు గోవింద్ ఆధ్వర్యంలో కనకదాసు విగ్రహానికి పూలమాలవేసి, కురుబల కు శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా భక్త కనకదాసు చూపిన బాటలో, సేవా కార్యక్రమాలను సమాజానికి సేవ చేసినట్లు గోవింద్ గుర్తు చేశారు. కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, వెంకటేశులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



నల్లమాడ, మేజర్ న్యూస్: 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా సోమవారం నల్లమాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలను గ్రంథాలయ అధికారిని శకుంతల బాయి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు రోజు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. గ్రంథాలయ వారోత్సవాలు ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు హరీష్ పాఠశాల విద్యార్థి ఎంపిక



కదిరి టౌన్, మేజర్ న్యూస్: గుంటూరు జిల్లా తెనాలిలో అక్టోబర్ నెలలో 26 నుంచి 28 వరకు జరిగిన ఎస్ జి ఎఫ్ ఐ రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలలో ఉమ్మడి అనంతపురం జిల్లా తరపున ప్రతిభ కనపరిచిన హరీష్ పాఠశాల 8వ విద్యార్థి కె శైలజ కనబరిచారు. చత్తీస్ ఘడ్ రాష్ట్ర రాజధాని రాయపూర్ లో నవంబర్ 24 నుంచి 28 వరకు జరగబోవు జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలలో పాల్గొని ఉన్నట్లు హరీష్ పాఠశాల ప్రిన్సిపాల్ ఎమ్మెస్ కిరణ్ తెలిపారు. విద్యార్థిని ప్రిన్సిపాల్ ఎమ్మెస్ కిరణ్ తో పాటు పి ఈ టి ప్రసన్న కుమార్, ఖాదర్ వలి లకు అభినందనలు హర్షం వ్యక్తం చేశారు

# అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలి



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: మండల వ్యాప్తంగా అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వం మూడు సెంట్లు స్థలం మంజూరు చేయాలని సీపీఐ మండల కార్యదర్శి చలపతి నాయుడు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఆయన మాట్లాడుతూ మండలంలో అర్హులైన పేదలందరికీ, ఇంటి స్థలం ఇచ్చి ప్రభుత్వమే ఐదు లక్షలతో ఇంటి నిర్మాణం చేపట్టాలని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అర్హులైన నిరుపేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం రెవెన్యూ అధికారులకు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పూల శ్రీనివాసులు, సుధాకర, రవికుమార్, రత్నాబాయి, గంగులప్ప పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ కనకదాసు జయంతోత్సవాలు



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలం గుమ్మేపల్లి గ్రామంలో శ్రీ భక్త కనకదాస జయంతోత్సవాలను కురుబ సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. కనకదాసు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు కురుబ సంఘం నాయకులు మాట్లాడుతూ శ్రీ భక్త కనకదాస జయంతోత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం ఎంతో సంతోషకరమని తెలియజేశారు. శ్రీ భక్త కనకదాసు ప్రజలందరికీ దశ, దిశ నిర్దేశం చేశారని, అందరూ సంఘటితంగా పోరాడితే మనం ఏదైనా సాధించగలమని చెప్పి కీర్తనల ద్వారా ఊరూరా తిరిగి ప్రతి ఒక్కరినీ చైతన్యవంతం చేశారని అన్నారు. ఈ సందర్భంగా కురుబలు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.కురుబ కులంలో కనకదాసు జన్మించడం గొప్ప వరంగా తాము భావిస్తున్నామని అన్నారు.శ్రీ భక్త కనకదాసు యుగ పురుషుడని, కురుబ కులానికి వన్నెతెచ్చిన వ్యక్తి అని, ఆయన అడుగుజాడల్లో తామంతా నడిచేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కురుబసంఘం నాయకులు,పలువురు కురుబలు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల పనివేళల పెంపు ప్రయోగం ఆపండి : ఎస్టీయు

**నంబులపూలకుంట, మేజర్ న్యూస్:** ప్రభుత్వం ప్రయోగాత్మకంగా చేపట్టిన పాఠశాలల పనివేళల పెంపు నిర్ణయాన్ని పునః సమీక్షించి, ఉత్తర్వులను రద్దు చేయాలని ఎస్టీయు జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్ రెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత పాఠశాల హైస్కూల్ ప్లస్ పాఠశాల పని వేళల్లో మార్పు చేస్తూ సాయంత్రం 5 గంటల వరకు పాఠశాలలు పని వేళలను పొడిగించాలన్న ఉద్దేశంతో పైలట్ ప్రాజెక్టు కింద నెల్లూరు జిల్లా లోని ఉన్నత పాఠశాలల్లో ఈ కొత్త పని వేళలను కొనసాగించాలని నిర్ణయించారు. రాష్ట్రోపాధ్యాయ సంఘం పక్షాన తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు తెలిపారు. ఇప్పటికే పాఠశాలల్లో పలురకాల షాపులు, ఆన్లైన్ పనుల వంటి బోధనేతర పనులు, రెసిడెన్షియల్ శిక్షణ లతో ఉపాధ్యాయులు తీవ్ర మానసిక ఒత్తిడికి లోనవుతున్నారని, మొదటి దశలో బోధనకు ఆటంకం కలిగిస్తున్న యాప్ లను రద్దుచేసి ఉపాధ్యాయులను బోధనకు మాత్రమే పరిమితం చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాల పనివేళలు మార్పు అనేది విద్యార్థులు విద్య పై సంసిద్ధత, స్థానిక పరిస్థితులు, రవాణా సౌకర్యాలు, తల్లిదండ్రుల అనుమతి పై ఆధారపడి ఉంటుందని, మేధావులు, విద్యావేత్తలు, ఉపాధ్యాయ సంఘాల సలహాలు సూచనలతో పరిగణలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. తీవ్రమైన పని ఒత్తిడిలో



ఉన్న ఉపాధ్యాయులు పాఠశాల పని వేళల పెంపుపై వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రవాణా సౌకర్యం సరిగా అందుబాటులో లేని మారుమూల గ్రామీణ ప్రాంతాలలో ఈ కొత్త పని వేళల అమలు సాధ్యపడ దని తెలిపారు. జిల్లా గౌరవ అధ్యక్షులు రామాంజనేయులు యాదవ్ మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో అమలు చేయని ఈ సరికొత్త పనికి పనివేళలు మార్పు ప్రయోగం ఇక్కడ అమలు చేయడం సమంజసంగా లేదని పేర్కొన్నాడు. మానసికంగా విద్యార్థులకు, బోధన పరంగా ఉపాధ్యాయులకు తీవ్ర ఇబ్బందికరంగా ఉన్న ఈ పాఠశాల పని వేళల పెంపు నిర్ణయాన్ని పునః సమీక్షించి, ఉత్తర్వులను రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మురళి, శివయ్య, గోవర్ధన్ రెడ్డి , రహీం, వెంకటరమణారెడ్డి, రామ్మోహన్, లాలు సాబ్, షఫీ, ముమీర్ అహ్మద్, సుదర్శన్ గోపాల్, జ్యోతి, వరలక్ష్మి, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శనేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఈరన్న



అమరాపురం మండలం న్యూస్:ఆలదపల్లి గ్రామంలో జరిగిన శ్రీ శనేశ్వర స్వామి,విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం లో పాల్గొన్న మడకశిర మాజీ ఎమ్మెల్యే ఈరన్న తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు.

## అహుడా చైర్మన్ వరుణ్‌కు ఘన సన్మానం



మడకశిర, మేజర్ న్యూస్: అనంతపురం పట్టణంలోని అహుడా చైర్మన్ వరుణ్ ను పట్టణ కాపు నేత రామాంజనేయులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా తొలుతగా జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఉమ్మడి జిల్లా అహుడా చైర్మన్ వరుణ్ స్వగృహంలో ఆయన వరుణ్ కు శాలువా కప్పి, పూలమాలవేసి ఘనంగా సన్మానించారు. అనంతరం అహుడా చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టినందుకు వరుణ్ కు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

# బిజెపి నియోజకవర్గ స్థాయి కార్యకర్తల ఆత్మీయ సమావేశం



హిందూపురం మేజర్ న్యూస్: పట్టణంలోని పాండురంగ నగర్లోని కనక దాసు కళ్యాణ మంటపం నందు సోమవారం అసెంబ్లీ కన్వీనర్ ఆదర్శ్ కుమార్ నల్లపేట అధ్యక్షతన బిజెపి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీ సాధారణ సభ్యత్వ నమోదు , క్రియాశీలక సభ్యత్వం నమోదు చేసుకొనుటకు అర్హత సాధించడానికి అవసరమైన సాధారణ సభ్యులను పార్టీలో చేర్పించడానికి నాయకులు అందరూ కలసి కట్టుగా కృషి చేయాలని అసెంబ్లీలోని అన్ని గ్రామాలలో పోలింగ్ బూతు స్థాయి వరకు పార్టీలో సభ్యులుగా చేర్పాలని తద్వారా పార్టీయొక్క విస్తరణకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా ఇన్చార్జి పి డి పార్థసారథి , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్ రెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్ , కిసాన్ మోర్చా జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు వరప్రసాద్, రాష్ట్ర నాయకులు కె.వి చలపతి, జిల్లా కార్యదర్శి తిరుమలేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు టీ కే బాబు , మాజీ పట్టణ అధ్యక్షులు శంకర్, లేపాక్షి మండల మాజీ అధ్యక్షులు బద్రి, పట్టణ ప్రధాన కార్యదర్శి సునీల్, లక్ష్మీనారాయణ, క్రిష్టప్ప, ఉదయ్, సునీల్, మారుతి, పాత లింగప్ప, మూర్తి, గోవిందు, ఫణి, శేఖర్, నరేష్, శ్రీనివాసులు, లచ్చి, నాగరాజు, రవిశంకర్, అవులప్ప, లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు, వెంకట్, హసీనా తదితర మండలాల సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గొర్రె పిల్లల మందపై అడవి జంతువుల దాడి..55 గొర్రె పిల్లలు మృతి

## – గొర్రెల కాపరులకు తీవ్ర విషాదం

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలంలో గొర్రె పిల్లల మందపై అడవి జంతువులు దాడి చేసి 55 గొర్రె పిల్లను చంపి వేసిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. గొర్రెల కాపరుల వివరాల మేరకు శింగనమల గ్రామానికి చెందిన నాగలాపురం రాఘవకు చెందిన 35 గొర్రె పిల్లలు,ఎరుకల నాగరాజుకు చెందిన 20 గొర్రెపిల్లల మందపై గుర్తు తెలియని అడవి జంతువులు దాడిచేసి చంపివేశాయని కాపర్లు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాకరేవు గుట్ట సమీపంలోని దోబీ ఘాటు వద్ద గొర్రెల మందను ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు.సోమవారం గొర్రెపిల్లలను జాలరీలో వదిలిపెట్టి గొర్రెలను మేపుకోవడానికి తీసుకెళ్ళామని తెలియజేశారు. సాయంకాలం కొంతమంది గొర్రెలకాపరులు వచ్చి చూడగా అడవి జంతువులు గొర్రె పిల్లలపై దాడి చేసి 55 గొర్రెపిల్లలను చంపి వేసినట్లు గొర్రెల కాపరులు ఆందోళన వ్యక్తం



చేశారు. దీంతో దాదాపు మాకు లక్ష నుంచి రెండు లక్షల మేర 2లక్షల రూపాయల మేర నష్టం వాటిల్లినట్లు వారు ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు,అటవీశాఖ అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

# విద్యార్థులు గ్రంథాలయాలను వినియోగించుకోవాలి

**అనంతపురం, మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్ర గ్రంథాలయం అనంతపురంలో సోమవారం57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా 5వ రోజు సంస్థ కార్యదర్శి రమ అధ్యక్షతన గ్రంథాలయాల అభివృద్ధి-డిజిటల్ గ్రంథాలయాలు అనే అంశం మీద కార్యక్రమం నిర్వహించారు. ఇందులో ముఖ్య అతిథులుగా గురుస్వామి శెట్టి డిపిఆర్ఓ ఆంజనేయులు డిడి అడల్ట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఎస్ అబ్దుల్ రసూల్, డాక్టర్ ఏ రజిత, ఏడి పురావస్తు శాఖ డాక్టర్ రమేష్ నారాయణ, రిటైర్డ్ ప్రిన్సిపల్ ఎస్ ఎస్‌బిఎన్ పాల్గొన్నారు. ఆంజనేయులు మాట్లాడుతూ గ్రంథాలయాలను విద్యార్థులు వినియోగించుకుని జ్ఞానాభివృద్ధి చేసుకోవాలన్నారు. డిజిటల్ లైబ్రరీ పుస్తకం విలువ ఎప్పటికీ తగ్గదు అన్నారు. అలాగే గ్రంథాలయాలను వినియోగించుకుని







ఈరోజు ఈ స్థాయిలో మేము ఉన్నాము అన్నారు. పురావస్తు శాఖ ఏడ రజిత మాట్లాడుతూ పిల్లలను సెల్ ఫోన్ వాడకం తగ్గించి పుస్తక పఠనం పెంచుకోవాలని పిల్లలకు తల్లిదండ్రులు గ్రంథాలయాలను సందర్శించి వాటి విలువను వివరించారు. జిల్లా గ్రంథాల సంస్థ కార్యదర్శి రమ మాట్లాడుతూ గ్రంథాలయాల విశిష్టత, గ్రంథాలయాల నిబంధనలు గ్రంథాలయం లో గల పుస్తకముల గురించి వివరించి చెప్పారు. వృద్ధులకు కావలసిన రామాయణం భాగవతంకు సంబంధించిన పుస్తకాలు పిల్లలకు సంబంధించిన పుస్తకాలు ఉన్నాయి వీటన్నిటిని చదవాల్సిందిగా కోరారు అలాగే డిపాజిట్ చేసి ఇంటికి పుస్తకాలు అరువుగా తీసుకుని పోవు అవకాశం కూడా ఉందన్నారు. ఈ పుస్తక భాండాగారంను జ్ఞాన బాండాగరాన్ని వినియోగించుకొని పిల్లలు వారి కలలను నెరవేర్చుకోవాలన్నారు. తదుపరి విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రేక్షకులను అలరించారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లా
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

# చెరువు మరువ వద్ద ఏడిన గండి

**– తక్షణమే అధికారులను అప్రమత్తం చేసి గండిని పూడిపించిన మండల కన్వీనర్ కొండయ్య, స్థానిక సర్పంచ్ సిద్ధారెడ్డి**

**గాండ్లపెంట,మేజర్ న్యూస్:** మండలంలోని తూ పల్లి పంచాయతీ నందు మడుగువారి గొంది చెరువు మరువ వద్ద సోమవారం గండి పడటంతో నీరు వృధా అవుతోందని స్థానికులు మండల కన్వీనర్ కొండయ్య, స్థానిక సర్పంచ్ సిద్ధార్థ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. తక్షణం స్పందించిన నాయకులు మండల అధికారులను వెంటనే అప్రమత్తం చేశారు. సమాచారం అందుకున్న మండల తహశీల్దార్ బి.బాబు రావు, మండల కన్వీనర్ కొండ య్య ,స్థానిక సర్పంచ్ సిద్ధారెడ్డి ఆధ్వర్యంలో సంఘటన స్థలానికి చేరుకొని యుద్ధ ప్రాతిపదికన ఏర్పడిన గండిని యంత్రాల సహాయంతో పూడి పించి,నీరు వృధా కాకుండా చర్యలు తీసుకున్నారు. తెదేపా మండల కన్వీనర్ సీఎం కొండయ్య, స్థానిక సర్పంచ్ సిద్ధార్థ రెడ్డి, నాయకులు దగ్గరుండి ఏర్పడినటువంటి గండిని పూడ్చే వరకు అక్కడే ఉండి పూర్తిస్థాయిలో పనులను



పర్యవేక్షించారు. నీరు వృధా కాకుండా గండి పడిన స్వల్ప కాలంలోనే హుటాహుటిన అక్కడికి చేరుకొని, ప్రత్యేక చొరవ చూపి గండిని పూడిపించి నందుకు తూ పల్లి పంచాయతీ ప్రజలు మండల కన్వీనర్ సీఎం కొండయ్య, స్థానిక సర్పంచ్ సిద్ధార్థ రెడ్డి, అధికారులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ అరుణ కుమారి, వీఆర్వో అమీనుల్లా,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కొత్తచెరువు, కళ్యాణదుర్గం,
కంబదూరు, బ్రహ్మసముద్రం, గుంతకల్లు
రూరల్, విడపనకల్లు, వజ్రకరూరు,
అమరాపురం, గుడిబండ,
రాయదుర్గం రూరల్, బొమ్మనహాల్,
గుమ్మగట్ట, నార్పల, పెనుకొండ ఇన్ చార్జ్,
పెనుకొండ టౌన్, పెనుకొండ రూరల్,
చెన్నెకొత్తపల్లి,

# జేఎన్టీయూలో ఘనంగా భక్త కనకదాసు జయంతి వేడుకలు..

**– పూలమాలలు వేసి నివాళులర్పించిన ఉపకులపతి ఆచార్య హెచ్ సుదర్శన్ రావు**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం పరిపాలన భవనంలో సోమవారం భక్త కనకదాసు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన్ రావు కనకదాసు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. భక్త కనకదాసు విశిష్టతను ఆయన చక్కగా వివరించారు. అనంతరం జెఎన్టియుఏ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఆచార్య పి చెన్నారెడ్డి ఆధ్వర్యంలో జయంతి వేడుకలను నిర్వహించారు.

కార్యక్రమంలో ఉపకులపతి ఓ ఎస్ డి ఆచార్య ఎన్. దేవన్న, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.



కృష్ణయ్య, యూనివర్సిటీ డైరెక్టర్లు ఆచార్య పి.ఆర్. భానుమూర్తి, ఆచార్య పి. సుజాత, ఆచార్య నాగ ప్రసాద్ నాయుడు, ఆచార్య పద్మ సువర్ణ, ఆచార్య ఎస్.వి. సత్యనారాయణ, ఆచార్య ఈశ్వర్ రెడ్డి, ఆచార్య సురేష్ బాబు గారు, ఆచార్య వైశాలి ఘోర్పడే, ఆచార్య ప్రశాంతి, ఆచార్య కిరణ్మయి, ఆచార్య దుర్గా ప్రసాద్, ఎ.పి. శివ కుమార్, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ ఎం. అంకారావు, డాక్టర్ కళ్యాణి రాధ, డాక్టర్ రాజశేఖర్, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. చెన్నా రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. వసుంధర, ఆచార్య ఎన్. విశాలి, ఆచార్య చంద్ర మోహన్ రెడ్డి, డాక్టర్ రామ శేఖర్ రెడ్డి, డాక్టర్ జితేంద్ర గౌడ, ,ఫైనాన్స్ ఆఫీసర్ శిరాజుద్దీన్, డి ఆర్ లు ఏ ఆర్ లు, భోధన భోధనేతర సిబ్బంది, ఎం.డి. నాగభూ షణం మాజీ నాన్ టీచింగ్ స్టాఫ్ ఔట్సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



# అహుడ చైర్మన్ టిసి వరుణ్‌కు శుభాకాంక్షలు తెలిపిన వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం హిందూపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ గా నియమితులైన జనసేన జిల్లా అధ్యక్షులు టి సి వరుణ్ ను రాష్ట్ర బోయ వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ అంకె ఈశ్వరయ్య, ఆయన సతీమణి జనసేన మహిళ నాయకురాలు శశిరేఖ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. టి సి వరుణ్ స్వగృహంలో ఆయనకు పుష్పగుచ్చం అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఇలాంటి ఉన్నత పదవులు మరిన్ని అధిరోహించాలని ఈశ్వరయ్య ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆ ఐదు గ్రామాలకు తాగు, సాగు నీరివ్వండి

**-అనంతపురం జిల్లా కలెక్టర్ కు పరిటాల శ్రీరామ్ విజ్ఞప్తి**
**-సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్**



**ధర్మవరం మేజర్ న్యూస్:** పులివెందుల బ్రాంచి కెనాల్ కు నీరు విడుదల చేయకపోవడం వలన ఐదు గ్రామాల ప్రజలు, రైతులు తీవ్రమైన తాగు, సాగు నీటి సమస్యను ఎదుర్కొంటున్నారని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ఇదే అంశం పై అనంతపురం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. సోమవారం పరిటాల శ్రీరామ్ తాడిమర్రి మండలం కునుకుంట్ల గ్రామస్థులతో కలసి కలెక్టరేట్ కు వెళ్లారు. అక్కడ కలెక్టర్ ని కలిసి నీటి సమస్య గురించి వివరించారు. హెచ్చెల్సీ కాలువకు అనుబంధంగా ఉన్న పులివెందుల బ్రాంచి కెనాల్ కు గత కొన్ని సంవత్సరాలుగా నీరు రాక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎంపీఆర్ డ్యాం సౌత్ కెనాల్ మీదుగా ఉన్న తుంపెర డీప్‌కట్ సమీపంలో పులివెందుల బ్రాంచ్ కెనాల్‌కు ఆఫ్‌టేక్ పాయింట్ ఉందన్నారు. డీప్‌కట్‌లో 6కి.మీ నడిచిన తర్వాత కాలువ నదిలో కలుస్తుందన్నారు. చివరకు పులివెందుల బ్రాంచ్ కెనాల్ కింద ఆయకట్టు వలన ప్రయోజనం ఉంటుందని.. పీబీసీకి నీరు అందినప్పుడల్లా డీప్‌కట్ ప్రాంత రైతులు బోరుబావుల సాయంతో ఆయకట్టును సాగు చేస్తున్నారన్నారు. కానీ గండికోట – చిత్రావతి లిఫ్ట్ స్కీమ్ ప్రారంభించిన తర్వాత 2018 నుండి హెచ్ఎల్‌సి సిస్టమ్ నుండి పిబిసికి నీటిని పూర్తి సామర్థ్యంతో విడుదల చేయడం లేదన్నారు. ఐడిసి స్కీమ్‌లకు మాత్రమే మైనర్ డిశ్చార్జెస్‌తో నీటిని విడుదల చేస్తున్నారని.. దీని వలన రైతులకు సరిపడా నీరు అందక ఇబ్బందులు పడుతున్నారన్నారు. తాడిమర్రి మండలం రామాపురం, కునుకుంట్ల, చిలకొండయ్య పల్లి, నార్పల మండలం గుగూడు, ముచుకుంటపల్లి గ్రామస్తులు నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నారన్నారు. రైతుల అవసరాలను తీర్చడానికి ఎర్త్‌వైల్ పిబిసి కెనాల్ నుండి తగినంత ఎక్కువ నీటిని కేటాయించాలని శ్రీరామ్ కలెక్టర్ ను కోరారు. దీనిపై కలెక్టర్ వినోద్ కుమార్ సానుకూలంగా స్పందించారు. ప్రస్తుతం అక్కడున్న పరిస్థితుల పై ఇరిగేషన్ అధికారుల ద్వారా సమాచారం తీసుకుంటామన్నారు. ఉన్నత స్థాయిలో చర్చించిన తర్వాత ఈ ఐదు గ్రామాలకు నీరందే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు.

# పేదలందరికీ నివాస స్థలాలు ఇవ్వాలి

**- పేదలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు**
**- ధనికులపై ప్రేమ చూపిస్తున్నారు**
**- అధికారులపై మండిపడ్డ సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్**




**బత్తలపల్లి మేజర్ న్యూస్ :** బత్తలపల్లి లో అధికారులు ధనికులతో లాలూచీపడి పేదలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని శ్రీ సత్యసాయి జిల్లా సీపీఐ కార్యదర్శి మీసాల వేమయ్య యాదవ్ పేర్కొన్నారు. సోమవారం బత్తలపల్లిలో రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కమతం కాటమయ్య, ధర్మవరం నియోజకవర్గం సీపీఐ కార్యదర్శి ముసుగు మధు అధ్యక్షతన వేలాది మంది లబ్ధిదారులతో కలిసి సీపీఐ కార్యాలయం నుంచి ప్రదర్శనగా వెళ్లి తహసిల్దార్ కార్యాలయం ముందర నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజలతో ఏడుసార్లు ఓట్లు వేయించుకొని మోసం చేసిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 70 వేల ఇల్లు ఇస్తామని కేవలం 25 వేలు మాత్రమే ఇవ్వడం ఎంతవరకు సబమన్నారు. పేదలపై వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే కేవలం 11 సీట్లకే పరిమితమైందన్నారు. నాడు ప్రతిపక్షంలో ఉన్న తెదేపా, భాజపా, జనసేన పార్టీ నాయకులు గతంలో పేదలందరికీ హామీ ఇచ్చారన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంగా ఏర్పడిందని నాడు హామీ ఇచ్చిన విధంగా నేడు వెంటనే ఈ పనులు చేసి చూపాలన్నారు. తన ప్రాంతాలలో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు వెంటనే మంజూరు చేసి పేదలకు నియామక పత్రాలు అందించాలని డిమాండ్ చేశారు.

**సూట్ కేసులు మార్చుకుంటున్న అధికారులు**

-బత్తలపల్లిలో నిడుమామిడి మఠానికి చెందిన 401సర్వే నంబర్ లో 19-86 ఎకరాల సిపిఐ భూ పోరాట కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. కానీ అధికారులు గతంలో ఉన్న ప్రభుత్వ పెద్దలతో సూట్ కేసులు మార్చుకొని వారిపై 1-బిలు పేర్లు చేర్చి పేదల కడుపు కొట్టాలని చూశారన్నారు. గతంలో ఉద్యమాలు చేసి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లగా తహసిల్దార్ ను సస్పెండ్ కూడా చేశారన్నారు కానీ ఇప్పటికైనా అధికారుల్లో మార్పు వచ్చి వెంటనే ఆ భూమిలో పేదలకు పట్టాలు పంపిణీ చేయాలన్నారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రికి ఈ సమస్యను తీసుకెళ్లగా వెంటనే జిల్లా కలెక్టర్ తో మాట్లాడి సమస్యకు హామీ ఇచ్చారన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు వీటిపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కార్యాలయం ముందు రా నిరసన తెలియజేస్తామని హెచ్చరించారు. చేతి వృత్తుల సంఘం రాష్ట్ర కార్యదర్శి జింకా చలపతి, ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాటమయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కుల్లాయప్ప చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకట్ నారాయణ, ధర్మవరం పట్టణ కార్యదర్శి రవి, భూ పోరాట కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## నేడు ఉచిత

# గుండె వైద్య శిబిరాన్ని వినియోగించుకోండి

**- డాక్టర్ రామ్మోహన్ చౌదరి**



**రామగిరి మేజర్ న్యూస్ :** ఉచిత గుండె వైద్య శిబిరాన్ని ప్రజలు వినియోగించుకోవాలని డాక్టర్ రామ్మోహన్ చౌదరి పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ పరిటాల శ్రీరామ్ మరియు సిద్ధార్థ ఆధ్వర్యంలో నేడు నసనకోటలో నిర్వహించబోయే ఉచిత గుండె వైద్య శిబిరాన్ని ప్రజలు వినియోగించుకోవాలని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. మార్క్ సూపర్ స్పెషాలిటీ గుండె ఆసుపత్రి వారిచే ఈ ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని మా హాస్పిటల్ నందు ఎన్టీఆర్ వైద్య సేవ సదుపాయం కూడా అందుబాటులో ఉంది అని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. గుండె నొప్పి, గుండె దడ, ఆయాసం ,కళ్ళు తిరగడం ,గుండెలో మంట రావడం ఇలాంటి సమస్యలతో బాధపడుతున్న వారు కూడా ఈ ఉచిత గుండె వైద్య శిబిరంలో పాల్గొనవచ్చని ఆయన తెలిపారు. పైన తెలియజేసిన పరీక్షలు మెడికల్ క్యాంపులో మాత్రమే జరుగుతాయని ఈ క్యాంపు మండల కన్వీనర్ సుధాకర్, ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్, టిడిపి సీనియర్ నాయకుడు రామ్మూర్తి నాయుడు, తెలుగు యువత అధ్యక్షుడు ఎల్ శ్రీధర్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించబడతాయని ఆయన తెలిపారు.

# పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఆదుకోవాలి – సిపిఐ



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** భారత్ కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర పిలుపు మేరకు గోరంట్ల మండలంలో నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇండ్లను కట్టించి నిరుపేదలను ఆదుకోవాలని గోరంట్ల మండల ఎమ్మార్వోకి వినతిపత్రం ఇవ్వడం జరిగినది. గత 5సంవత్సరాల నుండి ఎమ్మార్వో ఆఫీస్ చుట్టూ తిరిగి కార్మికులకు కర్షకులకు పేద ప్రజలకు న్యాయం జరగలేదు. ఇకనైనా పేదల పక్షాన మండలాధికారులు ఆలోచించి పేదలకు న్యాయం చేయవలసిందిగా భారత్ కమ్యూనిస్టు పార్టీ సిపిఐ డిమాండ్ చేస్తుంది. గోరంట్ల మండల ఎమ్మార్వో మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి ప్రజల పక్షాన ఇండ్లు జాగాలుకు పోరాటం చేయడం అనేది భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మంచిదే పేదల పక్షాన మండల అధికారిగా న్యాయం చేస్తానని చెప్పడం జరిగినది. ఇందులో పాల్గొన్న సభ్యులు మండల కార్యదర్శి సుధాకర్, సహాయ కార్యదర్శిలు సురేష్ బాబు, సి వెంకటేష్, వ్యవసాయ కార్మిక జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, కౌన్సిల్ సభ్యులు రామకృష్ణ, మహేష్, కృష్ణప్ప, వి బాబు, శంకర, మల్లికార్జున, బి చంద్ర, సి శ్రీనివాసులు, పురుషోత్త, కే శ్రీనివాసులు, శివశంకర్, రామచంద్ర, మునేంద్ర, గంగాదేవి రేఖ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ స్టేట్ ఖాదీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



**యాడికి, మేజర్ న్యూస్ :** ఏపీ స్టేట్ ఖాదీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో యాడికి మండల కేంద్రంలోని చేనేత కుటుంబానికి చెందిన గుండా నాగరాజు కుటుంబం అనారోగ్యంతో బాధపడుతున్నారన్న విషయాన్ని తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖాదీ సంస్థల సమాఖ్య సెక్రటరీ గుండా నారాయణస్వామి తమ ఫెడరేషన్ ప్రెసిడెంట్ ఈ రఘునాథ్ మరియు కమిటీ సభ్యుల సహకారంతో ఆ కుటుంబానికి కెవిఐసి విజయవాడ అసిస్టెంట్ డైరెక్టర్ మూర్తి చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో ఖాదీ సంస్థ సెక్రటరీలు లింగం చంద్రశేఖర్, మురళి, గుండా ఓబులేష్, చింతా తిరుమలేష్, కుండా లక్ష్మీనారాయణ, గుద్దిటి రామప్ప, గుద్దిటి శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల

# హక్కుల వారోత్సవాలు




**రొద్దం, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో స్థానిక కస్తుర్బా గాంధీ బాలికా విద్యాలయంలో ఆర్.డి.టి మరియు మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం బాలల హక్కుల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి విద్యార్థినీలు మానవహారంగా ఏర్పడి బాలల హక్కుల పరిరక్షణ అందరి భాద్యత అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెనుకొండ ప్రాజెక్ట్ మహిళా శిశు అభివృద్ధి అధికారిని డాక్టర్ శాంతలక్ష్మి, ఆర్డిటి మహిళా విభాగం టీం లీడర్ ఆదినారాయణ, తహసిల్దార్ నాగేంద్ర,మండల అభివృద్ధి అధికారి రాంకుమార్, ఎస్ ఐ నరేంద్ర, మండల వైద్యాధికారి సోమశేఖర్ మరియు విద్యా కమిటి అధ్యక్షులు క్రిష్టప్ప హాజరయ్యారు. వక్తులు మాట్లాడుతూ బాలలు మన జాతీయ సంపద వారిని కాపాడవలసిన భాద్యత ప్రతి ఒక్కరిది అలాగే బాలలు కుడా తమ హక్కులను మరియు భాధ్యతలను తెలుసుకొని నేటి బాలలే రేపటి పౌరులు గా భవిషత్తు లో ప్రతి ఒక్కరు అత్యన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. రొద్దం మండలాన్ని బాల్య వివాహాలు లేని మండలముగా తయారు చేయడానికి ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని కోరారు. అమ్మాయిలు అవకాశాలను అందిపుచ్చుకోవాలని అలాగే ప్రస్తుత సమాజంలో ఎదురైయ్యే సమస్యల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. తల్లిదండ్రులు చిన్న వయసులో వివాహాలు చేయడం వల్ల అమ్మాయిలు మానశిక, శారీరక ఒత్తిడికి గురి కావడం, ప్రసవ సమయంలో తల్లి బిడ్డ ప్రాణాలు కోల్పోతారని తెలియజేశారు అలా కాకుండా బాల్య వివాహం చేయాలని చూస్తే బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం బాల్య వివాహం చేసుకున్న, నిర్వహించిన,సహకరించిన, రెండు సంవత్సరాలు జైలు శిక్ష లేదా లక్ష రూపాయలు జరిమానా లేదా రెండు విదింప బడతాయని లైంగిక నేరాలనుండి బాలలకు రక్షణ చట్టం, 2012 కుడా వర్తిస్తుందని తెలిపారు. ఎక్కడైనా బాల్య వివాహాలు చేయాలని ప్రయత్నిస్తుంటే వెంటనే టోల్ ఫ్రీ నంబర్లు 1098 మరియు 100లకు సమాచారం అందిస్తే తగిన చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఆర్‌డిటి సంస్థ ప్రభుత్వ శాఖల సమన్వయంతో ప్రతి సంవత్సరం నవంబరు మాసంలో 14వ తేది నుండి 20వ తేది వరకు బాలల హక్కుల వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం చిత్రలేఖనం, వ్యాసరచన, ఉపన్యాసం పోటిలలో గెలుపొందిన చిన్నారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కస్తుర్బా గాంధీ బాలికల విద్యాలయం ఇంచార్జి ప్రిన్సిపాల్ సుశీలమ్మ,, ఆర్.డి.టి కౌన్సిలర్ నాగలక్ష్మి, సి ఓ రామాంజినేయులు, ఐ సి డి ఎస్ సూపర్వైజర్ అనురాధ, సుజాతమ్మ, వైద్య సిబ్బంది గిరీనాథ్, న్యాయ విద్యార్థి ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భక్త కనకదాసు జయంతి వేడుకలు..

**- హాజరైన కురుబ కులస్తులు, అభిమానులు**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** తన కీర్తనల ద్వారా కుల వ్యవస్థకు వ్యతిరేకంగా సమాజాన్ని జీవితం చేసిన గొప్ప కవి భక్త కనకదాసు అని కురువ సంఘం నాయకులు పేర్కొన్నారు. సోమవారం అనంతపూర్ లో జరిగే భక్త కనకదాసు జయంతి వేడుకలకు సోమందేపల్లి మండల వ్యాప్తంగా గ్రామ గ్రామం నుండి కురుబ కులస్తులు అభిమానులు పెద్ద ఎత్తున బస్సులు, తవేరాలు, క్రూజర్లు, కార్లలో పెద్ద ఎత్తున బయలుదేరి అనంతపురంలో గుత్తి రోడ్డు కేటీఆర్ కన్వెన్షన్ హాల్ లో జరుగు కనకదాసు జయంతికి వెళుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషదాయకమని ఆనంద ఉత్సాహాన్ని వ్యక్తపరిచారు. జిల్లాలో ఎక్కువ శాతం కురుబ కులస్తుల ఉన్నావని ప్రభుత్వం రాజకీయంగా, ఆర్థికంగా, విద్యాపరంగా, సామాజికంగా, అభివృద్ధి కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో మండలానికి ఒక కమ్యూనిటీ భవనం ఏర్పాటు చేయాలని కోరారు. తమను అభివృద్ధి పథంలో తీసుకువెళ్లిన ప్రభుత్వాన్ని గుర్తించుకొని ముందుకు సాగుతామని వివరించారు. రాష్ట్ర మంత్రి సవితమ్మ ఈ కార్యక్రమాలు విజయవంతానికి ప్రత్యేక దృష్టి సారించి జన సమీకరణను ఏర్పాటు చేశారు. ప్రతి గ్రామం నుండి రానుపోను వాహనాలను సమకూర్చినట్లు సమాచారం ఈ సమావేశాలకు బయలుదేరిన మండల కన్వీనర్ సిద్ధలింగప్ప, చల్లపల్లి రామకృష్ణ, చాకర్లపల్లి శ్రీరాములు, కొత్తపల్లి గంగాధర్, కొంతటిపల్లి అంజనప్ప, సోమందేపల్లి కురుబ సంగం అధ్యక్షులు గోరంట్ల శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు నారాయణ, సెక్రెటరీ మారుతి, జాయింట్ సెక్రెటరీ శివయ్య, కొత్తపల్లి శ్రీధర్, ఆంజనేయులు, హరివప్ప తదితరులు పెద్ద ఎత్తున వెళ్లారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు సన్మానం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న గోరంట్ల ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల ప్రిన్సిపాల్ విజయ కుమార్ ని గోరంట్ల మండల వాల్మీకి ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సూర్యనారాయణ, రామాంజనేయులు, రామకృష్ణ, కృష్ణప్ప, శంకర్, నరసింహులు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్‌కు అభినందనలు



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల తెలుగుదేశంపార్టీ నాయకుడు డీ.వీ ఆంజనేయులుని రాష్ట్ర ప్రభుత్వం వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమించినందుకు తదితరుల నుండి అభినందనలు వెల్లువ లభించింది. సోమవారం నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో తెదేపా ముఖ్య నాయకులు శాలువాలతో పూలమాలలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ కి కృతజ్ఞతలు తెలియజేసి వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డివి ఆంజనేయులుకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ జడ్పిటిసి వెంకటరమణ, పరిగి మాజీ జడ్పీటీసీ సూర్యనారాయణ, నాగులూరు నారాయణ, స్వామి, సీనియర్ నాయకులు మాధవనాయుడు, గుట్టూరు మాజీ సర్పంచ్ సూర్యనారాయణ, విట్టపల్లి సర్పంచ్ నాగరాజు, మాగేచెరువు సర్పంచ్ నరసింహులు, పైడేటి మాజీ ఎంపీటీసీ మూర్తి, ఐటీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి మంజునాథ్, పరిగి నాగభూషనా, చంద్ర, తదితర నాయకులు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# సామాజిక సేవలో క్యాలిఫోర్నియా విద్యార్థులు

**విద్యార్థుల నైపుణ్యాలకు క్రీడా పరికరాలు పంపిణీ**




**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** సామాజిక సేవ చేయాలని నథన్ రెడ్డి విదేశాల్లో ఉంటూ భారత దేశం రుణం తీర్చుకోవాలనుకున్నాడు. క్యాలిఫోర్నియాలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న నథన్ రెడ్డి తన తండ్రి నవీన్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తున్నాడు. అదే విధంగా క్లాత్ ఫర్ కేర్ అనే సంస్థను స్థాపించి దీని ద్వారా పేద విద్యార్థులకు చేయూతనిస్తున్నారు. దీంతో నథన్ రెడ్డి అల్లిపేట, శిరిష్ గోయల్ లు చిన్న వయసులోనే సమాజ సేవ చేయాలని భారత దేశంలోని ఆంధ్రప్రదేశ్ ను ఎంచుకున్నారు. తమ తాతల గ్రామమైన శ్రీ సత్యసాయి జిల్లా సోమందేపల్లి మండలంలోని చల్లాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు క్రీడా పరికరాలు అందించేందుకు తమ వంతు కృషి చేశారు. దీంతో సోమవారం పాఠశాలలోని 9, 10వ తరగతుల విద్యార్థులకు క్రికెట్, వాలీబాల్ కు సంబందించిన క్రీడా పరికరాలు, క్లాత్ ఫర్ కేర్ ద్వారా స్పోర్ట్స్ డ్రస్, బూట్లు తదితర క్రీడా సామాగ్రి విద్యార్థులకు తన తాత భాస్కర్ రెడ్డి, పెద్దనాన్న నరసింహారెడ్డి ద్వారా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు గ్రామీణ ప్రాంతాల పేదవారు అని వీరిలో దాగి ఉన్న ప్రతిభను బయటకు తీసి క్రీడా బలం ప్రపంచానికి చూపించాలనే దృక్పతంతో ఈ పాఠశాలను నథన్ రెడ్డి అల్లిపేట, శిరిష్ గోయల్ లు ఎంచుకున్నారని తెలిపారు. ప్రస్తుతం క్యాలిఫోర్నియా లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న నథన్ రెడ్డి అల్లిపేట లక్ష్యం ఎంబిబియస్ చేసి మంచి డాక్టర్ అవ్వాలని తన జీవిత కాలం అంతా తన మాతృ భూమి అయిన భారతదేశంకు ఏదో ఒక రూపంలో సేవ చేయడమే అని అన్నారు. క్రీడల్లో రాణించి గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు వెళ్ళి,తమ గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. చల్లాపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు క్రీడా సామాగ్రిని అందించారు. నథన్ రెడ్డీ అల్లిపేట, శిరిష్ గోయల్ లకు పాఠశాల నుంచి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### లేపాక్షిలో విద్యార్థుల కోసం

## ప్రత్యేకంగా ఆధార్ సెంటర్ ప్రారంభం

**లేపాక్షి, మేజర్ న్యూస్ :**

లేపాక్షి మండల కేంద్రంలో అపార్ ఐడి కోసం విద్యార్థి విద్యార్థినిలు ఇబ్బంది పడకుండా వారికి ప్రత్యేకంగా ఆధార్ సెంటర్ ని ఏర్పాటు చేయడం జరిగింది. స్థానిక ఎన్ఎస్ఆర్‌జెడ్‌పిటిహెచ్ఎస్ పాఠశాలలో అపార్ ఐడి కోసం 19 నుండి 22 వరకు 4 రోజులు పాటు జరుగుతుందని ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పెండింగ్ లో ఉన్న విద్యార్థులందరికి మీయొక్క అప్డేట్ చేసుకోవాలని ఎంఈఓ నాగరాజు నాయక్, కుళ్లాయప్ప ప్రకటనలో తెలిపారు.

# పాఠశాల పని వేళల పెంపును తక్షణమే ఉపసంహరించుకోవాలి

**-ఏపీటీఎఫ్ డిమాండ్**




**తాడిపత్రి మేజర్ న్యూస్ :**పాఠశాల పని వేళల పెంపును తక్షణమే ఉపసంహరించుకోవాలి ఏపీటీఎఫ్ డిమాండ్ చేసింది.ఏపీటీఎఫ్ తాడిపత్రి జోనల్ సమావేశం సోమవారం జిల్లా కార్యదర్శి శ్రీ డేనియల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పూర్వ అధ్యక్షులు శ్రీ ఎం రఘురాం రెడ్డి, పూర్వ రాష్ట్ర కార్యదర్శి శ్రీ నరసింహులు, జిల్లా అధ్యక్షులు రాయల వెంకటేష్, ప్రధాన కార్యదర్శి సయ్యద్ సిరాజుద్దీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల పని వేళలను సాయంత్రం ఐదు గంటల వరకు పెంచడాన్ని ఏపిటిఎఫ్ అనంతపురం జిల్లా శాఖ తీవ్రంగా ఖండిస్తుంది గ్రామీణ ప్రాంతాల్లో నుండి విద్యార్థులు దాదాపు 5 నుంచి 10 కిలోమీటర్లు కాలినడకన లేదా ఆటో, బస్సు తదితర రవాణా ద్వారా తమ గ్రామాలకు చేరుకోవాల్సి ఉంటుంది.సాయంత్రం ఐదు గంటలకు పాఠశాల వదిలితే ఆ సమయంలో ఉండే బస్సులు ఆటోలు కూడా వెళ్ళిపోయి ఉంటాయి ముఖ్యంగా ఉన్నత పాఠశాలల బాలికలు వారి గ్రామాలకు చేరుకునే సమయంలో అనేక ఇబ్బందులు ప్రమాదాలు ఎదుర్కోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది.ఈ సమయం పెంచడం వల్ల పొందే లాభం కన్నా నష్టాలు ఎక్కువగా ఉంటాయి అని దేశంలో అనేక రాష్ట్రాలు ముఖ్యంగా అక్షరాస్యత ఆదర్శంగా ఉండే కేరళ రాష్ట్రంలో కూడా మూడున్నర గంటల వరకే పాఠశాల నిర్వహిస్తున్నారు.అలాంటిది దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో ఈ పాఠశాల సమయాలను పెంచడం తీవ్ర అభ్యంతరకరమని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాయల్ వెంకటేష్ సయ్యద్ సిరాజుద్దీన్ ఖండించారు. రాష్ట్ర పూర్వ అధ్యక్షులు ఎన్ రఘురామిరెడ్డి కార్యదర్శి శ్రీ నరసింహులు మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయుల రెసిడెన్షియల్ లీడర్షిప్ ట్రెనింగ్ కార్యక్రమం నందు మానసిక ఒత్తిడికి తట్టుకోలేక ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడినప్పటికీ రాష్ట్ర విద్యాశాఖ అధికారులు రెసిడెన్షియల్ ట్రెనింగ్ నిర్వహించకుండా చేస్తామని మాట ఇచ్చినప్పటికీ ఆచరణలో మాత్రం తుంగలోకి తొక్కి యధావిధిగా శిక్షణ కార్యక్రమాన్ని కొనసాగించడం తీవ్ర అభ్యంతరకరమని ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పదవ తరగతి పరీక్షలకు సంబంధించి నామినల్ రోల్స్ ప్రక్రియలో తలమునకలై ఉంటే వారికి శిక్షణ కార్యక్రమాన్ని ఈ సమయంలో కొనసాగించడం సబబు కాదని అపార్ రిజిస్ట్రేషన్ పేరుతో విలువైన ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల సమయాన్ని వృథా చేయడమే కాకుండా సకాలంలో సిలబస్ పూర్తి చేయకుండా ఒకవైపు ఎస్ఏ వన్ పరీక్షలు దగ్గర పెడుతుండగా చేయవలసినటువంటి బోధన పరమైన పనులు చేయకుండా నిరంతరం ఈ బోధ నేతర పనులతోనే నిమగ్నమయ్యే పరిస్థితి దాపురించిందని వాపోయారు. అపార్ నమోదు ప్రక్రియలో సవాలక్ష సందేహాలు సమస్యలు ఉన్నాయని వీటన్నిటిని పరిష్కరించడానికి ఈ విద్యా సంవత్సరం అంతా కూడా వృధా అయ్యే ప్రమాదం ఉందని తక్షణమే ఈ పనుల నుండి ఉపాధ్యాయులను మినహాయించాలని డిమాండ్ చేశారు. 12వ పిఆర్సి జూలై 2023 నుండి అమలు కావలసి ఉన్న నేటి వరకు మధ్యంతర భృతికి నోచుకోకుండా ఉపాధ్యాయ లోకం ఉందని కావున తక్షణమే 30 శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలని పెండింగ్లో ఉన్న మునిసిపాలిటీ ఉపాధ్యాయుల తెలుగు ఇంగ్లీష్ హిందీ ఉర్దూ పాఠశాల సహాయకుల పదోన్నతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి డేనియల్ పూర్వ జిల్లా ఉపాధ్యక్షులు రాందాస్ రెడ్డి, నాయకులు అంకాలు, ఓబయ్య, విశ్వనాథ్, రామ్,కిషోర్, భాస్కర్ రెడ్డి, రవిశంకర్,ఉపేంద్ర,విజయ్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కళాశాల యాజమాన్యంపై
# క్రిమినల్ కేసు నమోదు చేయాలి




**పుట్టపర్తి మేజర్ న్యూస్:** పుట్టపర్తి సమీపంలోని సంస్కృతి కళాశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాల వద్ద ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. అనంతరం జిల్లా ఎస్పీ రత్న ను కలిసి వినతి పత్రం అందజేశారు . ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ ఇంజనీరింగ్ రెండవ సంవత్సరం చదువుతున్న ప్రేమ్ సాయి అనే విద్యార్థి పై తోటి విద్యార్థులు దాడి చేయడం వల్ల ఆ విద్యార్థి మృతి చెందడం జరిగిందని, సంబంధిత కళాశాల యాజమాన్యం విద్యార్థి గాయాలతో ఉన్నప్పుడు కనీసం హాస్పిటల్ కి కూడా తీసుకుపోలేదన్నారు. విద్యార్థి తల్లిదండ్రులకు సమాచారం కూడా ఇవ్వలేదని,చనిపోయిన విద్యార్థి తోటి స్నేహితుల సహాయంతో హిందూపురం లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నాడన్నారు. పరిస్థితి విషమించడంతో తల్లిదండ్రులు ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారని,అప్పటికే విద్యార్థి మృతి చెందాడన్నారు. సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని,ఇంజనీరింగ్ కళాశాలలో పోలీస్ టీమ్ లను ఏర్పాటు చేసి డ్రగ్స్, ర్యాగింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలపై పర్యవేక్షణ చేపట్టాలన్నారు.విద్యార్థి మృతికి కారణమైన సాంస్కృతి ఇంజనీరింగ్ కళాశాలను సీజ్ చేయాలని, విద్యార్థి మృతికి కారకులను కఠినంగా శిక్షించాలని,విద్యార్థి కుటుంబానికి ఎక్స్గ్రేషియా చెల్లించి,విద్యార్థి మృతికి కారకులైన కళాశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలన్నారు. సాంస్కృతి ఇంజనీరింగ్ కళాశాల వసతి గృహాలలో జరుగుతున్న అసాంఘిక కార్యక్రమాలపై సమగ్ర విచారణ చేయాలని,వేలకు వేల రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ మౌలిక వసతులు కల్పించని కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర, ఏఐఎస్పి రాష్ట్ర కన్వీనర్, నరసింహ, ఏఐఎస్ఓ, రాష్ట్ర కన్వీనర్ నిరంజన్ ఎన్ ఎస్ యు ఐ గణేష్, ఏపీ ఎస్ ఎఫ్, జిల్లా కార్యదర్శి, శివ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పేదలకు 3సెంట్లు, పట్టణంలో
# 2సెంట్లు ఇంటి స్థలాలు ఇవ్వాలి : సీపీఐ




**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** సీపీఐ నాయకులు గుంతకల్లు మండల పార్టీ ఆధ్వర్యంలో ధోనిముక్కల సచివాలయం దగ్గర ధర్నా నిర్వహించి పంచాయతీ కార్యదర్శి సుమలతకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. గుంతకల్లు మండలంలోని నిరుపేదల అందరికీ 2, 3 సెంట్లు ఇంటి స్థలాలు ఇవ్వాలని, ఇంటి నిర్మాణానికి రూ.ఐదు లక్షలు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ఆహ్వానితులుగా విచ్చేసినటువంటి సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి రాము రాయల్ మాట్లాడుతూ రాష్ట్ర సీపీఐ పార్టీ,వ్యవసాయ కార్మిక సంఘం పిలుపు మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే గ్రామాల్లోని పేదలకు మూడు సెంట్లు, 2 సెంట్లు ఇంటికి స్థలం కేటాయించి ఇల్లు నిర్మించి కోవడానికి రూ.5లక్షలు ఇవ్వాలి అని, ఇప్పుడు తమ కూటమి అధికారంలోకి వచ్చింది. కనుక ఇచ్చిన హామీని తప్పకుండా నెరవేర్చాలని ఆయన అన్నారు. అర్హులైన అందరికీ ఇంటి స్థలాలు కేటాయించాలన్నారు. ఇంటి నిర్మాణ వ్యయం అన్ని విధాలుగా పెరిగిందని, పెరిగిన నిర్మాణ వ్యయానికి తగ్గట్లు, ఇచ్చిన హామీ మేరకు ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు కేటాయించాలని డిమాండ్ చేశారు. పేదల ఇళ్ల నిర్మాణానికి సిమెంటు, ఇసుక, ఇనుము, ఇటుక, కంకర ప్రభుత్వమే ఉచితంగా సరఫరా చేయాలన్నారన్నారు. ఉచిత ఇసుక విధానం సక్రమంగా అమలు జరపాలన్నారు. అందరికీ ఇసుక అందుబాటులో ఉండే విధంగా పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన లేఔట్లను మార్పు చేసి గ్రామీణ పేదలకు మూడు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలను కేటాయించాలన్నారు. అవసరమైన రోడ్లు, విద్యుత్తు, తాగునీరు, డ్రైనేజీ పారుదల వంటి మౌలిక సౌకర్యాలు కల్పించాలన్నారు. వీటన్నిటి సాధన కోసం సీపీఐ, వ్యవసాయ సంఘము పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధమౌతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి పి రామాంజనేయులు, ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఈశ్వరయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకట్ నాయక్, ధోనిముక్కల శాఖ కార్యదర్శి గురు స్వామి, ఎన్ కొట్టాల శాఖ కార్యదర్శి ఉమర్ భాష, ములకలపెంట శాఖా కార్యదర్శి దండు గోవిందు, కసాపురం శాఖ కార్యదర్శి నాగరాజు, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వంశీ కృష్ణ, ఏఐటీయూసీ మండల ఉపాధ్యక్షుడు కొత్తపల్లి మల్లయ్య, ప్రజానాట్యమండలి మండల అధ్యక్షుడు గాజుల ప్రసాదు, రమేష్ పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

## బస్సు సౌకర్యం లేక చదువులు మానేస్తున్న విద్యార్థులు

### ఎన్నిసార్లు విద్యార్థులు మొరపెట్టుకున్న పట్టించుకోరా - బిజెపి మాజీ అధ్యక్షులు తిప్పేస్వామి



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్లు మండలం పరిధిలోని పుల్లంపల్లి నుండి ఆదిగానిపల్లి, కొత్తపల్లి మీదుగా కనేకల్ బస్సు సర్వీసు లేక ఆది గాని పల్లి నుండి 100మంది విద్యార్థులు కే కొత్తపల్లి నుండి 70 మంది విద్యార్థులు దాదాపు 200 మందికి పైగా విద్యార్థినీ విద్యార్థులు ఆరవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు కనేకల్ ప్రభుత్వ హై స్కూల్ మరియు కాలేజ్ లో చదువుచున్నారు. ఈ గ్రామాల నుండి కనేకల్ రాయదుర్గానికి వెళ్లాలంటే బస్సు సర్వీసులు లేక ఆటోలోనే ప్రయాణిస్తూ నానా ఇబ్బందులు పడుతున్నారని విద్యార్థులు గౌడ్ పట్టించుకుని నాధుడే లేరని బిజెపి మాది అధ్యక్షులు తిప్పేస్వామి అన్నారు. సందర్భంగా మాజీ అధ్యక్షులు తిప్పేస్వామి సర్పంచ్ రుద్రమని మాట్లాడుతూ గతంలో అనేకసార్లు రాయదుర్గం డిపో మేనేజర్ కి ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు కి అలాగే అసిస్టెంట్ కలెక్టర్ మరియు ఆర్డిఓకి విన్నపాలు ఫిర్యాదులు చెయ్యగా అధికారుల్లో నిమ్మకు నీరెత్తినట్టు ఉన్నారన్నారు. రాయదుర్గం డిపో మేనేజర్ ఈ యొక్క సమస్యపై నిర్లక్ష్య వైఖరి చూపుతున్నారు ఈ నిర్లక్ష్యం వల్ల ఈ యొక్క గ్రామాలకు బస్సు సర్వీసు లేక విద్యార్థినీ విద్యార్థులు డ్రాప్ అవుట్స్ ఎక్కువ అవుతున్నారు దీనిని దృష్టిలో పెట్టుకొని అధికారులు ఆయా గ్రామాలకు బస్సులు నడపాలని విజ్ఞప్తి చేశారు. అధికారులు విద్యార్థినీ విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని వారికి సకాలంలో బస్సు సర్వీసు ఏర్పాటు చేయాలని కళ్యాణదుర్గం ఆర్డీవో గ్రీవెన్స్ సెల్ లో ఆర్డీవో వసంత్ బాబుకి ఆదిగానిపల్లి గ్రామ సర్పంచ్ టి రుద్రముని, బిజెపి మాజీ మండల అధ్యక్షుడు కే తిప్పే స్వామి, బీజేవైఎం మండల అధ్యక్షులు ఏ తిప్పారెడ్డి మరియు కే హనుమంతు ఆ గ్రామాలకు బస్సు సర్వీసు నడిపేలా చేపట్టాలని అధికారులు పట్టించుకోవడంలేదని ఆర్డిఓకు ఫిర్యాదు చేశారు.

## విద్యార్థుల కోసం ఆధార్ సెంటర్ ఏర్పాటు..
# వెంటాడుతున్న సర్వర్ సమస్యలు



**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కోసం ఆధార్ సెంటర్ను సోమవారం ఏర్పాటు చేశారు. విద్యార్థులకు ఆఫర్ ఐడి క్రియేట్ చేయడం కోసం తలెత్తిన డేట్ అఫ్ బర్త్, సర్ నేమ్ మార్పుల కోసం, విద్యార్థుల తల్లిదండ్రులు ఆధార్ కేంద్రాలకు పరుగులు పెడుతున్నారు. కూడేరు సచివాలయంలో ఉన్న ఆధార్ కేంద్రాన్ని విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మార్చడం జరిగింది. కానీ అక్కడ సర్వర్ ప్రాబ్లం గా ఉండడంతో, సోమవారం 10 ఆధార్ కార్డులు కూడా అప్డేట్ కానీ పరిస్థితి ఉంది, 40 వరకు టోకెన్లు ఇచ్చారు. టోకెన్ల కోసం విద్యార్థుల తల్లిదండ్రులు ఎగబడుతున్నారు, మరొక ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయానలి, సర్వర్ సమస్యలు లేకుండా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు.

## దివంగత నారా రామ్మూర్తి నాయుడుకు ఘన నివాళి

### స్థానిక తెదేపా కార్యాలయంలో సంతాప సభ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** దివంగత చంద్రగిరి మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరులు నారా రామమూర్తి నాయుడు తెదేపా అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని స్థానిక తెదేపా నాయకులు మాజీ వైస్ ఎంపీపీ పెద్దకోట్ల రాజేష్, ఎస్సీ విభాగం నాయకులు వరప్రసాద్, క్లస్టర్ ఇంచార్జ్ నిమ్మల ప్రసాద్ తెలిపారు. దివంగత శాసనసభ్యులు రామ్మూర్తి నాయుడు మృతి పట్ల పార్టీ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. పట్టణంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు ఆయన సేవలను కొనియాడారు. దేవుడు ఆయన ఆత్మకు శాంతిని చేకూర్చాలని, ఆయన కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా పార్టీ నాయకులు పల్లా నరసింహులు, కట్టుబడి కలందర్, వార్డు సభ్యులు రామాంజనేయులు, చేజాల ప్రభాకర్, రవి, స్థానిక నాయకులు ఈడిగ వేణు గౌడ్, బెస్ట్ రమేష్, ఎస్కే ప్రభుత్వ ఉన్నత పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ బి. గోపాల్, బోయ జగన్నాథ్, దేవి హరి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు ఆశీర్వదించిన మాజీ సర్పంచ్ బోధపాటి గోవిందప్ప



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని లత్తవరం గ్రామంలో తెదేపా అభిమానులు సారంబి, శంకరప్ప మనవడు అశ్రాఫ్, నజ్మా వివాహ రిసెప్షన్ కు మాజీ సర్పంచ్, తెదేపా నాయకులు బోధపాటి గోవిందం హాజరయ్యారు. గ్రామంలో సోమవారం జరిగిన వివాహ రిసెప్షన్ కు హాజరైన బోధపాటి గోవిందప్ప నూతన దంపతులను ఆశీర్వదించారు. ఆయన తన వంతు నగదు బహుమతిగా రూ 5 వేలు అందజేశారు. స్థానిక తెదేపా నాయకులు, గ్రామస్తులతో కలిసి పెళ్లి భోజనం ఆరగించారు. ఈ కార్యక్రమంలో వనకలపాటి మోహన్, బి రామకోటి, మాజీ ఎంపిటిసి సేకన్న తదితరులు పాల్గొన్నారు.

## బెలుగుప్ప మండలంలో ఏపీ యుటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండలంలో అన్ని గ్రామాలలో ఏపీ యుటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ ఈశ్వరయ్య పాల్గొని అనంతరం మాట్లాడుతూ ఇదివరకు పెండింగ్లో ఉన్న బకాయిలను వెంటనే ఉపాధ్యాయులు, ఉద్యోగులకు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. అలాగే 12వ పి.ఆర్.సిని అమలు చేయడం ఆలస్యం అవుతోంది కనుక వెంటనే 30%ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కార్యదర్శి అర్జున్ మాట్లాడుతుతూ ఉపాధ్యాయులపై యాప్ ల భారం పెరిగిందని,యాప్ లా భారని తగ్గించాలని, అలాగే అనంతమైన సమస్యగా ఆపార్ ఉపాధ్యాయులకు ఏర్పడిందని, దీన్ని సచివాలయం ఉద్యోగులకి బదిలీ చేసి ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలని తెలియజేశారు. ప్రస్తుతం ఉన్న పాఠశాల పనివేళాలను 9గంటల నుంచి నాలుగు గంటల వరకు ఉంది దాన్ని తొమ్మిది గంటల నుంచి 5గంటల వరకు పెంచడం సరి కాదని అశాస్త్రీయమనీ తెలియజేశారు. మండల గౌరవాధ్యక్షులైన యు శ్రీనివాసులు మాట్లాడుతూ వెంటనే ఐఆర్ ప్రకటించాలని అలాగే పనివేళలు పెంచడం సరికాదని అది పిల్లలకు భారతమైతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు శ్యామ్ సుందర్ రాజు, వెంకటరమణ, సీనియర్ నాయకులు శ్రీరాములు, వన్నూరు స్వామి, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# ఒంటెద్దు పోకడ వద్దు.. వద్దు..

## పాఠశాలల పనివేళల పెంపు ఆక్షేపణీయం...

**70 శాతం గ్రామీణ ప్రాంత విద్యార్థులను పరిగణలోకి తీసుకోవాలి.. యధావిధిగా కొనసాగించాలని ఉపాధ్యాయ సంఘాల డిమాండ్..**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్**

విద్యా సంవత్సరంలో ఇచ్చికంగా ఉన్న సాయంత్రం నాలుగు గంటల నుంచి 5 గంటల వరకు పాఠశాలల పని వేళలను తప్పనిసరి చేస్తూ రాష్ట్ర విద్యాశాఖ ప్రయోగాత్మకంగా అడుగులు వేస్తోంది. మండలానికి ఒక హై స్కూల్ పైలెట్ ప్రాజెక్టుగా ఈనెల 25వ తేదీ నుంచి 30వ తేదీ వరకు అమలు చేసి పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ కి ఫీడ్ బ్యాక్ ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో ఉపాధ్యాయ వర్గాలలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతుంది.

ఒంటెద్దు పోకడ వద్దు వద్దు.. ఇది ముమ్మాటికీ ఆక్షేపనీయమని ఉపాధ్యాయ లోకం కోడైకూస్తోంది. అర్బన్ ప్రాంతంలో ఉన్న కేవలం 30 శాతం విద్యార్థులను కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న 70 శాతం విద్యార్థులను పరిగణలోకి తీసుకొని పాఠశాలల సమయాన్ని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నారు. మరి దీనిపై రాష్ట్ర విద్యాశాఖ పునరాలోచన చేస్తుందా.. లేక తాము అనుకున్నదే చేసి తీరుతుందా..?

### పాఠశాలల పనివేళలా పెంపు సరికాదు.. ఫోర్టో చైర్మన్ కరణం హరికృష్ణ..

విద్యారంగ శ్రేయస్సు దృష్ట్యా పాఠశాలల పనివేళలా పెంపు మానుకోవాలని ఫోర్టో చైర్మన్ కరణం హరికృష్ణ ప్రధాన కార్యదర్శి అంకాల కొండయ్య కోరారు. పాఠశాలల్లో పని వేళలను పెంచడం శాస్త్రీయ విధానానికి, మనో విశ్లేషణ సిద్ధాంతానికి వ్యతిరేకమన్నారు. లక్షణాధి రాష్ట్రాల్లో ఎక్కడ ఈ విధానం లేదని, రాష్ట్ర విద్యాశాఖ ఈ నిర్ణయాన్ని పునరాలోచించుకోవాలని కరణం హరికృష్ణ డిమాండ్ చేశారు.


ఫోర్టో చైర్మన్ కరణం హరికృష్ణ

### వివిధ రాష్ట్రాల్లో పాఠశాలల పని వేళలు..

అక్షరాస్యతలో అగ్రస్థానంలో ఉన్న కేరళ ఉదయం 9.10 గంటల నుండి మూడు గంటలు, కొన్ని పాఠశాలలు ఉదయం 10 గంటల నుంచి నాలుగు గంటలు, ఉన్నత పాఠశాలలో 7.30 గంటల నుంచి 1.30 గంటల వరకు. తెలంగాణలో ఉదయం 9 గంటల నుంచి 4.15 గంటలు, తమిళనాడులో ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం 4.10 గంటలు, కర్ణాటకలో 8 గంటల నుంచి 1.30 గంటల వరకు, ఉత్తర ప్రదేశ్ 9:30 నుంచి 3.30 గంటల వరకు నిర్వహిస్తున్నారు.



నిరసన తెలుపుతున్న ఏపీటీఎఫ్ నాయకులు

### పాఠశాలల పని వేళల పెంపును తక్షణమే ఉపసంహరించుకోవాలి.. ఏపీటీఎఫ్ డిమాండ్..

ప్రభుత్వ పాఠశాలల పని వేళలను సాయంత్రం ఐదు గంటల వరకు పెంచడాన్ని ఏపిటిఎఫ్ జిల్లా శాఖ తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాయల్ వెంకటేష్, సయ్యద్ సిరాజుద్దీన్, జిల్లా కార్యదర్శి డేనియల్, పూర్వ అధ్యక్షుడు రఘురాం రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి నరసింహులు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు దాదాపు 5 నుండి 10 కిలోమీటర్లు కాలినడక లేదా ఆటో, బస్సు తదితర రవాణా ద్వారా గ్రామాలకు చేరుకోవాల్సి ఉంటుందన్నారు. సాయంత్రం 5 గంటలకు పాఠశాల వదిలితే రవాణా సౌకర్యం ఇబ్బందిగా ఉంటుందన్నారు.

### లాభం కన్నా నష్టమే ఎక్కువ.. గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డెగవత్ రవీంద్రనాథ్..

రాష్ట్రంలో పాఠశాలల పని వేళల మార్పు చేయాలన్న ఆలోచన వల్ల లాభం కన్నా నష్టమే ఎక్కువ జరుగుతుంది. ఏ రాష్ట్ర విద్యాశాఖ అమలు చేయని వింత విధానం రాష్ట్రంలో అమలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. విద్యార్థులు ఉపాధ్యాయుల మనోభావాలు పరిస్థితులు అభిప్రాయాలు తెలుసుకొని మాత్రమే ముందుకు వెళ్లాలి గాని ప్రభుత్వం సొంతంగా నిర్ణయాలు తీసుకుంటే అందరికీ ఇబ్బందులు తప్పవు.


గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డెగవత్ రవీంద్రనాథ్

### ప్రభుత్వ ఉన్నత పాఠశాలల పనివేళలో యధావిధిగా కొనసాగించాలి.. వైయస్సార్ టీఎఫ్ అధ్యక్షులు ఓబుళపతి..

ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనివేళలు యధాతధంగా కొనసాగించాలని వైఎస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఓబుళపతి, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రాజా మోహన్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింహాద్రి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గిరిధర్ రెడ్డిలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పనివేళలు సాయంత్రం 5 గంటల వరకు పెంచాలని తీసుకున్న నిర్ణయం కారణంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులు తీవ్రంగా ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వం దీనిని పునరాలోచన చేయాలని కోరారు.


వైయస్సార్ టీఎఫ్ అధ్యక్షులు ఓబుళపతి..

### పాఠశాలల పని వేళల పెంపు ప్రయోగం ఆపాలి.. ఎస్‌టియు

ప్రయోగాత్మకంగా చేపట్టిన పాఠశాలల పని వేళల పెంపు ప్రయోగాన్ని ఆపాలని ఎస్టియు జిల్లా అధ్యక్షులు రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు అన్నారు. పాఠశాలల పనివేళల మార్పు అనేది విద్యార్థులు విద్యపై సంసిద్ధత, స్థానిక పరిస్థితులు, రవాణా సౌకర్యాలు, తల్లిదండ్రుల అనుమతి పై ఆధారపడి ఉంటుందని, మేధావులు విద్యావేత్తలు ఉపాధ్యాయ సంఘాల సూచనలను పరిగణలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.


ఎస్టియు జిల్లా అధ్యక్షులు రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు



## జిల్లా బీసీ సంక్షేమ శాఖ డిడికు సన్మానం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** భక్త కనకదాస రాష్ట్రస్థాయి జయంతి ఉత్సవాలను అనంతపురం జిల్లా కేంద్రంలో విజయవంతంగా నిర్వహించడంలో, ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షించడంలో గత మూడు రోజులుగా నిర్విరామంగా కృషిచేసిన బీసీ సంక్షేమ శాఖ డిడి కుష్బూ కొటారిని ఆ శాఖ ఏబిసిడబ్ల్యూలు, వార్డెన్ల అసోసియేషన్ నాయకులు, వార్డెన్లు సోమవారం కేటీఆర్ ఫంక్షన్ హాల్ జరిగిన సభలో శాలువా కప్పి మెమొంటో అందజేసి ఘనంగా సన్మానించారు. అదేవిధంగా కనకదాస్ జయంతి ఉత్సవాలను విజయవంతం కావడానికి బీసీ సంక్షేమ శాఖ ఏబిసి డబ్ల్యూవోలు, వార్డెన్లు, జిల్లా కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది కూడా గత మూడు నాలుగు రోజులుగా ఎంతో శ్రమించారు.

ఆంధ్రప్రదేశ్ మాల కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్. పెద్దపూడి విజయ్ కుమార్ ని జనసేన జిల్లా ఉపాధ్యక్షులు లాయర్ జయరామిరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

**అనంతపురం విద్య మేజర్ న్యూస్**



### మూడు సెంట్లు ఇంటి పట్టాలు

# నిరుపేదలకు అందించాలి : సిపిఐ గౌస్ పీర్

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** ఇల్లు లేని నిరుపేదలకు వెంటనే ఇంటి పట్టాలు అందించాలని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి గౌస్ పీర్ అన్నారు. కనేకల్ పట్టణం నందు సిపిఐ మరియు ఏపీ రైతు కార్మిక సంఘం ఆధ్వర్యంలో కనేకల్ పట్టణం నందు సచివాలయం నందు సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగామండలం సిపిఐ కార్యదర్శి గౌస్ పీర్ మాట్లాడుతూ కనేకల్ మండలం వ్యాప్తంగా గత ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ఇంటి స్థలం లేని నిరుపేదలకు పట్టణంలో ఒక సెంటు గ్రామములో ఒకటిన్నర సెంటు స్థలం ఇస్తూ దాని తోడు పట్టాలు మంజూరు చేశారని అన్నారు. మంజూరు చేసిన లేఔట్ లో ఆ స్థలంలో ఇంటి నిర్మాణం చేసుకోవాలంటే జగన్ ఇచ్చిన ఆ స్థలం ఇల్లు నిర్మాణం కు ఆ స్థలం సరిపోవడం లేదు దాని తోడుగా ఇల్లు నిర్మాణానికి హౌసింగ్ ద్వారా రూ.1లక్ష80వేలు పునాదులకే సరిపోతాయి. అప్పటి ప్రతిపక్షంలో ఉన్న వంటి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచారంలో గత ప్రభుత్వం ఇచ్చిన ఆ లేవుట్లలో ఎవరు నిర్మాణాలు చేసుకోకండి మా ప్రభుత్వం అధికారంలో వచ్చిన వెంటనే గ్రామాలలో మూడు సెంట్లు పట్టణంలో రెండు సెంట్లు స్థలం ఇచ్చి పట్టాలు మంజూరు చేస్తామని దాని తోడు ప్రతి ఒక్కరికి ఇల్లు నిర్మాణం కోసం నాలుగు లక్షల రూపాయలు ఇస్తానని నమ్మ పలికారు. చెప్పిన మాట ప్రకారం ఐదు కోట్లు జనాభా ఓట్లు వేసి అధికారం చేతికి ఇచ్చారు. అధికారంలో వచ్చి ఐదు నెలలు అయింది ,ఇంతవరకు ఇంటి స్థలం ఊసే ఎక్కడ చెప్పడం లేదు కాబట్టి రాష్ట్ర పార్టీసిపిఐ మరియు కార్మిక సంఘం నాయకుల పిలుపుమేరకు మన రాష్ట్రం అంతట అన్ని గ్రామాలలో ప్రతి ఇంటికి సిపిఐ నాయకులతో ఇంటింటికి వెళ్లి సమాచారం స్వీకరించాలని స్వీకరించిన సమాచారంతో ఇంటి స్థలం లేని నిరుపేదలు ఉన్నారు. ఎంతమంది స్థలం ఉండి ఇల్లు నిర్మాణం చేసుకోలేని వారు ఉన్నారు. వారందరికీ వారి వారి స్థలం కొరకు ఇల్లు నిర్మాణం కొరకు స్వయంగా అర్జీలను తీసుకొని గ్రామ వార్డ్ సచివాలయం అధికారికి సమర్పించాలని అర్జీలు సమర్పించిన రోజు నుండి 30రోజుల లోపు వారు ఇచ్చిన అర్జీలను పరిశీలన చేసి అర్హులైనటి వారికి తక్షణమే పట్టాలు మంజూరు చేయాలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రస్తుత ప్రభుత్వం ఎన్డీఏ కూటమి



ప్రభుత్వం ఇంటి నిర్మాణం కొరకు నాలుగు లక్షల రూపాయలు మంజూరు చేస్తామని అధికారుల ద్వారా తెలియజేశారు. గతంలో ఉన్న రేట్లకు ఇప్పుడు ఉన్న రేట్లకు సిమెంటు కంకర కడ్డీ ఇటకలు ఇసుక ఇలాంటి అనేకమైన సామాగ్రియ ధరలు పెరిగిపోవడం వల్ల నాలుగు లక్షల రూపాయలు సరిపోవు కాబట్టి కనీసం ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలి. ఇల్లు పూర్తి నిర్మాణం కావాలంటే లబ్ధిదారుడు మరి కొంత అప్పు చేస్తే తప్ప ఇల్లు పూర్తి నిర్మాణం కాదు కావున అన్ని విధాలుగా ప్రభుత్వమే ఆదుకోవాలని సిపిఐ మరియు ఏపీ రైతు కార్మిక సంఘం ఆధ్వర్యంలో సచివాలయ అధికారికి అర్జీ సమర్పించారు. ఈ కార్యక్రమానికి పాల్గొన్న కనేకల్ మండల సిపిఐ కార్యదర్శి ఎం గౌస్ పీర్, మండల సహాయ కార్యదర్శి ముల్లా శర్మ వలి, ఎస్ బషీర్ అహ్మద్, ఏపీ కార్మిక సంగం మండల కార్యదర్శి డి చంద్ర హుస్సేన్, కనేకల్ పట్టణ ఇంచార్జ్ జిఎం భాష, కనేకల్ పట్టణ సహాయ కార్యదర్శి హనుమేష్, ఇన్సాఫ్ కమిటీ ఎజుకుటి నెంబర్స్ కాకిడి జిలాన్, కనేకల్ మైనార్టీ కార్యదర్శులు పి హసేన్, నూర్ భాషా, రిజ్వాన్ భాషా, మన్సూర్, పి నిజం సాబ్, ఎం సైఫుల్ల, మరియు ఎన్ఐఎఫ్ డబ్ల్యూ మండల కార్యదర్శి ఎస్ ఆబిదాబి, సహాయ కార్యదర్శిలు ఎం శర్మాస్ బి, లలిత, కోశాధికారి పి హసీనా ఇతర మహిళలు మరియు సిపిఐ కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.



## టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం

లేపాక్షి, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కోడిపల్లి గ్రామంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఎంపీటీసీ కె.ఎన్. గంగాధర్, మాజీ సర్పంచ్ ఎం నాగరాజు ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా టిడిపి నాయకులు ప్రతి ఇంటింటికి తిరుగుతూ టిడిపి ప్రభుత్వం ప్రస్తుతం చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలందరికీ వివరిస్తూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. టిడిపి కార్యకర్తలు పాల్గొని సభ్యత్వ నమోదు విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి కే ఎస్ గంగాధర్, మాజీ సర్పంచ్ ఎం నాగరాజు, సీనియర్ నాయకులు పి రాజశేఖర్ రెడ్డి, అక్కులప్ప, యూనిట్ ఇంచార్జ్ కుమార్, మరియు ఎం రామంజి, మరియు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## 57వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనం, క్రీడాపోటీలు



**లేపాక్షి మేజర్ న్యూస్ :** 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో బాగంగా గ్రంథాలయ అధికారి సి. జయసింహరాజు ఆధ్వర్యంలో సోమవారం యం.పి.పి స్కూల్ నందు వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలెఖనం, క్విజ్, క్రీడాపోటీలను నిర్వహించారు. ఇందులో భాగంగా యం.పి.పి (ఉర్దు) స్కూల్ ప్రాధానోపాధ్యాయులు ఇ.మహమ్మద్ రఫిక్ మాట్లాడుతూ ఈ పోటీలు నిర్వహించడం మూలంగా విద్యార్థులకు పోటీ తత్వం అలవడుతుందని, విధ్యార్థులు సైతం అలాంటి పోటీలలో పాల్గొంటె వారికి పలు అంశాలపై మరింత అవగాహన పెరుగుతుందని, బాల్యదశ నుంచి విధ్యార్థులు ఇలాంటి పోటీలలో పాల్గొనడానికి ఆసక్తి చూపాలన్నారు. కావున ఇలాంటి పోటీలలో పాల్గొని వారి మేధోసంపత్తిని పెంపొందించు కొవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యం.పి.పి.( ఉర్దు) స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఇ.మహమ్మద్ రఫిక్, ప్రభకర్ ఉపాధ్యాయుడు, యం.పి.పి.స్కూల్ ఉపాధ్యాయినిలు ఈశ్వరమ్మ, అనసూయమ్మ, విధ్యార్థిని, విధ్యార్థులు గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం

చిలమత్తూరు, మేజర్ న్యూస్ : చిలమత్తూరు శాఖా గ్రంథాలయం నందు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా సోమవారం జిల్లా పరిషత్ పొట్టి శ్రీరాములు ఉన్నత పాఠశాల నందు విద్యార్థినిలకు ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు పద్మ, రాఘవేంద్ర, రత్నమయ్య, హర్షవర్ధన్ రెడ్డి, ఎర్రి స్వామి ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు, వకృత్వ పోటీలు, డ్రాయింగ్, స్పోర్ట్స్ పోటీలు నిర్వహించడం జరిగినది. పై పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు రోజున విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరుగును. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి ఆర్ మల్లికార్జున, ఇన్చార్జి పద్మ, రాఘవేంద్ర, ఎర్రి స్వామి, రత్నమయ్య, హర్షవర్ధన్ రెడ్డి మరియు విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.



# ఏసీ రిపేరు, నిర్వహణ అంశాలపై శిక్షణా తరగతులు

**యాడికి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రం ప్రైవేట్ విద్యా సంస్థ యందు సోమవారం విశాలాక్షి ఖాదీ సిల్క్ గ్రామీణ సంస్థ ఆధ్వర్యంలో ఏసీ రిపేరు, నిర్వహణ తదితర అంశాలపై శిక్షణా తరగతులు నిర్వహించారు. కెవిఐసి విజయవాడ సహకారంతో విశాలాక్షి ఖాదీ సిల్క్ గ్రామీణ సంస్థ ఆధ్వర్యంలో ఈ శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఆర్ ఎల్ ఎన్ మూర్తి మాట్లాడుతూ గ్రామోద్యోగ్ వికాస్ యోజన కార్యక్రమంలో భాగంగా యువతకు నైపుణ్యాలను కల్పించడానికి ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. ఈ నెల 18 నుండి డిసెంబర్ 2వ తేదీ వరకు ఈ శిక్షణ కార్యక్రమం జరుగుతుందని, ఇందులో శిక్షణ పొందిన వారికి కెవిఐసివిజయవాడ వారి నుండి ధ్రువపత్రం, టూల్ కిట్ అందజేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని యువత ఉపయోగించుకొని తమ నైపుణ్యాన్ని పెంపొందించుకొని, బ్యాంకు వారి సహాయంతో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎన్ ఎల్



మూర్తి, ఎస్బిఐ మేనేజర్ నవీన్ కుమార్ కెనరా బ్యాంక్ మేనేజర్ మధుసూదన్ నాయుడు, ఐడిఎఫ్సి బ్యాంక్ మేనేజర్ కృష్ణారెడ్డి, విజన్ పాఠశాల కరస్పాండెంట్ విశ్వనాథ్ , రామిరెడ్డి, మురళి, ఓబులేసు తిరుమలేశు, కుండా లక్ష్మీనారాయణ, మాస్టర్ జిలాన్ పాల్గొన్నారు.

# పాఠశాలల పని వేళల మార్పు తగదు – ఏపీటీఎఫ్

**యాడికి, మేజర్ న్యూస్ :** ఉన్నత పాఠశాలల పని వేళలు మార్పు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఒక గంటపొడిగిస్తూ ఈ నెల 20 తారీకు నుండి 30 వరకు పైలెట్ ప్రాజెక్టుగా కొనసాగిస్తామని ప్రభుత్వం చెప్పడాన్ని ఏపీటీఎఫ్ స్టేట్ కౌన్సిలర్ శ్రీనివాస్ యాదవ్ సోమవారం పత్రిక ముఖంగా తీవ్రంగా ఖండించారు. అక్షరాస్యతలో దేశంలోనే అగ్రస్థానంలో ఉన్న కేరళలో కూడా ఉదయం 9- 10 గంటల నుండి సాయంత్రం సాయంత్రం 3 గంటల వరకు, ఉన్నత పాఠశాలలో ఉదయం 7-30నిమిషాల నుండి 1-30 వరకు, కొన్ని పాఠశాలలో 10 నుండి 4 గంటల వరకు నిర్వహిస్తున్నారు. అత్యంత నాణ్యత ప్రమాణాలతో విద్య నిర్వహిస్తున్న ఢిల్లీలో కూడా ఇటువంటి విపరీత ధోరణులు లేవని ఆయన అన్నారు. పని వేళలను 5 గంటల వరకు పొడిగించడం వలన సుదూర ప్రాంతాల నుండి వస్తున్నవిద్యార్థిని విద్యార్థులు చాలా ఇబ్బందులు పడతారన్నారు. పై విషయాలన్నీ ప్రభుత్వం పునరాలోచించి ఉపాధ్యాయులకు ఆమోదయోగ్యమైన నిర్ణయాలు తీసుకోవాలని ఏపీటీఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు బి జయప్రసాదరావు, నబి రసూల్ మరియు కార్యవర్గ సభ్యులు జి విశ్వనాథ్, ఆంజనేయులు, చంద్రశేఖర్, బండి రామాంజనేయులు, రాజారెడ్డి, రవి తదితరులు కోరారు.

## పెంచిన ధరలను వెంటనే తగ్గించాలి



యాడికి, మేజర్ న్యూస్ : మండల కేంద్రం తహశీల్దార్ కార్యాలయం నందు సోమవారం ప్రభుత్వం పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని కోరుతూ సిపిఎం పార్టీ నాయకులు తహశీల్దార్ ప్రతాపరెడ్డి నకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పెంచిన విద్యుత్తు కూరగాయల ధరలు నిత్యావసర సరుకుల ధరలు వెంటనే తగ్గించాలని, పిల్లలు, దళితులపై జరుగుతున్న అత్యాచారాలను నిలువరించేలా తగు రక్షణ చర్యలు చేపట్టాలని , ఉచిత ఇసుకను వెంటనే అమలు పరచాలని , జెమినీ ఎన్నికలకు తాము వ్యతిరేకమని, వక్ఫ్ ఆస్తులను పరిరక్షించాలని తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రంను సిపిఎం తహసిల్దార్ నకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బషీర్ అహ్మద్, చిన్న సంజీవులు, సోమశేఖర్ పాల్గొన్నారు.

## బుక్కపట్నంలో ఘనంగా కనకదాసు జయంతి

### – కురుబ కార్పొరేషన్ డైరెక్టర్‌ను సన్మానించిన కురుబ సంఘం నాయకులు

బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండల కేంద్రంలో సోమవారం ఘనంగా భక్తవత్సల కనకదాసు జయంతిని కురుబల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకోవడం జరిగింది కనకదాసు విగ్రహానికి ప్రత్యేక అలంకరణ చేసి కురువ పెద్దల ఆధ్వర్యంలో కోలాలంగా ఊరేగింపు కార్యక్రమాన్ని కొనసాగించారు జయంతి సందర్భంగా ఇటీవల తెలుగుదేశం ప్రభుత్వం కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ నియమించిన మండలానికి చెందిన కురుగుంట్ల శ్రీనివాసులు ఘనంగా సన్మానించారు. అనంతరం బుక్కపట్నం మండలం వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు విగ్రహం దగ్గర విచ్చేసి పూలమాలలు వేసి కనకదాసు జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు అనంతరం ఈ కార్యక్రమంలో బుక్కపట్నం కురువ కుటుంబ సభ్యులు పాల్గొని ర్యాలీగా డీజే చెప్పులతో కోలాహలంగా కనకదాసు పటాన్ని పురవీధుల వెంట ఘనంగా ఊరేగింపు కార్యక్రమం చేశారు.




## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యతమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలి

### -ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్



హిందూపురం మేజర్ న్యూస్:- ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బాబావలి మాట్లాడుతూ హిందూపురం పట్టణంలో ప్రభుత్వం ఎంజీఎం పాఠశాలలో విద్యార్థులకు పెట్టే మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించడం జరిగింది, ప్రభుత్వ పాఠశాలకు అందించే బియ్యం సరిగా లేదని అన్నం మొత్తం ముద్దగా అవుతుందన్నారు, ప్రభుత్వ పాఠశాలకు సప్లై చేసే బియ్యం క్వాలిటీ ఉండేలా చూడాలని కోరారు అంతేకాకుండా విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించే విధంగా చూడాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బాబా వలి, ఎస్ఎఫ్ఐ నాయకులు ఆఫ్రిద్, జైచంద్ర ,సాకీబ్ ,పాల్గొన్నారు.

## రైతులకు అవగాహన సదస్సు



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని తవళం గ్రామం మార్పురివారిపల్లిలో రైతులను సోమవారం సమావేశపరిచి వ్యవసాయ పంటలకు నీరు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జన జాగృతి సంస్థ ప్రతినిధి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పూర్వకాలంలో బావులు, చెరువుల కింద మాత్రమే పంట లు ఉపయోగించే వాళ్లమని, కాలానుగుణంగా, బోర్ల నీటి సామర్థ్యాన్ని బట్టి వర్షాకాలం ఏ పంట సాగు చేసుకోవాలి, వేసవి కాలంలో ఏ పంట సాగు చేసుకోవాలి కాల వర్షపాతాన్ని అంచనా వేసి వాటి ద్వారా నీటి నిల్వలను ఎలా చేయాలి, ఆ నీటిని ఎలా ఉపయోగించాలి అనే అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమానికి జన జాగృతి సిబ్బంది శ్రీనివాస్ రెడ్డి, చంద్ర మోహన్, హరికృష్ణ, సుప్రియ, కిరణ్ కుమార్ రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, విశ్వనాధ్, ధరణి, రమణ నాయక్, హరి ప్రసాద్ నాయక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలి..

**– వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ వినోద్ కుమార్**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్** : జిల్లాలో ఉపాధి హామీ కింద కేటాయించిన లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారు. సోమవారం సాయంత్రం అనంతపురం నగరంలోని క్యాంప్ కార్యాలయం నుండి నుంచి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద డ్వామా పిడి, ఎంపిడి ఓలు, ఎపిడిలు, ఎపిఎంలు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఉపాధి హామీ కింద కూలీల సంఖ్యను మరింత పెంచాలన్నారు. లేబర్ బడ్జెట్లో కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. లేబర్ బడ్జెట్ కు సంబంధించి వజ్రకరూర్, కూడేరు మండలంలో మరింత పురోగతి చూపించాలని తెలిపారు.ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉన్న ప్రాంతాలకు సంబంధించి ఎంపీడీవోలు నివేదికలను తయారుచేసి పిడికి నివేదికలు సమర్పించాలని వారు నివేదికలు పంపిన తర్వాత ఫీల్డ్ అసిస్టెంట్ సంబంధించిన ఇవ్వవలసిందిగా పిడి ని ఆదేశించారు. అలాగే మండలాల వారీగా ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులు ఎన్ని ఉన్నాయి, ఎన్ని ఖాళీగా ఉన్నాయి అనే నివేదికలను తదుపరి జరిగే సమావేశం నందు ప్రదర్శించాలన్నారు. అన్ని మండలాలు లేబర్ బడ్జెట్లో మరింత పురోగతి చూపించాలన్నారు. ఉపాధి కూలీల హాజరు సంఖ్య పెంపు , వంద రోజులు పూర్తి చేసుకున్న కుటుంబాల సంఖ్య పెంచాలని, కనీస వేతనం 300 రూపాయలు వచ్చేటట్లు వారి పనిగంటలను, వాటి పరిమాణాన్ని ప్రభుత్వాల ఆదేశాల మేరకు నిర్ణయించిన మేరకు సిసి రోడ్లు నిర్దేశించిన లక్ష్యాల మేరకు పనులు పూర్తి చేశారని , హార్టికల్చర్ కు సంబంధించి ఫిట్టింగ్ పూర్తి అయిన మేరకు ప్లాంటేషన్ను కూడా వారం లో పూర్తి చేసే విధంగా చూడాలన్నారు. జలసంచాయ్ – జెన్ భాగీదారి మండలాల వారీగా జరుగుతున్న పనులను అప్ పోర్టల్ లో అప్ లోడింగ్ వేగవంతం చేయాలన్నారు. పశుసంవర్ధక శాఖ జెడి,ఎస్సీ పి.ఆర్, ఎస్సీ ఆర్డబ్ల్యూఎస్, హౌసింగ్ పి.డి ఉపాధి హామీ పథకం లో అనుమతుల పొందిన సంబంధించి పనులను ఈ పనులకు సంబంధించిన మండల స్థాయి అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి పనులు వేగవంతమ య్యేలా చూడాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డ్వామా పిడి సలీం భాష, హార్టికల్చర్ డిడి నరసింహారావు, హౌసింగ్ పిడి శైలజ, ఏపీడి శైలజ, ఆర్డబ్ల్యూఎస్, పీఆర్ ఎస్ఈలు, అధికారులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు

తనకల్లు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక గ్రంథాలయంలో సోమవారం 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ఉర్దూ స్కూల్ విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ, చిత్రలేఖనం, క్విజ్,క్రీడా మెదలగు పోటీలను నిర్వహించినట్లు గ్రంథాలయ అధికారి మస్తాన్ వలీ తెలిపారు. నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు అలీ మాట్లాడుతూ ఈ వ్యాస రచనల వల్ల పలు అంశాలపై అవగాహన తో పాటు భవిష్యత్తు ప్రణాళికలు అలవర్చుకుంటారు. ఈ బాల్యదశ నుండి పోటీతత్వ విద్యను అలవర్చుకోవడం వల్ల మేధాశక్తి పెరిగి ఉన్నతి విద్యా పరీక్షలకు సులభతరం అవుతుందన్నారు. ఈ కార్యక్ర మంలో గ్రంథాలయ అధికారి మస్తాన్ వలి, రిటైర్డ్ లైబ్రెరియన్ ఇమామ్ సాబ్, ఉర్దూ స్కూల్ ఉపాధ్యాయులు అలీ , విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు గ్రామాల్లో 3సెంట్లు స్థలాలు ఇవ్వాలి

## – ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బి కేశవరెడ్డి డిమాండ్

కూడేరు, మేజర్ న్యూస్ : అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు ననిర్మించాలని భారత కమ్యూనిస్టు పార్టీ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సోమవారం కూడేరులోని గ్రామ వార్డు సచివాలయం వద్ద పేదలతో కలిసి వ్యక్తిగత ఆర్జీలు సచివాలయ అధికారులుకు అర్జీలు అందజేశారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయకార్మిక సంఘము రాష్ట్ర కార్యదర్శి. బి కేశవ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు గ్రామాల్లో 3 సెంట్లు పట్టణాల్లో 2 సెంట్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు.ఆర్థికసహాయంఅందించాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చి 5నెలలు పూర్తి కావస్తున్నప్పటికి ఇళ్లస్థలాలు గురించి మాట్లాడటం లేదన్నారు. ఇప్పటికి గ్రామాల్లో, పట్టణాల్లో ఇళ్ల స్థలాలు లేని పేదలు కోకొల్లలు గా వున్నారన్నారు వెంటనే అర్హత కలిగిన పేదలకు స్థలాలు తో పాటు ఇళ్ల నిర్మిచాలని డిమాండ్ సేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి నారాయణమ్మ, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు పార్వతీ ప్రసాద్, వ్యవసాయకార్మిక సంఘము జిల్లా ఉపాధ్యక్షులు పెరుగు సంగప్ప, సిపిఐ కుడేరు మండలం ఇన్చార్జి మంచి నీళ్ల ప్రసాద్, సిపిఐ సీనియర్ నాయకులు రమణ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మల రాయుడు, సీనియర్ నాయకులు రమణప్ప, వ్యవసాయకార్మిక సంఘము నాయకులు ధనరాజ్, కూడేరు అనంత వెంకట రెడ్డి, కాలనీ శాఖ కార్యదర్శి సంజీవపురం వెంకటేష్, మహిళా సమాఖ్య నాయకులు వరలక్ష్మి, లతా, వెంకటలక్ష్మి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## కురుబల ఐకమత్యమే మహాబలం...



గార్లదిన్నె మేజర్ న్యూస్ : కురబల ఐకమత్యమే మహాబలమని అనంతపురం టిడిపి బీసీ సెల్ పార్లమెంటు అధ్యక్షుడు ఆవుల కృష్ణయ్య పేర్కొన్నారు. మండల పరిధిలోని మర్తాడు గ్రామంలో భక్త కనకదాస 537వ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. అనంతరం కనకదాసునికి పూలమాలలు వేసి ఘనంగా జయంతిని జరుపుకున్నారు. అనంతరం ఆవుల కృష్ణయ్య మాట్లాడుతూ.. కురబలు అన్ని రంగాల్లో ప్రతిభ కనబరచాలని ఆయన అన్నారు .ఈ కార్యక్రమంలో పాండు , ఈశ్వరయ్య,ఆవుల మల్లయ్య సోమశేఖర బన్నాల రాము ఆవుల నాగరాజు శీన పూజారి సంజప్ప పూజారి శంకరయ్య కురువ కులస్తులు పాల్గొన్నారు

## 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

### – ఐదో రోజు విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : జిల్లా గ్రంథాలయ కార్యదర్శి రమ ఆదేశాల మేరకు శాఖ గ్రంథాలయం ఉరవకొండలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు కొనసాగుతున్నాయి. గ్రంథాలయ వారోత్స వాలను పురస్కరించుకుని గ్రంథాలయ అధికారి వై. ప్రతాపరెడ్డి సోమవారం విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం మొదలగు అంశాలలో విద్యార్థులు పాల్గొన్నారు. గ్రంథాలయ అధికారి వై. ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి వేదికలను అవకాశంగా భావించి విద్యార్థిని విద్యార్థులు అత్యున్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. సాధన తో సాధించలేనిది ఏదీ లేదని, ప్రతిరోజు గ్రంథాలయాలకు వెళ్లేందుకు విద్యార్థులు ఒక నిర్దిష్ట సమయాన్ని ఎంచుకోవాలని సూచించారు. అక్కడ అందుబాటులో ఉన్న పుస్తకాలతో పాటు పత్రికలను చదివి జ్ఞానం పట్ల సంపూర్ణ అవగాహన పెంచుకోవాలని దేశానిర్దేశం చేశారు. విద్యార్థుల్లో పోటీ తత్వం పెంచేందుకు వ్యాసరచన,వక్తృత్వ, చిత్రలేఖనం పోటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు గ్రంథాలయ వారోత్సవాల ముగింపు రోజు నవంబర్ 20న బహుమతుల ప్రధానం ఉండునని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వివిధ సర్వేల పురోగతిపై వెల్ఫేర్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం



హిందూపురం మేజర్ న్యూస్: నియోజకవర్గంలోని లేపాక్షి మండలంలో ప్రస్తుతం జరుగుతున్న హౌస్ వాళ్ళ మ్యాపింగ్, జియో టాకింగ్ కోఆర్డినేట్ సర్వే,పాఠశాలల టాయిలెట్ ఇన్స్పెక్షన్, బయోమెట్రిక్ అటెండెన్స్ వివిధ అంశాల పై లేపాక్షి మండల ఇన్చార్జి ఈఓఆర్డి ఆనంద్ కుమార్ మండలంలోని సంక్షేమ విద్య కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామాల వారీగా రిపోర్టులను అడిగి తెలుసుకొని సర్వేల పురోగతిపై పలు సలహాలు సూచనలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండలంలోని సంక్షేమ విద్య కార్యదర్శిలు, పాల్గొన్నారు.

## తిరుమల వెంకటేశ్వర స్వామికి వెండి సామగ్రి అందజేత

తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కనసానివారి పల్లి కి చెందిన పారిశ్రామిక వేత్త ఎంజిరెడ్డి తమ కుటుంబ సభ్యులతో తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో రూ.7 లక్షలు విలువ చేసి వెండి పూజా సామాగ్రి ని సోమవారం ఆలయ అర్చకులకు అందజేశారు. పారిశ్రామికవేత్త ఎంజి రెడ్డి కుటుంబ సభ్యులకు ఆలయ అర్చకులు దుశ్యా లవులతో సన్మానించి స్వామివారి చిత్రపటం బహుకరించారు.





## తహశీల్దార్ కార్యాలయం వద్ద అన్నదానం

శింగనమల(పుట్లూరు),మేజర్ న్యూస్ : శింగనమల నియోజకవర్గంలోని పుట్లూరు మండలంలోని తహశీల్దార్ కార్యాలయం సమీపంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గుడివద్ద అన్నదానం నిర్వహించినట్లు శింగనమల నియోజకవర్గ బిజేపి నాయకులు తెలియజేశారు.పురాతన దేవాలయంను అభివృద్ధి చేస్తున్నట్లు వారు తెలియజేశారు.ఈ అన్నదాన కార్యక్రమం తహశీల్దార్ కార్యాలయంనకు వచ్చిన ప్రజలకు,గ్రామస్తులకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దాతలు ఓబులేసు,నియోజకవర్గ బిజేపి అసెంబ్లీ కో కన్వీనర్ కుందు శ్రీనివాసుల రెడ్డి పాల్గొన్నారు.

## అయ్యప్ప భక్తులకు అన్నదానం



హిందూపురం మేజర్ న్యూస్: పట్టణంలోని బెంగళూరు రోడ్డు లో వెలిసిన అయ్యప్ప దేవాలయం అన్నదాన భవనం నందు సోమవారం అన్నదాన కార్యక్రమం ప్రారంభమైంది. అయ్యప్ప దేవాలయంలో ఉదయం అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో స్వామివారికి పూజలు నిర్వహించిన అనంతరం భక్తాదాలకు అన్న ప్రసాదాన్ని వడ్డించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మాలధారణ భక్తులకు ఇతర స్వాములకు మాలాదరణ భక్తులకు మధ్యాహ్నం భోజన సదుపాయం కల్పించడం అభినందనీయమన్నారు. దాతల సహకారంతో జరుగుతున్న అన్నదానం అన్ని దానాల కంటే శ్రేష్టమైనది అని పేర్కొన్నారు 48 రోజులపాటు జరిగే కార్యక్రమంలో భక్తులు సేవకులు మాలధారణ దీక్షాపరులు సేవ లో తరించడం అదృష్టం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు అబ్దుల్ ఘని, అన్నదాన కమిటీ అధ్యక్షులు డి ఈ రమేష్ కుమార్, గురు స్వామీ రవి ఠాగూర్, అన్నదానం కమిటీ సభ్యులు శ్రీకాంత్ , కొండయ్య ,డెకరేషన్ నారాయణప్ప, ఆటో సంజీవ, వెంకటేష్ ,నరసింహులు, అది, శ్రీరాములు , నాయకులు నెట్టప్ప ,దుర్గ నవీన్ ,ఈడిగ మల్లిఖార్జున ,వెంకటేష్ రెడ్డి, తిరుపతయ్య, చింటూ, అంగన్ వాడి రాష్ట్ర కార్యదర్శి వెంకట లక్ష్మీ ,అర్చకులు పవన్ భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.

## బాలికలకు క్విజ్ కాంపిటీషన్



తాడిమర్రి మేజర్ న్యూస్ : జిల్లా గ్రంథాలయ సంస్థ, అనంతపురం అద్వర్యం లో నిర్వహిస్తున్న 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు లో భాగంగా ఈ సోమవారం నాడు గ్రంథాలయాధికారి, శాఖ గ్రంథాలయం తాడిమర్రి వారి అద్వర్యం లో స్థానిక కె. జి. బి. వి. పాఠశాల, తాడిమర్రి నందు విద్యార్థిని విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కె. జి. బి. వి. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ వాణిశ్రీ మాట్లాడుతూ మన అభిజ్ఞా అభివృద్ధిలో డ్రాయింగ్ పెద్ద పాత్ర పోషిస్తుంది అని, ఇది చేతి-కంటి సమన్వయం, విశ్లేషణాత్మక నైపుణ్యాలు, సృజనాత్మక ఆలోచన మరియు సంభావిత ఆలోచనలను మెరుగుపరచడంలో వ్యక్తులను సులభతరం చేస్తుంది అని తెలియజేసారు. అందుకని, పాఠశాలల్లో నేర్చుకునే సాధనంగా డ్రాయింగ్‌ను తప్పనిసరిగా ఉపయోగించాలి అని తెలియజేసారు .అనంతరం క్విజ్ కాంపిటీషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఈ వేదికను ఒక అవకాశం గా భావించి విద్యార్థిని విద్యార్థులు అత్యున్నత స్థాయిలకు చేరుకోవాలని తెలియజేసారు. సాధన తో సాధించలేనిది ఏమీలేదు అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి శ్రీ డి శీనా నాయక్,ఉపాధ్యాయులు రోజా రమణి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# పాఠశాల పనివేళల మార్పును ఉపసంహరించుకోవాలి

### - ఏపీటీఎఫ్ 1938 ఉపాధ్యాయ సంఘం



నల్లమాడ, మేజర్ న్యూస్: ప్రభుత్వ ఉన్నత పాఠశాలల సమయ పాలన వేళలు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించాలని రాష్ట్ర విద్యాశాఖ చేసిన ప్రతిపాదనలు గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అనేక ఇబ్బందులు వస్తాయని,10 నుండి 15 కిలోమీటర్ల దూరం ప్రయాణించి విద్యార్థులు ఉన్నత పాఠశాలకు వస్తున్నారని వాళ్లు తిరిగి ఇళ్ళకు వెళ్ళాలంటే రవాణా సౌకర్యం వుండదని, చీకటి పడితే రక్షణ కూడా కరవవుతుందని సత్యసాయి జిల్లా ఏపీటీఎఫ్ 1938 ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు బడా హరిప్రసాద్ రెడ్డి ఓ పత్రికా ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి ఈ విషయంలో జోక్యం చేసుకుని పాఠశాల పని వేళల మార్పును ఉపసంహరించుకోవాలని ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం 1938 జిల్లా అధ్య క్షుడు బడా.హరి ప్రసాద్ రెడ్డి విద్యాశాఖ మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన తప్పిదాలు ప్రస్తుత ప్రభుత్వం కూడా అవలంబిస్తుందని ఈ విధానం పట్ల విద్యా వ్యవస్థ తీవ్రంగా నష్ట పోతుందన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు రాను పోను సమయ పాలన కుదరదని తెలిపారు. దీనివల్ల దూరపు ప్రాంతపు విద్యార్థులకు అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఈ విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేయని పక్షంలో ఏపీటీఎఫ్ 1938 ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వం పై వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈ సమయపాలన పై చర్చించి సమయ పాలన గతంలో ఉన్న మాదిరిగానే కుదించి విద్యావ్యవస్థ సమూల మార్పు చేయడానికి చర్చించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేద విద్యార్థులకు ఈ సమయ పాలన వలన విద్యను కోల్పోయే ప్రమాదం కూడా ఉందని మేధావులతో మరోసారి పరిశీలించి చర్యలు చేపట్టాలని కోరారు.

# పేదలకు ఇంటి స్థలం మంజూరు చేయాలి : సిపిఐ

**తనకల్లు, మేజర్ న్యూస్** : పేదలకు ఇంటి స్థలం తో పాటు గృహ నిర్మాణం కోసం ఐదు లక్షలు మంజూరు చేయాలని సిపిఐ పార్టీ నాయకులు సోమవారం తహసి ల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం హయాంలో పేదలకు గ్రామాల్లో ఒకటిన్నర సెంట్లు, పట్టణాల్లో 1 సెంటు చొప్పున ఇళ్ల స్థలాల పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇళ్ల స్థలాలు పట్టణాలకు సుదూ రంగా నివాసయోగ్యం కాని ప్రాంతాల్లో కేటాయించడం జరిగిందన్నారు. అందులో చాలామంది పేదలకు ఇప్పటివరకు ఇళ్ల స్థలాలు చూపలేదన్నారు. ప్రభుత్వం ఇచ్చే 1 సెంటు స్థలం పేదల నివాసానికి ఏ మాత్రం సరిపోదన్నారు. ఇంటి నిర్మాణానికి ఇచ్చే ఆర్థిక సహాయం కూడా కేవలం రూ. 1,80, 000లు మాత్రమే ప్రకటించారన్నారు.ఆ ఆర్థిక సహాయంతో పునాదులు కూడా పూర్తి చేయలేమని పేదలు ఎవ్వరూ కూడా ఇంటి నిర్మాణం చేపట్టలేదన్నారు.వైసిపి ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇళ్లస్థలాలు, పట్టాలు నిరుపయోగంగా మారాయన్నారు. ఎన్నికలకు ముందు పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల చొప్పున ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారన్నారు.కూటమి ప్రభుత్వం



ఏర్పాటు అయిన ఇళ్ల స్థలాల గురించి పట్టించుకో లేదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయా లన్నారు. ఈ కార్య క్రమంలో జిల్లా కౌలు రైతు సంఘం అధ్య క్షుడు చౌడప్ప యాదవ్, మండల కన్వీనర్ రెడ్డప్ప, రైతు సంఘం కార్యదర్శి ఇక్బాల్, రైతు సంఘం జిల్లా నాయకులు కరీముల్లా, సిపిఐ నాయకులు రవి, ఆనంద్, రవి నాయక్, లక్ష్మీదేవి, కృష్ణయ్య, రమణప్ప, రమణమ్మ, సరోజమ్మ, గుండమ్మ, రామాంజులు, సుగుణ, లోకయ్య తో పాటు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్లు లేని నిరుపేదలకు స్థలాలు ఇవ్వాలి : సిపిఐ

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : నేటికి మండల కేంద్రం లో సొంత ఇల్లు, స్థలాలు లేని నిరుపేదలకు ప్రభుత్వం తక్షణమే ఇంటి స్థలం, పక్కా ఇళు మంజూరు చేయాలని సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఐ నాయకులు ఆందోళన నిర్వహించి, అనంతరం తహసీల్దార్ నారాయణ స్వామికి వినతిపత్రం అందజేశారు. పలు ప్రాంతాల నుండి జీవనోపాధి కోసం వచ్చిన నిరు పేదలకు సొంత ఇల్లు లేక అద్దె ఇల్లు లో జీవనం సాగిస్తున్నారు. సరియైన ఆదాయం లేక దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్నారన్నారు. గత తెలుగుదేశం, వైకాపా ప్రభుత్వం పాలనలో నిరుపేదల ఇంటి నిర్మాణాల కోసం స్థలాలు సేకరించిన వాటిలో అర్హుల కన్నా అనర్హులే ఎక్కు వ భాగం అందించారన్నారు. గ్రామాలకు దూరంగా జనవాసాలకు అనుకూలంగా లేని చోట ఇంటి స్థలాలు కేటాయించడం, నేటికీ లబ్ధిదారులకు కేటాయించిన స్థలాన్ని చూపకపోవడంతో ఇళ్ల నిర్మాణాలు జరగలేదన్నారు. గత ప్రభుత్వాలు మూడు చోట్ల పేదల కోసం స్థలాలను సేకరించిన వాటిలో నేటికీ నిర్మాణాలు చేపట్టలేదన్నారు. అర్హుల జాబితాలో ఉన్న అనర్హులను తొలగించి నిజమైన పేదలకు ఇంటి స్థలాలు, పక్కా ఇల్లు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు తిప్పయ్య, నాయుడు, సీనా, కొండయ్య, పుల్లానాయుడు, వెంకట రాముడు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ వెంకటేశ్వర వృద్ధాశ్రమంలో వృద్ధులకు బట్టలు పంపిణీ



మడకశిర మేజర్ న్యూస్:అమిదాల గొంది శ్రీ వేంకటేశ్వర వృద్ధాశ్రమం నందు కర్నాటక పావగడ తాలూకా లింగదహళ్లి గ్రామానికి చెందిన శ్రీ వాసవి హార్డ్‌వేర్ యజమాని కె.నాగరాజు శెట్టి మరియు వారి సతీమణి,నాగజ్యోతి వీరి పెళ్లి రోజు సందర్భంగా ఆశ్రమంలోని ఇరవై ఐదు మంది వృద్ధులకు బట్టలు పంపిణీ చేశారు. అనంతరం వృద్ధులకు అన్నదానం చేసి పండ్లు స్వీట్లు పంచి పెట్టారు.ఆశ్రమంలోని వృద్ధులకు సహాయాన్ని అందించిన దాతలు నాగరాజు నాగజ్యోతి లకు ఆశ్రమ అధ్యక్షుడు తిమ్మారెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు.

## 19న విద్యుత్ అంతరాయం



రొళ్ల మండలం న్యూస్: మండలంలో 33/11 కె.వి రొళ్ళ,సబ్ స్టేషన్ పరిధిలో రొళ్ళ,వట్టేబెట్ట, ఉలికుంట గుడ్డురికి, రత్నగిరి, కాకి, దొడ్డేరి తదితర. పంచాయితీలలో విద్యుత్ వినియోగదారు లకు తెలియజేయడం 19.11.2024 వ తేదీ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 4 గంటల వరకు 33/11%ఖం% రొళ్ల సబ్ స్టేషన్ నందు అత్యవసర మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరా ఆపివేయబడును కావున పైన పేర్కొన్న పంచాయితీలలో ప్రజలు విద్యుత్ సంస్థతో సహకరించాలని రొళ్ల మండలం ఏఈ పి.నిజముద్దీన్ విషయాన్ని తెలియజేస్తూ కోరుచున్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో కనకదాసు విగ్రహానికి ఘన నివాళి

## – ఆదర్శవంతుడు కనకదాసును నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలి



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** భక్త కనకదాస 957 వ కనకదాసు జయంతి సందర్భంగా నగరంలోని గుత్తి రోడ్డులో ఉన్న కనకదాసు విగ్రహానికి బిజెపి ఉరవకొండ అసెంబ్లీ కన్వీనర్, కనకదాస్ కళ్యాణ్ మండపం ఇన్చార్జి కోణకొండ్ల రాజేష్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు సంధిరెడ్డి శ్రీనివాసులు హాజరై కనకదాసు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచానికి ఆదర్శవంతుడు కనకదాసు జయంతి సందర్భంగా ముందుగా భారత దేశ ప్రజలందరికీ కూడా శుభాకాంక్షలు తెలిపారు. ఆ మహనీయుని యొక్క జయంతి సందర్భంగా వారి జీవితాన్ని నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కనకదాస జయంతి ని ఎన్డీఏ ప్రభుత్వం అధికారికంగా రాష్ట్రంలో చేయడం ఎంతో సంతోషకరమని, ఇలాంటి గొప్ప మహనీయుని మండలం చొప్పున విగ్రహాలను ఏర్పాటు చేసి,వారి జీవన శైలి సమాజానికి ఆదర్శం కావాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేషనల్ కౌన్సిల్ మెంబర్ ఓలేటి రత్నమయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవిరెడ్డి లక్ష్మీదేవి, అశోక్ రెడ్డి, లలిత్ కుమార్, కాటమయ్య, చంద్ర, ఈశ్వర్ ప్రసాద్, నాగేంద్ర, ఇలియాజ్,నాగరాజు, గౌడ్, శివ, రవి, ప్రదీప్, దిలీప్, తదితరలు పాల్గొన్నారు.

# అరుదైన బాంబే బ్లడ్ గ్రూప్ రక్తాన్ని ఏర్పాటు చేసిన సాయి ట్రస్ట్





**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** కర్ణాటక రాష్ట్రము సిరిగుప్ప పట్టణానికి చెందినటువంటి సరోజ అనే మహిళా వ్యక్తిగత కారణాలతో పురుగుల మందు తగగా ఆమెను బళ్ళారి లోని సిరిగుప్ప రోడ్డు లో ఉన్న బళ్ళారి హెల్త్ కేర్ ఆసుపత్రి నందు చికిత్స కొరకు చేర్పించారు. వైద్యులు పరిక్షల అనంతరం బ్లడ్ ట్రాన్స్ మిషన్ చేయాలనీ దానికొరకు బ్లడ్ అవసరం ఉంటుందని డాక్టర్స్ తెలిపారు. ఆమె బ్లడ్ గ్రూప్ ను పరీక్షించగా ఆమెది అరుదైన బాంబే బ్లడ్ గ్రూప్ అని తెలిసింది. ఈ అరుదైన బ్లడ్ గ్రూప్ కొరకు రోటరీ పురం కు చెందినా రవి కిరణ్ సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయసాయి కుమార్ కు తెలుపగా అయన సామజిక మాధ్యమాల ద్వార ప్రచారం చేసారు. ఈ విషయాన్నీ చుసిన సత్యసాయి జిల్లా పెనుకొండకు చెందినా కియా కంపెనీ లో పనిచేస్తున్న మహేంద్ర ఆనే వ్యక్తి రక్త దానం చేయడానికి ముందుకు వచ్చాడు.అతను అనంతపురం కు విచ్చేసి సాయి నగర్ లోని దీపు బ్లడ్ బ్యాంకు నందు బ్లడ్ ను డొనేట్ చేసాడు. అనంతరం ఈ రక్తాన్ని రాత్రి 11గం,ల సమయంలో టౌన్ బ్యాంకు అద్యక్షుడు జె.ఎల్ మురళీధర్ ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనం లో లక్ష్మి రెడ్డి డ్రైవర్ ను ఏర్పాటు చేయగా వీరి సహకారం తో బళ్ళారి కి చేరుకొని సరోజ కుటుంబ సభ్యులకు అరుదైన బొంబాయి బ్లడ్ గ్రూప్ ను సాయి ట్రస్ట్ అద్యక్షుడు విజయసాయి కుమార్ అందచేసాడు. అనంతరం వైద్యులు ఈ బొంబాయి బ్లడ్ గ్రూప్ రక్తని ఆమె ను ఎక్కించారు. అదేవిధంగా ఈ విషయాన్నీ తెలుసుకున్న తుంకూర్ కు చెందినా ఇంజనీరింగ్ విద్యార్థి కూడా ఈ అరుదైన బాంబే బ్లడ్ గ్రూప్ రక్తాన్ని డొనేట్ చేయడానికి ముందుకు వచ్చారని ఆయన తెలిపారు. వారి నుండి నుండి ఈ రక్తాన్ని ఈరోజు లేదా రేపు సేకరిస్తామని సాయి ట్రస్ట్ అద్యక్షుడు విజయసాయి కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమనికి ప్రత్యేక వాహనం ఏర్పాటు చేసిన జే.ఎల్ మురళి కి, లక్ష్మి రెడ్డి కి, సహకరించిన దీపు బ్లడ్ బ్యాంకు యాజమాన్యం కు సాయి ట్రస్ట్ వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి పక్కా గృహాలు నిర్మించాలి..

## – సిపిఐ నాయకులు



నల్లమాడ, మేజర్ న్యూస్: నల్లమాడ మండలం లో అర్హులైన ప్రతి పేదలకు ఇంటి పట్టాలు పక్కా గృహాలు మంజూరు చేసి ఆదుకోవాలని సోమవారం తహసిల్దార్ కార్యాలయం ముందు సిపిఐ మండల కార్యదర్శి వి.వెంకట రమణ , నాయకులు నిరసన చేపట్టి ఆపై తహసిల్దార్ రంగనాయకులు వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ మండల కేంద్రమైన నల్లమాడలో గత ప్రభుత్వంలో 40 ఎకరాల దాదాపు ప్రభుత్వ భూమిని సేకరించడం జరి గిందని ఆ భూమిలో జెసిబి యంత్రాల ద్వారా లక్షల వెచ్చించి గుట్టల్లో ఉన్న రాళ్లు తొలగించి చదును చేయడం జరిగిందన్నారు. అయితే అందులో కొంత మందికి ఇంటి పట్టాలు మంజూరు చేశారని వాటికి హద్దులు గాని లబ్ధిదారులకు ప్లేస్ ఎక్కడుందన్న విషయం కూడా ఇంత వరకు తెలియదన్నారు. అందుకోసం ఇంటి పట్టాలు మంజూరు చేసి వారికి ఇంటి స్థలంను చూపించి పక్క గృహాలు మంజూరు చేయాలని కోరారు. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి చొరవ తీసుకొని నల్లమాడ మండల వ్యాప్తంగా ఉన్న పేద ప్రజలకు అర్హులైన వారికి ఇంటి పట్టాలు పక్కా గృహాలు మంజూరు చేయించి వారిని ఆదుకునేందుకు కృషి చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో లబ్ధిదారులకు మూడు సెంట్లు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు స్థలం ఇచ్చి వారికి పక్కా గృహాలు నిర్మిస్తామని ప్రభుత్వం ప్రకటన చేసిందని ఆ ప్రకటనను అమలు పరచాలని నాయ కులు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నాగేంద్ర, మహిళలు ఉన్నారు.



# ప్రభుత్వ ఆదేశాల మేరకు ముస్లింలు ఈద్గా, కబరస్తాన్‌లలో సౌకర్యాలు కల్పించాలి

## – కలెక్టర్ కు విన్నవించిన ముస్లిం సంక్షేమ సంఘం నాయకులు

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా గల ముస్లింల ప్రార్థనలు నిర్వహించుకోవడానికి, ముస్లింల అంతిమ సంస్కారాల నిమిత్తం ప్రత్యేక కబరస్తాన్ ఏర్పాటుకు స్థలాలను సేకరించాలని కూటమి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని, అందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా గల అన్ని మండలాల్లో ముస్లింల సౌకర్యార్థం ఈద్గా, కవరస్తాన్లో ఏర్పాటుకు స్థలాలు సేకరించి కేటాయించాలని రాష్ట్ర ముస్లిం సంక్షేమ సంఘం నాయకులు సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( గ్రీవెన్స్) లో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. కేవలం నగరాలు, ప్రధాన పట్టణాలలో మాత్రమే కాకుండా ప్రతి మండలంలో ఈద్గా, కబరస్తాన్ ఏర్పాటు కోసం స్థలాలు సేకరించి ముస్లిం లకు అందజేయాలన్నారు. పెరుగుతున్న ముస్లిం జనాభా కు అనుగుణంగా కబరస్థాన్లో లేకపోవడం వలన అంతిమ సంస్కారాల నిమిత్తం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అలాగే ఈద్గా లేకపోవడం వలన ముస్లింలకు అత్యంత పవిత్రమైన రంజాన్, బక్రీద్ వంటి పండుగల సమయంలో మసీదులలో ప్రార్థనలు జరుపుకునే పరిస్థితి నెలకొందన్నారు. ముస్లింల ప్రార్ధనలకు, దహన సంస్కారాల నిమిత్తం ప్రతి మండలానికి ఈద్గా కబరి స్తాన్ల ప్రత్యేక స్థలాలు కేటాయించాలని, కబరస్తాండ్ల రక్షణ నిమిత్తం ప్రహరీ గోడ, నీటి అవసరాల నిమిత్తం బోర్లను ప్రభుత్వం ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని వారు కోరారు. ప్రభుత్వ ఆశయాలు నెరవేర్చే లా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఖలందర్, సంఘం నాయకులు షరీఫ్, హైదర్ వలీ, షబ్బీర్, సుకూర్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలి : సిపిఐ

అమడగూరు, మేజర్ న్యూస్ : మండలం లో ఇల్లు లేని నిరుపేదలకు, ఇళ్ల పట్టాల తో పాటు, పక్కా ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( గ్రీవెన్స్) కార్యక్రమంలో తహసిల్దార్ రామనాథరెడ్డి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రాలను సిపిఐ నాయకులు విడుదల చేసి, డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.సిపిఐ నాయకులు ఉప్పు పక్కిరప్ప మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం హయాంలో పేదలకు గ్రామాల్లో ఒకటిన్నర సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు పట్టాలు ఇవ్వడం జరిగిందని, ఆయా ఇళ్ల స్థలాలు గ్రామాలకు సుదూరంగా, నివాసయోగ్యం కానీ ప్రాంతాల్లో కేటాయించడం జరిగిందని, అందులో చాలా మంది పేదలకు ఇప్పటివరకు ఇళ్ల స్థలాలు చూపలేదని, ప్రభుత్వం ఇచ్చిన స్థలం పేదల నివాసానికి ఏ మాత్రం సరిపోదని, ఇంటి నిర్మాణానికి ఇచ్చే ఆర్థిక సాయం 1,80,000 మాత్రమే ప్రకటించారు. ఈ ఆర్థిక సాయంతో పునాదులు కూడా పూర్తి చేయలేని స్థితిలో పేదలు ఇంటి నిర్మాణం చెప్పలేదన్నారు. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను, నిరుపేదలకు ఇళ్లతో పాటు, పక్కా గృహాలు మంజూరు చేస్తామని ఎన్నికల ముందు కూటమి పార్టీలు హామీ ఇచ్చారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి దాదాపు ఆరు నెలలు కావస్తున్నా ఇంతవరకు ఇళ్ల పట్టాలు పక్కా గృహాలపై పట్టించుకున్న పాపాన పోలేదని వారు వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం చెప్పిన హామీలు అమలు చేసి గ్రామా ల్లో మూడు సెంట్లు, సెంట్లు చొప్పున స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారు. పేదలకు వాటి అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు వెంకటరమణ, నరేష్,వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.



# సమాజంలో అసమానతలపై గొంతెత్తిన సాహిత్యకారుడు భక్త కనకదాసు

- భక్త కనకదాసు జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి
- కురుబలకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చింది తెలుగుదేశం పార్టీ మాత్రమే
- భవిష్యత్‌లో వారు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించిన ఎమ్మెల్యే దగ్గుపాటి

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** సమాజంలో నెలకొన్న అసమానతలపై గొంతెత్తిన సాహిత్యకారుడు భక్త కనకదాసు అని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నగరంలో జరిగిన భక్త కనకదాసు రాష్ట్ర స్థాయి జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ముందుగా పాతూరు గుత్తి రోడ్డులో ఉన్న భక్త కనకదాసు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేటీఆర్ ఫంక్షన్ హాల్లో జరిగిన కనకదాసు జయంతి వేడుకలకు ఆయన హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత, ఎంపీలు పార్థసారథి, అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే పరిటాల సునీత, అమిలినేని సురేంద్రబాబు, కలెక్టరు వినోద్ కుమార్ ఐఏఎస్, బీసి సంక్షేమ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ కర్ణాటక ప్రాంతంలో జన్మించిన భక్త కనకదాసు ఒక రాజ్యానికి సైనికుడిగా ఉండి కూడా అవన్నీ వదులుకొని.. ఆధ్యాత్మిక బాటలో పయమించారన్నారు. కుల వ్యవస్థ, అసమానతలపై ప్రజల్లో చైతన్యం తెచ్చారన్నారు. కేవలం కీర్తనలు మాత్రమే కాకుండా గాయకుడిగా కూడా ఆయన గుర్తింపు పొందారన్నారు. శ్రీకృష్ణ భక్తునిగా ఆయన కీర్తనలు నేటికీ కర్ణాటక రాష్ట్రంలో ప్రాచుర్యంలో ఉన్నాయన్నారు. అనంతపురం జిల్లాలో అత్యధికంగా కురుబల జనాభా ఉందని.. అందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర స్థాయి వేడుకలు ఇక్కడే నిర్వహించేలా చేశారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. కురుబలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చింది తెలుగుదేశం పార్టీ



మాత్రమేనన్నారు. ఈ రోజు పెనుకొండ ఎమ్మెల్యే సవిత మంత్రి అయినా.. ఎంపీగా పార్థసారథి అయినా అది ముఖ్యమంత్రి చంద్రబాబు కురుబలకు ఇచ్చిన ప్రాధాన్యత వలనేనన్నారు. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు కురుబల అభ్యున్నతి కోసం 850కోట్లు ఖర్చు పెట్టారని.. ఇప్పుడు అంతకంటే ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తారన్నారు. వారు ఆర్థికంగా సామాజికంగా మరింత ఉన్నత శిఖరాలకు వెళ్లాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కురుబ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, రాష్ట్ర బి.సి.వెల్ఫేర్ ప్రిన్సిపాల్ సెక్రటరీ పోలా భాస్కర్, ఐఏఎస్, రాష్ట్ర బీసీ వెల్ఫేర్ సంచాలకులు, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్.ఏ.మల్లికార్జున ఐ.ఏ.ఎస్, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, ఆర్డీఓ కేశవనాయుడు, డిటీడబ్ల్యూఓ రామాంజనేయులు, పలువురు ప్రజాప్రతినిధులు, కురుబ, వెనుకబడిన తరగతుల సహకార సంఘాల నాయకులు, ఆయా శాఖల అధికారులు, పాల్గొన్నారు.



## బాబూలాల్జీ వైష్ణవ్ జ్ఞాపకార్థంగా అన్నదానం

హిందూపురం మేజర్ న్యూస్:- పట్టణంలో సద్గురు యోగి నారాయణ సేవా సమితి( కైవారం తాతయ్య) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా పట్టణానికి చెందిన స్వర్గీయ బాబూ లాల్జీ వైష్ణవ్ జ్ఞాపకార్థంగా ఆయన కుటుంబ సభ్యులు నిరుపేదలకు 11 రోజుల పాటు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సద్గురు యోగి నారాయణ సేవా సమితి ఎంతో దృఢ సంకల్పంతో నిర్వహిస్తున్న అన్న సంతర్పణ కార్యక్రమం సోమ వారంకు119 రోజుకు చేరుకుంది. సేవా సమితి సభ్యుల తోపాటు దాతల సహకారంతో నిత్యం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం నిరుపేదలకు ఎంతగానో ఊరటనిస్తుంది. స్వర్గీయ బాబు లాల్ వైష్ణవ్ జ్ఞాపకార్థంగా వారి కుటుంబ సభ్యులు నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం సోమవారం కు 6వ రోజుకు చేరుకుంది .ఇలా మనసున్న మారాజులు నిరుపేదల ఆకలి తీర్చుడానికి ఎంతగానో సహాయ సహకారాలు అందిస్తుండడం హర్షించదగ్గ విషయమని పట్టణ వాసులు పేర్కొంటున్నారు.

## పేదలకు ఇంటి స్థలాలను ప్రభుత్వం ఇచ్చి ఆదుకోవాలి



మడకశిర మేజర్ న్యూస్: నియోజక వర్గ పరిధిలోని నిరుపేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేసి పేదలకు ప్రభుత్వం అండగా నిలవాలని సిపిఐ తాలూకా సెక్రటరీ పవిత్ర తెలిపారు. సోమవారం స్థానిక పట్టణంలో వైఎస్ఆర్ సర్కిల్ నుండి తాహాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు.అనంతరం ఇంటి స్థలాలు ఇవ్వాలని నినాదాలు చేస్తూ, తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా డిప్యూటీ తాహసిల్దార్ లక్ష్మీనారాయణకు సిపిఐ తాలూకా సెక్రెటరీ వినతిపత్రం అందజేశారు.అనంతరం సిపిఐ తాలూకా సెక్రెటరీ పవిత్ర విలేకరులతో మాట్లాడుతూ, ఎన్నికల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు పేదలకు ఇచ్చిన హామీ మేరకు పట్టణంలో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు ఇంటి స్థలాలను పేదలకు వారిని ఆదుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కోరుతున్నామన్నారు. అదేవిధంగా పేదల ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షలు ఇవ్వాలని కూటమి ప్రభుత్వాన్ని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కన్యాకు మారి, మారుతి ,సరస్వతమ్మ, మెట్టబండప్ప, దుర్గమ్మ, లక్ష్మీదేవి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దీపాలంకరణలో భోగేశ్వరస్వామి



పామిడి, మేజర్ న్యూస్ : దీపం పరమేశ్వరుని స్వరూపం. ఈశ్వరుడు కాంతి స్వరుపుడు. అందులో భాగంగా పట్టణంలోని భోగేశ్వరస్వామి ఆలయంలో కార్తీకమాసం మూడవ సోమ వారంను పురస్కరించుకొని భోగేశ్వరునికి దీపాలంంరణతో విశేష పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా వేకువజామున ఏకవార రుద్రాభిషేకాలు, పంచామృతాభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు చేప ట్టారు. పూజానంతరం స్వామి వారిని వివిధ పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరిం చారు. సాయంత్రం దీపాలతో శివలింగం ఆకృతిలో దీపకాంతులతో ఆలయ ప్రాం గణం కన్నుల పండువగా కనువిందు చేసిది. శివనామస్మరణలతో ఆలయ ప్రాంగ ణం మారుమ్రోగింది. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు.

## అమ్మవారి వంకపై ఆక్రమణలు తొలగించండి..

### తహసీల్దార్ కు తెలుగు యువత అధికార ప్రతినిధి వై. వెంకటరామయ్య వినతి..

**అనంతపురం మేజర్ న్యూస్ :** నగరంలోని స్థానిక సాయినగర్ లోని అమ్మవారి వంకను ఆక్రమించి నిర్మించిన ఆక్రమణలు తొలగించాలని తెలుగు యువత అధికార ప్రతినిధి వై. వెంకట రామయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం అయన అర్బన్ తహసీల్దార్ ను తన కార్యాలయంలో కలసి వినతి పత్రం అందజేశారు. ఆక్రమణదారుడు షేక్ జావీద్ రౌడీషీటర్ కావడంతో స్థానికులు అతని ఆగడాలను ప్రశ్నిస్తే వారిని బెదిరింపులకు గురి చేస్తూ స్థానిక ప్రజలను భయభ్రాంతులకు లోనైయ్యేలా చేస్తున్నారని వెంటనే ఆక్రమణలను అరికట్టి అతనిపై చర్యలు తీసుకోవాలని అయన తహసీల్దార్ ను అభ్యర్థించారు. అతను నిర్మించిన ఇంటికి ఎలాంటి ప్రభుత్వ పట్టా మంజూరు చేయలేదని పట్టలేని ఇంటికి నగర పాలక సంస్థ వారు 12-604-1 డోర్ నెంబర్ ని కేటాయించి ఇంటి గుత్తలు కట్టించుకుంటున్నారని దీనిపై కూడా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

## అహుడ చైర్మన్ టీసీ వరుణ్‌ను కలిసిన కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అహుడ చైర్మన్ గా స్నేహితులైన జనసేన జిల్లా అధ్యక్షులు టీసీ వరుణ్ ను సోమవారం తన స్వగృహంలో కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షులు మహేష్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, సూర్యనారాయణ, వన్నప్ప, రమేష్, మధుసూదన్, మురళి తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి సన్మానించారు.

## వివాహ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్సీ

మడకశిర ,మేజర్ న్యూస్: గుండుమల గ్రామపంచాయతీకి చెందిన యస్ కే యు ప్రొఫసర్ తిమ్మా నాయక్ కూతురు చందన వివాహ కార్యక్రమ వేడుకలు ఆదివారం కర్ణాటక రాష్ట్రం బెంగళూరు పట్టణంలో వివాహ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మరియు డి ఐ జి గుండుమల నారాయణ నాయక్, అడ్వకేట్ రాధాకృష్ణ హాజరయ్యారు. అనంతరం వారు వధూవరులను ఆశీర్వదించి, శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి యై జి నారాయణ నాయక్, అడ్వకేట్ గుండుమల రాధాకృష్ణ ,నాయకులు పాల్గొన్నారు.



## అనంతపురం కలెక్టర్ కు కృతజ్ఞతలు

### - ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్, రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్ భాస్కర్

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అపార్ నమోదు లో భాగంగా విద్యార్థుల ఆధార్ లో మార్పులు చేయడం కోసం టీచర్లు, తల్లి తండ్రులు పడుతున్న కష్టాలను గుర్తించి పాఠశాలల్లోనే ఆధార్ కేంద్రాలను నిర్వహించేలా అనంతపురం కలెక్టర్ వినోద్ కుమార్ ఉత్తర్వులు జారీ చేయడం అభినందనీయం అని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్ భాస్కర్ అన్నారు. ఈ మేరకు అనంతపురం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కి పత్రికాముఖంగా కృతజ్ఞతలు తెలిపారు. ఆధార్ లో మార్పులు చేయడం కోసం క్షేత్ర స్థాయి లో టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు ఎదుర్కొం టున్న సమస్యలను పరిష్కారించడం కోసం పాఠశాల ల్లో ఆధార్ కేంద్రాలను నిర్వహించాలని ఈ నెల 13 వ తేదీ న కలెక్టర్ వినోద్ కుమార్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. కలెక్టర్ వినోద్ కుమార్ స్పందించి ఈ నెల 18 వ తేదీ నుండి 23 వ తేదీ వరకు పాఠశాలల్లో ఆధార్ కేంద్రాలను పాఠశాలల్లో ఏర్పాటు చేసేలా ఉత్తర్వులు ఇవ్వడం అభినం దనీయం అని అన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు, విద్యార్థుల తల్లితండ్రులు, టీచర్లు వినియోగించుకోవాలని కోరారు.



# కాలువపల్లిలో శ్రీ పెద్దమ్మ దేవత సంప్రోక్షణాచర ప్రతిష్ట

## బెల్డోణ రామనాథ శాస్త్రుల వారి ఆధ్వర్యంలో పూజలు హెూమాలు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కాలువపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించబడిన శ్రీ పెద్దమ్మ దేవాలయం, దేవత సంప్రోక్షణచర ప్రతిష్ట కార్యక్రమం పూజలు హెూమాలుసోమవారం బెల్డోన్ రామనాథ శాస్త్రులువారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్వస్తిశ్రీ క్రోధి నామ సంవత్సరం కార్తీక బహుళ తదియ సోమవారం కాలువపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ పెద్దమ్మ దేవి సంప్రోక్షణాచర ప్రతిష్ట, చండీ హెూమము ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం వివరాలు సోమవారం ఉదయం నుంచి వేద పండితులచే గంగపూజ, గోవు పూజ, గణపతి పూజ, పుణ్య హవాచనం, ఋత్విగరణం, పంచకవ్య ప్రాశనము, మేళనం, రక్ష బంధనం, యాగశాల ప్రవేశం ,ప్రధాన కలశ స్థాపనం, నవగ్రహారాధన, మూలాల మంత్ర జపములు, సప్తశతీపారాయణం, మహా మంగళహారతి తీర్థ ప్రసాద వినియోగం నిర్వహించారు. సాయంత్రం వాస్తు కలస్థాపన అంకుదార్పణ, దీక్షా హెూమము, దుర్గా హెూమము, మూల మంత్ర



జపములు, మహా మంగళారతి నిర్వహించి వచ్చిన భక్తులకు తీర్థప్రసాద అందించారు అలాగే 19వ తేదీ మంగళవారం ఉదయం ప్రాంత: కాల పూజ దీక్షా హెూమము, ఆదివాప హెూమములు, మూల మంత్ర జపములు, దుర్గా సప్త శతీ పారాయణ, మహా మంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగం సాయంత్రం మహాస్నపనం, శయ్యాది వాసం, పుష్పాదివాసం, మూలమంత్ర జపములు, మహాన్నపనము, తీర్థ ప్రసాద వినియోగం ఉండునని పెద్దమ్మ దేవత భక్తమండలి కాలువపల్లి గ్రామస్తుల తెలిపారు. పై పూజా కార్యక్రమంలోగ్రామ ప్రజలు, భక్తులు పాల్గొని హెూమాలు ప్రతాలు తిలకించారు వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# ప్రాచీన వారసత్వ సంపదను, సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలి

## – అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపు

## – ప్రపంచ వారసత్వ వారోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

## – యువత, విద్యార్థులు మన చరిత్ర గురించి తెలుసుకోవాలి..

**అనంతపురం, మేజర్ న్యూస్ :** ప్రాచీన వారసత్వ సంపదను, సంస్కృతి సంప్రదాయలను కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు. అనంతపురం జిల్లా పురావస్తు, పర్యాటక శాఖలు, ఇంటాక్ ఆధ్వర్యంలో ప్రపంచ వారసత్వ వారోత్సవాలు నగరంలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. తొలి రోజు పర్యాటక, పురావస్తు శాఖలు చేపట్టే కార్యక్రమాలు, మన జిల్లాలో చారిత్రిక సంపదను ప్రజలకు తెలియజెప్పేలా హెరిటేజ్ వాక్ నిర్వహించారు. నగరంలోని పీస్ మెమోరియల్ హాల్ నుంచి పద్మశ్రీ కల్లూరు సుబ్బారావు మ్యూజియం వరకు ఈ వాక్ సాగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జడ్పీ ఛైర్ పర్సన్ గిరిజమ్మ, టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ చరిత్ర గురించి విద్యార్థి దశలో చదువుకున్న అంశాలు ఎప్పటికీ గుర్తుంటాయన్నారు. ఆ చరిత్ర గురించి తెలుసుకోవాలన్న ఆసక్తి చాలా మందికి ఉంటుందన్నారు. మన జిల్లాలో కూడా చారిత్రిక సంపద చాలా ఉందన్నారు. పీస్ మెమోరియల్ హాల్ వందేళ్ల క్రితం నాటిదైనా చెక్కు చెదరకుండా ఉందన్నారు. ఈ నిర్మాణాలు, వాటి ప్రాముఖ్యత గురించి నేటి తరం తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే యువత, విద్యార్థులు పర్యాటక ప్రాంతాలను, చారిత్రక సందను ప్రత్యక్షంగా చూసి తెలుసుకోవాలన్నారు. ప్రతి ఆదివారం ఒక్కో పాఠశాల




విద్యార్థులు వీటిని సందర్శించే విధంగా విద్యాశాఖ అధికారులు చర్యలు తెలుసుకోవాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. అనంతరం ప్రారంభమైన హెరిటేజ్ వాక్ కోర్టు రోడ్డు నుండి క్లాక్ టవర్ మీదుగా సప్తగిరి సర్కిల్, అంబేద్కర్ సర్కిల్ మీదుగా పద్మ శ్రీ కల్లూరు సుబ్బారావు జిల్లా పురావస్తు ప్రదర్శన శాల వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల, యస్.వి. డిగ్రీ కళాశాల, యస్.యస్.యస్. జూనియర్ కళాశాల, ఐటీఐ విద్యార్థినీ, విద్యార్థులు, అధ్యాపకులు, ఇంటాక్ సభ్యులు, పురావస్తు శాఖ సిబ్బంది, పర్యాటక శాఖ సిబ్బంది మరియు ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం రాష్ట్ర పురావస్తు, ప్రదర్శన శాలల శాఖ, సహాయ సంచాలకులు (టెక్నికల్) డాక్టర్.వి. రజిత, పర్యాటక శాఖ జిల్లా అధికారి జయ కుమార్ బాబు తదితరులు పాల్గొన్నారు.



# నూతన అహుడా చైర్మన్‌ను కలిసిన రెడ్డి జేఏసీ జిల్లా అధ్యక్షుడు

హిందూపురం మేజర్ న్యూస్:- నూతన అహుడా చైర్మన్ గా ఎన్నికైన జనసేన నాయకుడు టి సి వరుణ్ ని సత్యసాయి జిల్లా రెడ్డి జేఏసీ అధ్యక్షులు సడ్లపల్లి వెంకటేష్ రెడ్డి సోమవారం మర్యాద పూర్వకంగా అనంతపురంలోని తన కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనకు పూలమాలలు వేసి, శాలువాలతో సన్మానించడం జరిగింది.

# వాహనాల తనిఖీలు

తాడిపత్రి మేజర్ న్యూస్ :తాడిపత్రి, బుగ్గ ప్రధాన రహదారి లో రూరల్ సీఐ శివ గంగాధర్ రెడ్డి తన సిబ్బందితో కలిసి సోమవారం వాహనాల తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. తనిఖీలో భాగంగా డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా అధిక వేగంతో మరియు అధిక లోడుతో వెళ్తున్న, 9 ట్రాక్టర్ వాహనాలను పట్టుకొని 15,315 రూపాయలు జరిమానా విధించి



నట్లు తెలిపారు.అనంతరం ట్రాక్టర్ వాహనాలను పోలీస్ స్టేషన్ కు తరలించి వాహన యజమానులకు,డ్రైవర్లకు మోటర్ వాహనాల చట్ట ప్రకారం అవగాహన కల్పించినట్లు సీఐ శివగంగాధర్ రెడ్డి తెలిపారు.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడులు

## – ముగ్గురు అరెస్ట్, 19,100 రూపాయలు నగదు స్వాధీనం స్వాధీనం



తాడిపత్రి మేజర్ న్యూస్: పేకాట స్థావరంపై తాడిపత్రి రూరల్ పోలీసులు సోమవారం దాడులు నిర్వహించారు. పోలీసుల వివరాల మేరకు తాడిపత్రి మండల పరిధిలోని అక్కన్నపల్లి గ్రామ పొలాల్లో పేకాట స్థావరంపై సిఐ శివగంగాధర్ రెడ్డి తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించినట్లు తెలిపారు. దాడుల్లో భాగంగా ముగ్గురుని అరెస్టు చేసి వారి వద్ద నుంచి 19,100 రూపాయలు నగదు, 52 పేకాట ముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ శివగంగాధర్ రెడ్డి తెలిపారు.